సంపాదకీయం:

**నీవు ధార్మిక ప్రచారం చేయుము, ఇతరులు మార్గదర్శకం పొందుటకు దోహదపడుము. ప్రచారం చేయవలసిన అవసరం మనకు ఉన్నది, ప్రపంచ మార్గదర్శనం కొరకు సమయం వెచ్చించండి.**

భూమండలంపై నుండి కనుమరుగైన దైవారాధనను పున: స్థాపించడమే ప్రవక్తల ప్రథమ కర్తవ్యం. ప్రజలు తమను విశ్వసించాలని, తమ సృష్టికర్తను గుర్తించాలని, ఏకేశ్వర ఆరాధన ఆధిక్యము సాధించాలని మన ప్రియతమ నాయకులు సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం చాలా ఆకాంక్షను కల్గి ఉండేవారు. ప్రజలు తమను విశ్వసించాలనే ఆకాంక్ష వారి హృదయములో ఎంతగా ఉండేదనగా చివరికి అల్లాహ్ తాలాయే " **లా అల్లక బాఖిఉన్ నఫ్సక అల్లా యకూనూ మోమినీన్** " అనగా ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రజలు ఎందుకు విశ్వసించడం లేదనే ఆవేదనతో నీవు నిన్ను నాశనం చేసుకుందువా? అని ఓదార్చవలసి వచ్చింది. హదీస్‌లో ఈ విధముగా గలదు. ఒక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అనుహుకు ప్రచార ప్రాముఖ్యతను తెల్పుచూ ఇలా వివరించిరి. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను!, ఒకవేళ నీ ద్వారా ఏ ఒక్క వ్యక్తి అయినా మార్గదర్శనం పొందినచో అది నీకు ఎర్రని ఒంటె లభించిన దానికన్న ఉత్తమమగును.

**(ముస్లిం కితాబుల్ ఫజాయిల్ ఫజాయిల్ అలీ బిన్ అబూతాలిబ్, బుఖారి కితాబుల్ జిహాద్. ఆధారం: హదీఖతుస్వాలిహీన్ హదీస్: 335)**

ఎవరైనా విశ్వసించినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతగా సంతోషపడేవారో తెలలియజేయు కొన్ని ఉదాహరణలను పాఠకుల ముందు ప్రవేశపెట్టడం జరుగుతుంది. పాఠకులు వీటి ద్వారా ప్రచార ప్రాముఖ్యతను గుర్తించగలరు.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి: ఒక యూదుని కుమారుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవకునిగా పని చేసేవాడు, ఒకసారి అనారోగ్యమునకు గురి అయ్యెను. ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం అతనిని పరామర్శించుటకు వెళ్ళిరి. అతని తల వద్ద కూర్చొని అతని స్థితిగతులన్నింటిని అడిగి తెలుసుకొనిరి. ఆ తరువాత ఇస్లాం స్వీకరించమని ప్రోత్సహించిరి. ఆ బాలుడు తన ప్రక్కనే ఉన్న తన తండ్రి వైపు చూసెను. అందుకు అతని తండ్రి హుజూర్ (స) సూచనను పాటించమని సముఖతను తెలుపెను. ఫలితముగా ఆ బాలుడు ఇస్లాంను స్వీకరించెను. ఆ సమయంలో ఈ బాలుడిని నరకపు అగ్ని నుండి కాపాడిని అల్లాహ్‌కే సకల ప్రశంసలని కొనియాడుతూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో సంతోషముతో అక్కడి నుండి వచ్చిరి. **(బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఇజా అస్లమ సబియ్యు ఫమాత హల్ యుసల్లి అలైహి. ఆధారం హదీఖతుస్వాలిహీన్ హదీస్ :586)**

ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం నిశ్చయముగా వారి ప్రథమ కర్తవ్యం. వారు తమ కర్తవ్యమును జీవితమంతయు నెరవేర్చిరి. కాని ఈ ప్రచారం వెనుక మానవజాతి పట్ల వారికి గల అమితమైన ప్రేమానురాగాలు, కరుణా కటాక్షములు కూడ తమ పాత్రను పోషించాయి. మానవజాతి పట్ల అవతారులు జన్మనిచ్చిన తల్లి కన్న అధికముగా ప్రేమను వాత్సల్యమును చూపుతుంటారు. అందువలనే ఒక సేవకుడు విశ్వసించడం వలన అతడు నరకపు అగ్ని నుండి కాపాడబడినాడని హుజూర్ (స) ఎంతో సంతోషమును వ్యక్తపర్చిరి. ఈ క్రమంలోనే అద్దాస్ విశ్వసించిన విశ్వాసపు ఘట్టమును మీ ముందు ప్రస్తావించెదను.

ప్రవక్తృత్వపు 10వ సంవత్సరములోని షవ్వాలు మాసంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా తాయిఫ్ నగరానికి ప్రచార నిమిత్తం వెళ్ళిరి. మరి కొన్ని ఉల్లేఖనంలో వారి (స) కు తోడుగా హజ్రత్ జైద్ బిన్ హారిస్ వెళ్ళినట్లు గలదు. అక్కడికి చేరుకోని హుజూర్ (స) 10 రోజులు బస చేసిరి. నగరంలోని ధనికులందరితో ఒకరి తరువాత మరొకరిని కలుసుకుంటూ వచ్చిరి. దురదృష్టవశాత్తు ఆ సమయంలో మక్కా వలె ఆ నగరానికి కూడ విశ్వాసం పొందు భాగ్యం లేకుండెను. అందుకే అందరు తిరస్కరించారు పైగా హేళన కూడ చేసారు. చివరికి వారు తాయిఫ్ నగరంలోని ప్రముఖ ధనికులైన అబ్దుయాలీల్ వద్దకు వెళ్ళి ఇస్లాం ప్రచారం చేసిరి. కాని అతడు కూడ అందరి వలే తిరస్కరించెను. పైగా అవమానపరుస్తూ " ఒకవేళ నీవు సత్యవంతుడవే అయినచో నేను నీతో మాట్లాడుటకు అర్హుడను కాదు, ఒకవేళ నీవు అసత్యవంతుడవే అయినచో నీకు నాతో మాట్లాడవలసిన అవసరం లేదు " అని సమాధానం ఇచ్చెను. మరల హుజూర్ (స) ప్రచారానికి నగర యువకులు ఎక్కడ ప్రభావితులైపోతారో అనే భయంతో మరల హుజూర్ (స)తో " మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోవడమే మంచిది. ఎందుకనగా ఇక్కడ ఎవరు కూడ మీ ప్రచారాన్ని వినుటకు సముఖముగా లేరు" అని తెలుపెను. ఆ తరువాత అతడు నగరానికి చెందిన కొంతమంది ఆవార యువకులను హుజూర్ (స) వెంట పంపెను. ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం నగరం నుండి

**( 28వ పేజిలో చదువుము)**

## విషయ సూచిక


సంపాదకీయం 1

పవిత్ర ఖుర్ఆన్ 2

అహదీస్ 3

ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 4

జల్సా సాలాన ఖాదియాన్ 2017 ముగింపు ప్రసంగం హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 5

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్ల జీవిత చరిత్ర. (అల్లాహ్ వైపు ఆహ్వానించు కోణంలో .) 12
(ముహమ్మద్ ఇనాం ఘోరి గారు, నాజిర్ ఆలా సదర్ అంజుమన్ అహ్మదియ్య, ఖాదియాన్. )

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్సలాం జీవిత చరిత్ర వైభవో పేతమైన మక్కా విజయపు కోణంలో** 18
(సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) రచన "ప్రవక్తల నాయకుడు " నుండి విశ్వాసభరిత, ఆసక్తికర సంఘటణలు)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్సలాం ఆతిథ్యం 25
(అహదీస్‌ల వెలుగులో )

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఉద్దేశము 27**

**నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథమును, వివేకమును బోధించును.**

❁ هُوَالَّذِیۡ بَعَثَ فِی الۡاُمِّیّٖنَ رَسُوۡلًا مِّنۡهُمۡ یَتۡلُوۡا عَلَیۡهِمۡ اٰیٰتِهٖ وَیُزَکِّیۡهِمۡ وَیُعَلِّمُهُمُ الۡکِتٰبَ وَالۡحِکۡمَةَ ٭ وَاِنۡ کَانُوۡا مِنۡ قَبۡلُ لَفِیۡ ضَلٰلٍ مُّبِیۡنٍ ○ وَّاٰخَرِیۡنَ مِنۡهُمۡ لَمَّا یَلۡحَقُوۡا بِهِمۡ ؕ وَهُوَالۡعَزِیۡزُ الۡحَکِیۡمُ ○ ذٰلِکَ فَضۡلُ اللّٰهِ یُؤۡتِیۡهِ مَنۡ یَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الۡفَضۡلِ الۡعَظِیۡمِ ○ (سورۃ الجمعہ آیت 3،4)

**అనువాదం:** నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథమును, వివేకమును బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడివుండిరి. వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తి మంతుడు, వివేకవంతుడు.

(అల్-జుముఅ : 03-04)

**సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహు తాలా ఈ సూక్తులను ఈ విధముగా విశదీకరించిరి:**

**(సూక్తి సంఖ్య 3)** ఈ సూక్తిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిస్వార్థిక గౌరవమును తెలియజేయడం జరిగింది. అదేమనగా, వారి (స)ని విశ్వసించేవారికి ముందుగా గ్రంథ బోధనలు వాటి విజ్ఞానాన్ని బోధించి ఆయా సూక్తులను పఠించి వారిని పవిత్రులను చేయడం జరుగును. దీనిని పవిత్ర ఖుర్ఆన్ యొక్క అద్భుతమైన మహాత్యముగా చెప్పుకోవచ్చును. ఇంతకు ముందు బఖ్రాహ్ అధ్యాయము సూక్తి 130లో హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం యొక్క దుఆను పొందుపర్చడం జరిగింది. ఆ దుఆ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణనతో అనుబంధమును కల్గి ఉన్నది. వారు (అ) ఒక సందేశహరుని అవతరణ కోసం దుఆ చేసిరి. వారికి అల్లాహ్ సూక్తులను చదువి వినిపించాలి, వారికి విజ్ఞానాన్ని మరియు వివేకమును నేర్పించాలి. ఫలితముగా వారు పవిత్రులుగా మార్చాలి. ఈ దుఆ ఆమోదించబడినట్లు మూడుచోట్ల పేర్కొనబడింది. ఆ మూడు చోట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూక్తులను పఠించే వారిని పవిత్రులుగా తీర్చిదిద్దునట్లుగానే పేర్కొనబడింది. ఆ తరువాత గ్రంథ జ్ఞానమును, వివేకమును నేర్పించేవారు. అది 23 సంవత్సరాలలో అవతరించినను వాటి సూక్తులలో ఎక్కడ కూడ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకండా ఉండడం నిజముగా ఇది పవిత్ర ఖుర్ఆన్ యొక్క మహాత్యముగానే చెప్పుకోవచ్చును.

**(సూక్తి సంఖ్య 4)** "ఈ సూక్తులలో ఏ చివరి వర్గమును గూర్చి ప్రస్తావించబడినదో ఆ వర్గములో కూడ పై సూక్తిలో పేర్కొనబడిన ప్రవక్తయే అవతరించునని స్పష్టముగా తెలుపబడినది. కాని **(హువల్లజి బఅస ఫిల్ ఉమ్మియీన రసూలున్)** ఈ సూక్తి చివరిలో మాత్రం 2వ నెంబర్ సూక్తిలో పేర్కొనబడిన నాలుగు విశిష్టతలను గూర్చి మాత్రం పేర్కొనబడలేదు. కేవలం అజీజ్ మరియు హకీమ్ అనే రెండు విశిష్టతలను మాత్రం తెలుపడం జరిగింది. తద్వారా తెలియు విషయమేమనగా, ముందుగా పేర్కొనబడిన ప్రవక్తయే రెండవసారి మరల అవతరించడు. కేవలం అతని ప్రతిరూపంలో ధర్మశాస్త్ర రహితముగా అవతరించును. ఆశ్చర్యకరమైన విషయమేమనగా హజ్రత్ ఈసా (అ) ను గూర్చి కూడ ఈ రెండు దైవ విశిష్టతలనే పేర్కొనడం జరిగింది. **(బల్ రఫఅ వుల్లాహు ఇలైహి వ కానల్లహ్ అజీజన్ హకీమ** )అని అల్లాహ్ తాలా తెలిపెను. (అన్నిసా:159)

❁ قُلۡ لَّوۡ شَآءَ اللّٰهُ مَا تَلَوۡتُهٗ عَلَیۡکُمۡ وَلَاۤ اَدۡرٰىکُمۡ بِهٖ ۫ۖ فَقَدۡ لَبِثۡتُ فِیۡکُمۡ عُمُرًا مِّنۡ قَبۡلِهٖ ؕ اَفَلَا تَعۡقِلُوۡنَ ○ (سورۃ یونس آیت نمبر 17)

అనువాదం: నీవు ఇట్లనుము. " అల్లాహ్ కోరినచో నేను దానిని మీకు చదివి వినిపించువాడను కాను. అతడు కూడ (అల్లాహ్ కూడ) దీనిని మీకు తెలియజేయువాడు కాదు. కనుక నేను దీనికి (ప్రవక్తృత్వమునకు) పూర్వము కూడ మీ మధ్య చాలా సంవత్సరాలు గడిపియున్నాను. అయినను మీరు తెలివిని ఉపయోగించరా?. (యూనుస్ :17)

**సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహు తాలా ఈ సూక్తులను ఈ విధముగా విశదీకరించిరి:**

మీరు దేవుని పేరుతో అబద్ధము పలుకుచున్నారని, పవిత్ర ఖుర్ఆన్‌ను నీవే స్వయముగా కూర్పు చేస్తున్నావని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అన్యారాధకులు ఆరోపణలు చేస్తూండేవారు. అందుకే " **ఫఖద్ లబిస్తుం ఫికుం ఉమురన్** " లో వాగ్దానము చేయుటకు పూర్వం 40 సంవత్సరాలు మీ మధ్యలోనే జీవవితం గడిపినాడు. ఆ సమయంలో ఏనాడు కూడ ఏ ఒక్క వ్యక్తిపై ఎలాంటి అబద్ధమును పలుకలేదు. పైగా మీరు వారిని సత్యవంతుడు, న్యాసుడనే బిరుధులతో పిలుచుకునే వారు అలాంటప్పుడు మరి నేడు ఏకముగా అల్లాహ్‌కు ఎందుకు అబద్ధములు అంటగట్టును అని అల్లాహ్ తాలలా ఆ ఆరోపణను పూర్తిగా ఖండించడం జరిగింది.

❁ اَفَمَنۡ کَانَ عَلٰی بَیِّنَةٍ مِّنۡ رَّبِّهٖ وَیَتۡلُوۡهُ شَاهِدٌ مِّنۡهُ وَمِنۡ قَبۡلِهٖ کِتٰبُ مُوۡسٰۤی اِمَامًا وَّرَحۡمَةً ؕ اُولٰٓئِکَ یُؤۡمِنُوۡنَ بِهٖ ؕ وَمَنۡ یَّکۡفُرۡ بِهٖ مِنَ الۡاَحۡزَابِ فَالنَّارُ مَوۡعِدُهٗ ۚ فَلَا تَکُ فِیۡ مِرۡیَةٍ مِّنۡهُ ٭ اِنَّهُ الۡحَقُّ مِنۡ رَّبِّکَ وَلٰکِنَّ اَکۡثَرَ النَّاسِ لَا یُؤۡمِنُوۡنَ ○ (سورۃ ہود آیت 18)

**అనువాదం:** తమ ప్రభువు నుండి వచ్చిన ఒక ప్రకాశవంతమైన నిదర్శనముపై నున్న వాడు, అతని వెనుక అతనికి సాక్షి ఒకడు వచ్చువాడు, అతనికి పూర్వము మూసా గ్రంథము మార్గదర్శకముగా, అనుగ్రహముగా నున్న వాడు (అబద్ధమాడు వాడు కాగలడా?). వీరే అతనిని విశ్వసింతురు. అహ్జాబ్ వర్గంలో నుండి ఎవడేని ఇతనిని నిరాకరించినచో వాగ్దానము చేయబడిన అగ్ని అతని నివాసమగును. కనుక నీవు దీనిని గూర్చి ఎట్టి అనుమానపడకుము. నిశ్చయముగా నీ ప్రభువు నుండి వచ్చిన సత్యమిదే. కాని పలువురు విశ్వసించరు. (హుద్: 18)

❁ وَاِذۡ قَالَ عِیۡسَی ابۡنُ مَرۡیَمَ یٰبَنِیۡۤ اِسۡرَآءِیۡلَ اِنِّیۡ رَسُوۡلُ اللّٰهِ اِلَیۡکُمۡ مُّصَدِّقًا لِّمَا بَیۡنَ یَدَیَّ مِنَ التَّوۡرٰىةِ وَمُبَشِّرًۢا بِرَسُوۡلٍ یَّاۡتِیۡ مِنۡۢ بَعۡدِی اسۡمُهٗۤ اَحۡمَدُ ؕ فَلَمَّا جَآءَهُمۡ بِالۡبَیِّنٰتِ قَالُوۡا هٰذَا سِحۡرٌ مُّبِیۡنٌ ○ (الصف آیت 7)

**అనువాదం:** మరియమ్మ కుమారుడు ఏసు ఇట్లనెను. ఓ ఇస్రాయిల్ సంతతి ప్రజలారా! నిశ్చయముగా నేను మీ వద్దకు అల్లాహ్ ప్రవక్తగా వచ్చిన వాడను. తౌరాత్‌లో నుండి నా ముందున్న దానిని ధృడపరచుచు, ఒక గొప్ప ప్రవక్త శుభవార్త నిచ్చుచున్నాను. అతడు నా తరువాత వచ్చును. అతని నామము అహ్మద్. కనుక అతడు స్పష్టమైన సంకేతములతో వచ్చినప్పుడు వారిట్లనిరి. ఇదొక స్పష్టమైన మంత్రజాలము. (అస్సఫ్: 7)

❁ هُوَ الَّذِیۡۤ اَرۡسَلَ رَسُوۡلَهٗ بِالۡهُدٰی وَدِیۡنِ الۡحَقِّ لِیُظۡهِرَهٗ عَلَی الدِّیۡنِ کُلِّهٖ ۙ وَلَوۡ کَرِهَ الۡمُشۡرِکُوۡنَ ○ (الصف آیت 10)

**అనువాదం:** విగ్రహారాధులు చెడుగా భావించినను ఇతర ధర్మములపై మార్గదర్శనమును, సత్యధర్మమును బహిర్గతం చేసి జేయింపజేయుటకు అతడు తన ప్రవక్తను పంపెను. **(అస్సఫ్ : 10)**

**సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అనుహు 7వ సూక్తిని ఈ విధముగా విశదీకరించిరి:**

**(సూక్తి సంఖ్య 7)**ఈ సూక్తిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అహ్మద్ రూపంలో అవతరించుననే భవిష్యవాణి గలదు. అనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మూసా అలైహిస్సలాం చేసిన భవిష్యవాణి ప్రకారం ముహమ్మద్ రూపంలో అవతరించెను, అదే విధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం చేసిన భవిష్యవాణి ప్రకారం అహ్మద్ రూపంలో అవతరించునని గలదు.

**(సూక్తి సంఖ్య 10)**ఈ సూక్తిలో ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం అంతర్జాతీయ ప్రవక్త అని వివరముగా తెలుపడం జరిగింది. అనగా హుజూర్ (స) ఏదో ఒక ధర్మమును అనుసరించు వారి కొరకు అవతరించబడలేదు. ప్రపంచములో గల అన్ని ధర్మాల అనుసరుల వైపు వారు (స) అవతరించబడ్డారు. వారిపై విజయమును సాధించెదరు. **హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి:** ఈ సూక్తిని పవిత్ర ఖుర్ఆన్ యొక్క మహత్తరమైన భవిష్యవాణిగా చెప్పుకోవచ్చును. ఈ భవిష్యవాణి మసీహ్ మౌవూద్ హస్తములపై పూర్తిగావించబడునని ఉలమాలు, పరిశోధన జ్ఞానం గలవారు ఏకీభవించిరి. ✡✡✡

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ప్రభావశీలురు, గాంభీరమైన రూపు రేఖలను కల్గి ఉండేవారు. వారి శుభప్రదమైన ముఖము నిండు చంద్రుని వలే వెలుగొందేది.**
**వారు సంక్షిప్తముగా మాట్లాడినను పూర్తి భావంతో, అర్థవంతముగా, ఎలాంటి అనవసరపు పదాలను ఉపయోగించకుండా మాట్లాడేవారు. అయినా కూడా ఆ సంభాషణలలో ఎలాంటి లోటుగాని, సంశయం గాని గోచరించేది కాదు.**
**నిండు చంద్రుడు కురిపిస్తున్న వెన్నల కన్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా దృష్టిలో సౌందర్యవంతముగా కనిపించసాగిరి.**

హజ్రత్ హసన్ బిన్ అలీ రజియల్లాహ్ తాలా అనుహుమా ఇలా ఉల్లేఖించిరి: నేను మా మామ హింద్ బిన్ అబీ హాలను ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లంను రూపురేఖలను గూర్చి తెలుపమని కోరినాను. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రూపు రేఖలను వర్ణించుటలో చాలా నేర్పు గలవారు. అందుకే నేను ఆ వర్ణనను గుర్తుంచుకొనుటకు వారిని తెలుపమని కోరినాను. కావున హింద్ ఇలా వర్ణించసాగిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ప్రభావశీలురు, గాంభీరమైన రూపు రేఖలను కల్గి ఉండేవారు. వారి శుభప్రదమైన ముఖము నిండు చంద్రుని వలే వెలుగొందేది. సరిపడునంత ఎత్తు కల్గి ఉండేవారు. అనగా చిన్నగా గాకుండా మరియు మిక్కిలి పొడువుగా గాకుండా మధ్యాంతర ఎత్తులో ఉండేవారు. తల పెద్దదిగా, వెంట్రుకలు మందముగా, పొడువుగా చెవులకు తాకునట్లుగా, పాపడకు తీయుటకు అనుకూలముగా ఉండేవి. తెజస్సును వెదజల్లునట్టి తెలుపు రంగులో ఉండేవారు. విశాలమైన నుదటిని కల్గి ఉండేవారు. కనుబొమ్మలు సన్నగా, దిట్టముగా వేరు వేరుగా ఉండేవి. ఆ రెండింటి మధ్యలో తెలుపుదనం కూడ కనిపించేది. కోపంలో చాలా స్పష్టముగా కనిపించేది. ముక్కు సన్నగా దూరము నుండి చూచువారికి పైకి లేచినట్లుగా దానిపై నుండి వెలుగులు విరజిల్లు చున్నట్లుగా కనిపిస్తుంది. చాతిపై గల వెంట్రుకలు దిట్టముగా ఉండేవి. చెంపలు మృదువుగా, సమాంతరముగా ఉండేవి. దవడలు వెడల్పుగా, దంతాలు పదునైనవిగా, తళతళలాడునట్లుగా, కను రెప్పలు సన్నగా ఉండేవి. మెడ నిటారుగా, చంద్రుని వలే స్వచ్ఛముగా, దానిపై ఎరుపుదనం మిరుమిట్లు గొల్పేది. సుందరమైన సృష్టి, శరీరం కొద్దిగా మందముగా, అనువుగా ఉండేది. చాతి, ఉదరం (పొట్ట) రెండు సమానంగా ఉండేవి. చాతి విశాలముగా, వెడల్పుగా ఉండేది. అవయములు నిండుగా, పటిష్టముగా ఉండేవి. చర్మము తళతళలాడుచు, మృదువుగా ఉండేది. చాతి నుండి బొడ్డు వరకు కేవలం ఒక సన్నని వెంట్రుకుల ధార తప్ప వారి చాతిపై గాని, వారి ఉదరంపై గాని ఎలాంటి వెంట్రుకలు ఉండేవి కాదు. మోచేయి నుండి భుజాల వరకు అక్కడక్కడ వెంట్రుకలు ఉండేవి. అరచేతులు వెడల్పుగా, మోచేతులు పొడువుగా మాంసంతో నిండి ఉండేవి. వ్రేల్లు పొడువుగా మందముగా ఉండేవి. కాళ్ళ క్రింది భాగం నిండుగా ఉండేది. పాదములు సుతిమెత్తగా, జాలువారుగా ఉండేవి. అడుగు తీసి అడుగు వేసినప్పుడు పూర్తిగా ఎత్తేవారు. పద్దతిగా నడిచేవారు. ఎత్తునుండి క్రింది దిగుతున్నట్లుగా వడివడిగా నడిచేవారు. ఎవరినైన చూడదలచినచో వారి పూర్తిగా ముఖమును త్రిప్పేవారు. చూపును ఎల్లప్పుడు క్రిందికే మరల్చేవారు. ఆకాశం కన్న అధికముగా నేలపైనే వారి చూపు అధికముగా పడేది. వారు (స) ఎల్లప్పుడు క్రింది చూపుతోనే చూసేవారు. తమ అనుచరుల వెనుకాల నడుచేవారు. వారిని గూర్చి ప్రత్యేక శ్రద్ధ కనబర్చేవారు. కనిపించిన వారందరికి వారికన్న ముందే సలాంలు తెల్పేవారు. **(షమాఇల్ తిర్మిజీ బాబ్ ఫి ఖుల్కి రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం)**

హజ్రత్ హసన్ బిన్ అలీ రజియల్లాహ్ తాలా అనుహుమా ఇలా ఉల్లేఖించిరి: నేను మా మామ హింద్ బిన్ అబీ హాలను ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లంను సంభాషించు విధానంను గూర్చి తెలుపమని కోరినాను. అందుకు వారు ఇలా తెల్పిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు ఏదో ఒక తీవ్రమైన ఆలోచనలో ఉండేవారు. వారి తీవ్రమైన ఆలోచనల వలన వారు ప్రశాంతముగా కనిపించేవారు కాదు. వారు (స) అధికముగా మౌనంగానే ఉండేవారు. అనవసరముగా ఎలాంటి సంభాషణలు చేసేవారు కాదు. ఏదేని విషయమును గూర్చి మాట్లాడినచో పూర్తిగా వివరించి మాట్లాడేవారు. వారు సంక్షిప్తముగా మాట్లాడినను పూర్తి భావంతో, అర్థవంతముగా, ఎలాంటి అనవసరపు పదాలను ఉపయోగించకుండా మాట్లాడేవారు. అయినా కూడా ఆ సంభాషణలలో ఎలాంటి లోటుగాని, సంశయం గాని గోచరించేది కాదు. ఎవరిని కూడ అవమానించేవారు కాని, హేళన చేసేవారు కాని కాదు. చిన్న చిన్న అనుగ్రహాలకు కూడ పదే పదే కృతజ్ఞతలు తెలుపేవారు. కృతజ్ఞతభావం అధికముగా కనిపించేది. ఏ వస్తువును కూడ వృధా అని భావించేవారు కాదు. అధిక ప్రశంసలను ఇష్టపడేవారు కాదు. ఆహార పదార్థాలలో రుచికరమైనవి గాని చెదురకమైనవి గాని వచ్చినచో రుచికరమైనవాటిని అతిగా పొగిడేవారు కాదు, చెదువాటిని అతిగా తిరస్కరించే వారు కాదు. ఎల్లప్పుడు మధ్యమమును ఇష్టపడేవారు. ఏదేని ప్రాపంచిక విషయము వలన ఏనాడు కోపగించుకునే వారు కాదు, ఏనాడు చెడుగా భావించుకునే వారు కాదు. కాని ఒకవేళ సత్యమును అవమానించినచో, ఇతరుల హక్కును దొచుకున్నచో వారికి వచ్చే కోపంను ఎవరు కూడ తట్టుకునే వారు కాదు. వారికి వారి హక్కును చెల్లించనంత వరకు హుజూర్ (స) ప్రశాంతముగా ఉండేవారు కాదు. తమ కోసం ఏనాడు కోపగించుకునే వారు కాదు. తమకు జరిగిన అన్యాయంకు ఎవరి నుండి ప్రతికారం తీసుకోవాలని చూసేవారు కాదు. సంజ్ఞ చేసినచో పూర్తి చేతితో చేసేవారు, కేవలం వ్రేళ్ళతో చేసేవారు కాదు. వారు ఆశ్చర్యమును వ్యక్తపర్చు సమయంలో చేతిని త్రిపి ఉంచేవారు. ఏదేని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోంటున్నప్పుడు వారి కుడిచేతి అరచేయి ఎడమ చేతి బొటనవ్రేలును గట్టిగా అదిమి పట్టుకునే వారు. అయిష్టమైన విషయమును చూసినచో ముఖము త్రిప్పుకునేవారు. సంతోష సమయంలో కన్నులను కొద్దిగా మూసేవారు. వారు అధికముగా నవ్వినను అది చిరునవ్వుగానే ఉండేది. అనగా గట్టిగా ఇతరులకు వినిపించే విధముగా నవ్వేవారు కాదు. వారు నవ్వుచున్నప్పుడు వారి (స) దంతాలు వర్షము కురుస్తున్న సమయంలో మేఘాలలో నుండి మంచు రాళ్ళు పడుచున్నట్లు కనిపించేవి.

**(షమాఇల్ తిర్మిజీ బాబ్ కైఫ కాన కలాము రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం)**

హజ్రత్ జాబిర్ బిన్ సమ్రా రజి యల్లాహు తాలా అనుహుమా ఇలా ఉల్లేఖించిరి: ఒక రాత్రి చంద్రుడు నిండుగా ప్రకాశించుచుండెను. అటు నుండి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం విచ్చేయుచుండిరి. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎరుపు రంగు వస్త్రమును ధరించిరి. ఆ రాత్రి నేను కొంత సమయం ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం యొక్క అందమును తిలకించేవాడిని, మరి కొంత సమయం ఆ నిండు చంద్రుని వెన్నల అందాన్ని తిలకించేవాడిని. నిండు చంద్రుడు కురిపిస్తున్న వెన్నల కన్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా దృష్టిలో సౌందర్యవంతముగా కనిపించసాగిరి.

**(తిర్మజీ, అబువాబుల్ అదబ్).**

**వారు ఒక రాజపుత్రులు, ఆధ్యాత్మిక చక్రవర్తుల నాయకుడు, వీరికే ప్రపంచ సంపదలకు చెందిన అన్ని తాళపు చెవిలు ఇవ్వబడ్డాయని ఎవరు గుర్తించలేకపోయారు.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:** "విగ్రహారాధకులు అపవిత్రులు, మలినులు, దుష్టప్రాణులు, అవివేకులు, షైతాన్ వారసులు, వారి ఆరాధ్యులు నరకపు ఇంధనములు, నరకపు వాసులు అనే సూక్తులు అవతరించగానే అబూతాలిబ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పిలువనంపి ఇలా సంభోదించిరి. ఓ నా సోదరుడి కుమారా! నేటి నీ ఈ దూషణల వలన జాతి చాలా ఆక్రోషిస్తున్నది. బహుశా నిన్ను నాశనం కూడ చేయవచ్చును. నీతో పాటు నన్ను కూడ. నీవు వారి వివేకవంతులను అవివేకులని అన్నావు, వారి పెద్దలను దుష్టప్రాణులని అన్నావు, వారి గౌరవ ప్రథమైన ఆరాధ్యులను నరకపు వాసులని, నరకపు ఇంధనమని పిలుస్తున్నావు, మిగిలిన వారందరిని అపవిత్రులు, మలినులు, షైతాన్ వారసులు అని ప్రకటించావు. నేను నీ శ్రేయస్సు కోరి చెబుతున్నాను. నీ నోటిని కొంచం అదుపులో పెట్టుకో, దూషించడంను వదిలిపెట్టుము. లేనిచో జాతిని ఎదురించే శక్తి నాకు లేదు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా సమాధానం ఇచ్చిరి. ఓ పిన్నాన్నా !, ఇవి దూషణలు కావు, సత్యాన్ని ప్రచారం చేయడమంటారు. స్వభావానికి అనుకూలముగా తెలుపడమంటారు. ఈ కార్యదీక్షత కొరకే నేను పంపబడ్డాను. ఈ కార్యదీక్షత వలన ఒకవేళ నాకు మరణం సంభవించినచో నేను అట్టి మరణంను సంతోషముగా స్వీకరించెదను. నాజీవితం దైవ మార్గానికే అంకితమై యున్నది. నేను మృత్యుభయంతో సత్యాన్ని ప్రచారం చేయకుండా ఉండలేను. ఓ పిన్నాన్నా! ఒకవేళ నీవు నీ బలహీనత వలన భయాందోళనకు గురి అవుచున్నచో నన్ను నీ అభయం నుండి వేరు చేయుము. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. నాకు నీ అభయంతో పనిలేదు. నేను దేవుని ఆదేశాలను ప్రచారం చేయడంను ఎన్నడు ఆపలేను. నాకు నా దేవుని ఆదేశాలు నా ప్రాణం కన్న విలువైనవి. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. ఒకవేళ నేను ఈ మార్గంలో మరణించినచో మళ్ళి మళ్ళి జన్మించి ఈ మార్గములోనే మరణించాలని కోరుకుంటాను. భయపడవలసిన అవసరం ఏమిలేదు. అతని మార్గంలో కష్టాలను అనుభవించుటలోనే నాకు అనుభూతి కల్గుతుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపన్యాసం చేయుచుండగా వారి ముఖము సత్యముతో, తేజస్సుతో వెలుగుచున్నట్లు గోచరించసాగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఉపన్యాసంను ముగించగానే సత్యపు వెలుగును చూసి పరవశించిపోయి అబూతాలిబ్ తనకు తెలియకుండానే కన్నీరు కార్చుచుండిరి. ఆపై నేను నీ ఈ ఉన్నతమైన స్థాయిని గుర్తించలేక పోయాను. నీ వైభవము, ఘనత అమోఘం. వెళ్ళు నీ కార్యదీక్షలో నిమగ్నము కమ్ము. నేను జీవించినంత కాలం, నాకు శక్తి ఉన్నంత కాలం నేను నీకు తోడుగానే ఉంటానని తెలుపెను. "

**(ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 110)**

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుబంధములో ఇట్లు తెల్పిరి: " ఈ వ్యాస వంంతయుం అబూతాలిబ్ ఘట్టముగా పుస్తకాలలో పొందుపర్చ బడినప్పటికి నేను పైన తెల్పిన అంశం మాత్రం అల్లాహ్ తాలా ఈ విధేయుడి హృదయములో అవతరింప జేసినటువంటి సువార్తవాణి పంక్తులు. కేవలం వివరించి చెప్పుటకు మాత్రమే ఈ విధేయుడు అక్కడక్కడ కొన్ని పదాలను ఉపయోగించడం జరిగింది. ఈ సువార్త వాణి పంక్తుల ద్వారా అబూతాలిబ్ యొక్క సానుభూతి, మనస్తత్వం బహిర్గతమవుతుంది. కాని ఈ సానుభూతి కూడ ప్రవక్తృత్వ కిరణాలను, పటిష్ట సంకేతాలను చూసిన తరువాతయే జన్మించినదని పూర్తి నమ్మకంతో చెప్పగలము. మన ప్రియతమ నాయకులు, అధికారులు సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలోని అధిక భాగంను, అనగా 40 సంవత్సరాల వయస్సు వరకు నిరాధారముగా, ఆవేదన భరితముగా, నిస్సహాయక స్థితిలో గడిపిరి. ఆ ఒంటరి జీవితంలో ఏ సమీప బంధువు గాని, దూరపు బంధువు గాని వారి హక్కును తీర్చుటకు ప్రయత్నించలేదు. చివరికి ఆ ఆధ్యాత్మిక చక్రవర్తి బాల్యంలో ఒక అనాథ బాలునిగా ఆటవిక జాతుల, సంచార జాతుల మహిళలకు అప్పగించబడిరి. ఆ నిస్సహాయా, నిరుపేద స్థితిలోనే ఆ నాయకుడు బాల్యంను గడిపినాడు. కొంత అవగాహన వయస్సు రాగానే ఆ ఆటవిక, సంచార జాతుల మహిళలు అనాథ బాలుడి వలే మేకలను మేపుకరావడం కోసం సర్వలోకాల అధికారిని పంపేవారు. ఆ దుర్భర రోజులలో కొన్ని ధాన్యపు గింజలు, మేక పాలు తప్ప వారికి అహారముగా మరేమి లభించేది కాదు. అంతేగాకా వారు యుక్తవయస్సుకు చేరుకున్న తరువాత అందరికన్న అందముగా, అకర్షణీయముగా ఉన్నాకూడ ఏ బంధువు వారికి తమ కూతురునిచ్చి వివాహం చేయుటకు ముందుకు రాలేదు. 25 సంవత్సరాల వయస్సుకు చేరుకున్న తరువాత దేవుని దయాకరుణల వలన అనుకోకుండా మక్కాకు చెందిన ఒక ధనిక వింతతురాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వివాహమాడుటకు ముందుకు వచ్చి వివాహం చేసుకున్నది. నిజానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్నలు అబూతాలిబ్, హంజ, అబ్బాస్ వంటి పేరు ప్రఖ్యాతలు గల వ్యక్తులు ఉన్నాకూడ, అన్నింటిని మించి అబూతాలిబ్ మక్కా అధికారుల సభ్యుడు, తమ జాతికి నాయకుడు, ప్రాపంచిక భోగభాగ్యాలు, సిరిసంపదలను అనంతముగా నిలువ చేసుకున్న వారు, అంతటి ధనిక కుటుంబమైనా కూడ బాల్యంలో కష్టాలను, ఆకలిని భరించవలసి వచ్చింది. చివరికి ఆటవిక ప్రజల మేకల కాపరిగా ఉండవలసి పరిస్థితి ఏర్పడింది. వారి బాధాకరమైన స్థితిని చూసి ఎవరికి కూడ ఒక్క చుక్క కన్నీరు రాలేదు. చివరికి వారు యుక్తవయస్సుకు చేరుకున్న తరువాత కూడ ఏ పినతండ్రికి కూడ మనము కూడ తండ్రి లాంటి వారమే కదా!, ఒక మంచి సంబంధం చూసి వివాహం చేద్దాం అనే ఆలోచన కూడ రాలేదు. వాస్తవానికి వారి గృహాలలో, వారి బంధువుల గృహాలలో చాలా మంది అమ్మాయిలు ఉన్నారు. కావున ఇక్కడ సహజంగా తలెత్తు ప్రశ్న ఏమిటనగా, ఎందుకు వారు అంటి ముట్టనట్లుగా, ఏమాత్రం పట్టించుకోనట్లుగా ఉన్నారు. అందుకు సరైన సమాధానం వారు మన ప్రియతమ నాయకుడిని, అధికారిని సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక అనాథగానే భావించారు. వీరి(స) తండ్రి లేడు, తల్లి లేదు. ఏలాంటి సామాగ్రిలేదు, కనీస అవసరాలు తీర్చు వసతులు లేవు, చేతిలో చిల్లి గవ్వలేదు. ఇలాంటి కష్టజీవిపై సానుభూతి చూపించినచో ఏం ప్రయోజనం కలుగును. వారి (స) అల్లుడిగా స్వీకరించడమనగా తమ కూతురి జీవితాన్ని నాశనం చేసుకోవడమనే భావించేవారు. కాని వారు ఒక రాజపుత్రులు, ఆధ్యాత్మిక చక్రవర్తుల నాయకుడు, వీరికే ప్రపంచ సంపదలకు చెందిన అన్ని తాళపు చెవిలు ఇవ్వబడ్డాయని ఎవరు గుర్తించలేకపోయారు. " **(ఇజాలే అవ్‌హాం అనుబంధం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 110)**

# జల్సా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించని వ్యక్తి అవిశ్వాసియగును, ఇస్లాం పరిధి నుండి వైదొలిగింపబడును. ఇదే మా సిద్ధాంతం. కావున నవూజుబిల్లాహ్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఖత్మేనబువ్వత్ సిద్ధాంతమును విశ్వసించదని మాపై చేయు ఆరోపణలు పూర్తి అవివేకమైనవి, అనైతికమైనవి.

భారత ఉపఖండములో మరియు పాకిస్తాన్‌లో గల ఉలమాలు తమ స్వప్రయోజనాలను పొందుటకు, తమ మూర్ఖత్వమును కప్పిపుచ్చుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. అంతేగాక తమ శక్తియుక్తులన్నింటిని సమకూర్చుకొని ఏ విధముగాను అవకాశము లభించినను దానిని సద్వినియోగం చేసుకుంటూ వారి ప్రాంతములో ఉన్న ముసల్మానులను అహ్మదీయుల దరికి చేరకుండా చేస్తున్నారు. అదే విధముగా ఇతర ముస్లిం దేశాలలో కూడ అహ్మదీయులకు అపకీర్తి చేకూర్చాలనే ప్రయత్నిస్తున్నారు.

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించనంత వరకు మరియు ఆ దురాచారముల నుండి తనను తాను దూరం చేసుకోనంత వరకు ఏ వ్యక్తి కూడ స్వచ్ఛమైన ముస్లిం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయుడు కాజాలడు. అదే విధముగా తమ ఆచరణల ద్వారా, తమ సంభాషణల ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబీయ్యీన్ అని నిరూపించనంత వరకు ఎలాంటి ప్రయోజనం చేకూరదు."

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వంను మరియు వారి గౌరవమును పున:స్థాపింపజేయడం కొరకే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఏర్పాటు చేసెను. ఒకవ్యక్తి ఒకరిని ప్రేమించినప్పుడు, అతని ప్రేమికుడి విశిష్టతలు కొన్ని వేల మందిలో కనిపించినచో, అట్టి ప్రేమికుడికి ప్రత్యేకత ఏముండును?. ఒకవేళ మీరు, మీరు చేసిన వాగ్దానముల ప్రకారమే ఒకవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానించినచో, ప్రేమించినచో మరి కొన్ని వేల సమాధుల వద్దకు, దర్గాల వద్దకు ఆరాధనల నిమిత్తం ఎందుకు వెళ్ళుచున్నారు.

"నేను ప్రమాణపూర్తిగా తెల్పునదేమనగా!, నా హృదయంలో గల వాస్తవమైన స్వచ్ఛమైన ఉత్సాహ మేమిటనగా, నా ప్రయత్నాలన్ని, నా హద్దులన్ని, నా విశిష్టతలన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకే అనుసంధానం చేయాలని ఉన్నది. అల్లాహ్ తాలా ఏకేశ్వరత్వం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవమును మరల ప్రపంచములో స్థిరపర్చుటలోనే నాకు సంతృప్తి గలదు. ఇదియే నా అవతరణ ముఖ్యోద్దేశం. అంతేగాకా అల్లాహ్ తాలా నన్ను మెచ్చుకుంటూ నా గురించి పలికిన పలుకులు, ప్రోత్సాహ పలుకులు కూడ వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకే చెందుతాయి. "

అల్లాహ్ తాలా అనుగ్రహము వలన జల్సా సాలాన ఖాదియాన్‌లో 44 దేశాల ప్రతినిధులు ప్రాతినిధ్యం వహించగా 20,048 మంది అహ్మదీయులు జల్సాలో పాల్గొన్నారు. గత సంవత్సరము కన్న సుమారు 6వేల మంది అధికముగా పాల్గొన్నారు. ఇక్కడ కూడ 5వేల 3 వందల అహ్మదీయులు పాల్గొన్నారు. అల్లాహ్ తాలా పాల్గొన్న వారందరిని తన రక్షణలో ఉంచుకొనుగాకా!.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 31 డిసెంబర్ 2017 తేదీన జల్సా సాలాన ఖాదియాన్ ముగింపు సందర్భమున లండన్‌లో ఇచ్చిన ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

అహ్మదియ్య వ్యతిరేకులు గతంలోను మరియు నేడు కూడ మనపై ఒక ఆరోపణ చేయుచున్నారు. వారి దృష్టిలో ఇది ఎంత పెద్ద ఆరోపణ అనగా ఈ కారణం చేతనే అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను ఇస్లాం పరిధిలో నుండి వైదొలింపజేస్తుంది. ఇది చాల కాలం నుండి కొనసాగుచున్నను నేడే అని నేను ఎందుకన్నాను అనగా నేటి రోజులలో ఇది మరింత ఉధృక్తతకు దారి తీసింది. ఇంతకి ఆ ఆరోపణ ఏమిటనగా నవూజు బిల్లాహ్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఖత్మేనబువ్వత్ సిద్ధాంతమును విశ్వసించదనునది వారి ఆలోచన. ఒకవేళ వారు చేయుచున్న ఆరోపణ సత్యమైనదే అయినచో వారు ప్రచారం చేయునది కూడ సత్యమే అగును. కాని వారు పెద్ద అబద్ధమును ప్రచారం చేయుచున్నారు. ఈ ఆరోపణకు మరియు అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు ఏ మాత్రం సంబంధం లేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క స్వచ్ఛమైన దాసుడు, ప్రియ శిష్యుడు తెల్పినట్లుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించని వ్యక్తి అవిశ్వాసియగును, ఇస్లాం పరిధి నుండి వైదొలిగింపబడును. ఇదే మా సిద్ధాంతం. కావున నవూజుబిల్లాహ్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఖత్మేనబువ్వత్ సిద్ధాంతమును విశ్వసించదని మాపై చేయు ఆరోపణలు పూర్తి అవివేకమైనవి, అనైతికమైనవి. ఒకవైపు మేము తమను తాము ముస్లింలమని ప్రచారం చేసుకుంటు మరోవైపు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన సిద్ధాంతమును విశ్వసించకుండా అవిశ్వాసులుగా ముద్రించబడడం సాధ్యమవుతుందా?.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రారంభం నుండి నేటి వరకు చేయు ప్రకటన ఏమిటనగా ఉలమాలు పూర్తిగా అబద్ధమాడుచున్నారు. వారు చేయు ప్రచారానికి మాకు ఎలాంటి సంబంధము లేదు. కాని ఈ ఆరోపణల ద్వారా సాధారణ ముసల్మానులను వారు ఎంతగా భయబ్రాంతులకు గురి చేసారనగా, వారు ఈ విషయములో అహ్మదీయుల సిద్ధాంతమును వినుటకు, అర్థం చేసుకొనుటకు,

ఆలోచించుటకు కూడ సిద్దముగా లేరు. కాని ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించినవారు, మన సిద్ధాంతమును ఆలకించువారు, పవిత్ర ఖుర్ఆన్ మరియు అహదీస్‌లను అర్థం చేసుకునేవారు నిజానికి అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వారే స్వచ్ఛమైన ముస్లింలని భావించెదరు. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన దాసుడు, ప్రియమైన శిష్యుడిని మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ అని అంగీకరించినప్పుడే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం స్థానము, గౌరవము గుర్తించబడుతుంది.

భారత ఉపఖండములో మరియు పాకిస్తాన్‌లో గల ఉలమాలు తమ స్వప్రయోజనాలను పొందుటకు, తమ మూర్ఖత్వమును కప్పిపుచ్చుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. అంతేగాక తమ శక్తియుక్తులన్నింటిని సమకూర్చుకొని ఏ విధముగాను అవకాశము లభించినను దానిని సద్వినియోగం చేసుకుంటూ వారి ప్రాంతములో ఉన్న ముసల్మానులను అహ్మదీయుల దరికి చేరకుండా చేస్తున్నారు. అదే విధముగా ఇతర ముస్లిం దేశాలలో కూడ అహ్మదీయులకు అపకీర్తి చేకూర్చాలనే ప్రయత్నిస్తున్నారు. నేడు ఈ విధానమునే వారు అవలంభిస్తున్నారు, ఇందుకోసం అనేక బృందాలను వారు ఆఫ్రికాకు పంపించడం ప్రారంభించారు. వీరు అక్కడికి చేరుకొని అక్కడివారితో ఒకవేళ మీరు అహ్మదియ్యత్‌ను వీడినచో మీకు మస్జిద్‌లను నిర్మించి ఇస్తాము, మీకు ఇతర సహాయములు అందిస్తామని వారిని వివిధ ప్రలోభాలకు గురి చేయుచున్నారని నాకు వార్తలు అందుచున్నాయి. కాని ఇస్లాం పట్ల ఏ మాత్రం అవగాహన లేని ఆ ముస్లింలే అహ్మదియ్యత్ ద్వార స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను, నమాజ్ పద్దతులను, పవిత్ర ఖుర్ఆన్ పారాయణంను నేర్చుకొని నేడు వారే ఆయా బృందాల వారికి ఇన్ని సంవత్సరాలు మీకు మేలుకయే రాలేదా? అని గట్టి సమాధాన మిస్తున్నారు. అంతేగాకా అహ్మదియ్య జమాఅత్ మా వద్దకు వచ్చి, మాకు పవిత్ర ఖుర్ఆన్ పఠణమును నేర్పించి, నమాజ్‌ను నేర్పించి, మస్జిద్‌లను నిర్మించి, మా పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి, వారికి కూడ పవిత్ర ఖుర్ఆన్ మరియు నమాజ్‌ను, ధార్మిక విద్యను నేర్పించిన ఇన్ని రోజులకు మేము మీకు గుర్తుకు వచ్చామా?. ఇక్కడి నుండి మీరు వెళ్ళిపొమ్ము, మాకు మీ మాటలపై ఎలాంటి నమ్మకం లేదని వారిని తిరిగి పంపించడం జరుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అక్కడి అహ్మదియులు గట్టి విశ్వాసంను కల్గి ఉన్నారు. అయినా కూడ వారు వారి ప్రయత్నాలు చేయుచూనే ఉన్నారు. కాని వారు చేయునట్టి మానవ ప్రయత్నాలు, పన్నాగములు అల్లాహ్ పన్నాగముల ముందు నిలబడలేవని వారు గుర్తుంచుకోవాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించేవారిని అధిక సంఖ్యాకులుగా మార్చడమనేది అల్లాహ్ ప్రణాళిక. ఇన్షా అల్లాహ్ తాలా. అందుకే వీరు అహ్మదియ్యత్ అభివృద్ధిని ఏ విధముగా కూడ అడ్డుకోలేరు, ఇలాంటి అనుమానం అహ్మదియులమైన మనలో ఎన్నడు కలుగదు. అల్లాహ్‌తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు సువార్తవాణి ద్వారా ఈ విధముగా తెలిపెను. "నేను నీకు గౌరవంను కల్పించెదను. దానిని వృద్ధి చేయుదును."

(ఆస్మాని ఫైసలా, రూహాని ఖజాయిన్, సంపుటి 4, పుట 342).

అహ్మదియ్య వ్యతిరేక శక్తులు తమ శక్తి సామర్థ్యములన్నింటిని కూడ గట్టుకొని, ఇస్లాం ప్రాథమిక సూత్రాలకు, అహ్మదీయులకు వ్యతిరేకముగా ప్రచారం చేసినప్పటికి ప్రతి రోజు కొన్ని వందల మంది అహ్మదియ్యత్‌లో చేరుతుండడంను మనము వీక్షిస్తూనే ఉన్నాము. ముసల్మానులలో నుండి కూడ చేరుతున్నారు. అల్లాహ్ తాలా వారికిట్లు తెలిపెను. "నేను నీ ప్రచారంను భూ అంచుల వరకు చేరవేయుదును."

(అల్ హకమ్, సంపుటి 2, సంచిక 5-6, పుట 13, తేది మార్చి 27-ఏప్రిల్ 6, 1898)

కొందరు ఎక్కడ ఉంటారో కూడ మనకు తెలియదు. అయినా కూడ మాకు ఫలాన విధముగా అహ్మదియ్య జమాఅత్ గురించి తెలిసింది, కావున మేము మీలో కలసిపోవాలను కుంటున్నామని వారే స్వయముగా ప్రయత్నిస్తూ మనతో సంప్రదింపులు జరుపుతుంటారు. ప్రస్తుత కాలపు అభివృద్ధియే మన ప్రచారానికి దోహదపడుచున్నది. ఆ తరువాత వ్యతిరేకుల ప్రయత్నాలు, వారి ప్రసంగాలు , ఉపన్యాసాలు, వారి తప్పుడు ప్రచారాలు సామాజిక మాధ్యమాల ద్వారా నేడు ప్రపంచమంత వ్యాపించిపోతున్నాయి. అంతేగాకుండా వారు తమ తమ ప్రాంతాలలో అహ్మదియ్యత్‌ను దూషిస్తూ సంభాషించడం జరుగుతుంది. వారి ఇట్టి చర్యలే సహృదయులను మనవైపు మళ్లించునట్లు చేస్తున్నాయి. ఒక విధముగా తెల్పదలచినచో ఇది అల్లాహ్ తాలా యొక్క కార్యవిధానం. వీటిని మానవశక్తులు అడ్డుకోలేవు.

నేడు మన ఈ జల్సాను ప్రపంచీకులు వీక్షించడం కూడ అల్లాహ్ తాలా సహాయ సహకారములు ఈ జమాఅత్‌కు పుష్కలముగా గలవని తెల్పుటకు అతి పెద్ద నిదర్శం. అలా దైవ సహాయ సహకారములు లేనిచో మనము మన వనరుల ద్వారా ప్రపంచ నలుమూలల వరకు అహ్మదియ్యత్ రూపంలో ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను వ్యాపింపజేయడం అసాధ్యమైన చర్య అగును. అందుకే అల్లాహ్ తాలా ఈ ప్రచార కార్యక్రమాలను స్వయముగా చేపట్టుచున్నాడు. మనము టీ.విల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా ఖత్మేనబువ్వత్ యొక్క వాస్తవాన్ని ప్రపంచానికి తెలియజేయడం కూడ ప్రచారంలోని భాగమే అవుతుంది. ఎందుకనగా అల్లాహ్ ఈ కర్తవ్యమును నిర్వహించు బాధ్యతను మనకే అప్పగించెను. మన ప్రియతమ నాయకుడు, అధికారుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంనకు కూడ ప్రపంచానికి ఇస్లాంను గూర్చి ప్రచారం చేయమని అల్లాహ్ తాలా అదేశించెను. ఈ ఆదేశమునే నేడు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఆదేశించెను. ఇస్లాంను వ్యాపింప జేయుటకు అల్లాహ్ తాలా సుమగం చేసిన మార్గాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలముతో ముడిపడి యున్నాయి.

అందుకే నేడు ఇస్లాం ప్రచారం చేయడం మనందరి బాధ్యత. ఖత్మేనబువ్వత్ వాస్తవము ఏమిటో, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానములను ప్రపంచానికి తెలియజేయాలి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ కావడం, వారి(స) యొక్క గొప్ప స్థాయిని, స్తోమతలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన విషయాలను వారి పదాలలోనే ఈ రోజు నేను మీ ముందు వినిపించెదను. అనేక మంది అహ్మదియేతరులు కూడ మన కార్యక్రమాలను చూస్తుంటారు, వింటుంటా రు. వారికి ఈ విషయాలు మార్గదర్శకముగా నిలుచును.

వారు (అ) ఇట్లు తెల్పిరి: పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా తెల్పిన ఈ ఉపదేశముపై నాకు పూర్తి నమ్మక మున్నది. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా ఎక్కడైతే ఖాతమున్నబియ్యీన్ అని సంభోదించెనో అక్కడే వారు(స) తీసుకవచ్చిన

పవిత్ర గ్రంథమును కూడ పరిపూర్ణం చేశాడు. అందుకే **"అల్ యౌమ అక్మల్తు లకుం దీనకుం"** అని ప్రకటించెను. అనగా ధర్మం కూడ పరిపూర్ణతకు చేరింది, అనుగ్రహములు కూడ తార స్థాయికి చేరుకున్నవి. ఇస్లాం ధర్మమే ఇకపై అల్లాహ్ తాలాకు ప్రీతికరమైనది. నేడు అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నడిచి చూపిన నడవడికను కాదని మరొక దానిని అనుసరించినచో అది దురాచారమనబడుతుంది.

మరల వారు (అ) తమ వ్యతిరేకులనుద్దేశించి ఇట్లనిరి: ఇప్పుడు చెప్పండి చూద్దాం! ఏ విధముగానైతే బల్లేషా స్మరణలు గలవో అదే విధముగా మీరు స్వయముగా తయారుచేసుకున్న జపములు, స్మరణలే మీకు విముక్తిని ప్రసాదిస్తాయని భావిస్తున్నారా?. వాటిని ధర్మమని భావిస్తున్నారా?. పవిత్ర ఖుర్ఆన్ బోధనలను వదిలివేసారు, వారి నమాజ్‌లలో మాధుర్యమే లేదు. నమాజ్‌లలో మాధుర్యమును ఆస్వాదించుటకు బదులు స్వయం కృత స్మరణలు, జపములపైనే వారికి పూర్తి నమ్మకం గలదు. తమ తలపాగాలను తీసి విసిరివేస్తుంటారు. నాట్యాలు, పాటలు మొదలుపెట్టారు. పాటలు కాకున్నను నాట్యాలు మాత్రం ప్రారంభించారు. డప్పులు మ్రోగిస్తున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఈ విధముగానే నడుచుకున్నారా?. వారు (అ) చెప్పిన ఈ విషయాలు కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో జరిగినవే కాదు. నేడు కూడ ఇలాంటి పనులు చేయుచున్నారు. అలాంటి సమావేశాలే నేడు ముసల్మానులలో కొనసాగుచున్నవి. నృత్యాలు చేస్తున్నారు. నేడు సామాజిక మాధ్యామాలలో ఈ చేష్టలన్ని సాధారణముగా మనకు కనిపిస్తునే ఉంటాయి. వీరు చిత్రవిచిత్రమైన పద్దతులను సృష్టించిపెట్టారు. మొత్తానికి వారు (అ) ఇలా ప్రశ్నించిరి. నేను ప్రవక్తృత్వ వాగ్దానము చేసి ఖత్మేనబువ్వత్ ముద్రను చెరిపివేసినట్లు మరియు నేను స్వతంత్ర ప్రవక్తనని ప్రకటించుకున్నట్లుగా మీరు నాపై ఆరోపణలు చేయుచున్నారు. వాస్తవానికి నేను వాగ్దానము కేవలం నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వంలో వచ్చి ప్రజలను వారి (స) ధర్మాశాస్త్రమునకు అనుగుణముగా నేను నడుస్తూ, మిమ్ములను నడిపించాలి. కాని మీరే అసత్య ప్రవక్తృత్వపు వాగ్దానములు చేసినారనే విషయమును మాత్రం గుర్తించడం లేదు. అంతేగాకా అల్లాహ్ ప్రవక్తకు వ్యతిరేకముగా , పవిత్ర ఖుర్ఆన్‌కు వ్యతిరేకముగా క్రొత్త క్రొత్త స్మరణలను, దుఆలను సృష్టించుకొనుచున్నారు. ఒకవేళ మీలో న్యాయం ఉన్నచో మీరే నిజం చెప్పండి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన బోధనలను, వారి నడవడికను పెంచడం మరియు తగ్గించడం చేయుచున్నది మీరా? లేకా మేమా?. అర్రా అనే నూతన జపములను మీరు కనుగున్నారా? లేకా నేను కనుగొన్నాన్నా?. అదే విధముగా కేవలం అల్లాహ్ హు అనే సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. నమాజ్‌లవైపు గాని, దుఆల వైపు గాని ఎలాంటి శ్రద్ధ లేనేలేదు. రకరకాల ఆచారాలను వెలుగులోకి తెచ్చారు. ఎన్నో రకాల దురాచారాలను అమలు పరుస్తున్నారు. ఫీరుల, ఫకీరుల సమాధుల వద్ద సజ్దాలు చేస్తున్నారు. ఇస్లాం ధర్మములో ఇలాంటి దురాచారములను కేవలం వారు తమ స్వప్రయోజనాల కోసం ప్రవేశపెట్టడం జరిగింది. కావున మీరు నాపై ఆరోపణలు చేయకండి. మీ స్థితులను ఒక్కసారి పరిక్షించి చూసుకోండి.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 88-30, ఎడిషన్ 1985)

మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని, గౌరవమును తెల్పుచు మరొక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి.

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించనంత వరకు మరియు ఆ దురాచారముల నుండి తనను తాను దూరం చేసుకోనంత వరకు ఏ వ్యక్తి కూడ స్వచ్ఛమైన ముస్లిం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయుడు కాజాలడు. అదే విధముగా తమ ఆచరణల ద్వారా, తమ సంభాషణల ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబీయ్యీన్ అని నిరూపించనంత వరకు ఎలాంటి ప్రయోజనం చేకూరదు." మరల వారిట్లు తెల్పిరి. "సఅది రహ్మాహుల్లాహ్ తాలా ఎంత గొప్పగా తెల్పిరి.

అనగా కార్యదీక్షత, దైవభీతి, స్వచ్ఛత, సత్యత కోసం తప్పకుండా ప్రయత్నించుము. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గముల హద్దులు మాత్రం దాటకుము.

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి నా అవతరణ యొక్క ఉద్దేశం కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వంను, వారి గౌరవాన్ని తిరిగి స్థిరపర్చుటయే. ఈ విషయమునే తెల్పుచూ వారిట్లు తెల్పిరి: "మా లక్ష్యం అనగా దేనికోసం అల్లాహ్ తాలా మా హృదయములో ఇంతటి ఉత్తేజంను నింపినాడో ఆ లక్ష్యమేమనగా, ప్రళయకాలం వరకు అల్లాహ్ తాలా సుస్థిర పర్చిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వంను స్థిరపర్చడం మరియు ప్రపంచీకులు దురాచారముల రూపంలో ఏర్పర్చుకున్న అన్ని రకాల అసత్య ప్రవక్తృత్వాలను ఆనవాళ్లు లేకుండా చేయడం. ఆ మిద్దేలనన్నింటిని చూడండి. (అనగా ఫీర్ మరియు ఫకీరుల మిద్దేలు) ఆచారణాత్మకముగా పరిశీలించి చూడండి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఖత్మేనబువ్వత్‌ను మేము విశ్వసించామా? లేకా వారు విశ్వసించారా?.

మరొక చోట ఈ విషయమునే కొనసాగిస్తూ వారిట్లనిరి: " కేవలం నోటితో ఖాతమున్నబియ్యీన్ అని ఉచ్చరించి, తమకు నచ్చిన విధముగా ఆచరిస్తూ ఒక నూతన ధర్మశాస్త్రమును ఏర్పర్చుకోవచ్చు అనే ఈ చిన్నపాటి ఆకాంక్షయే ఖత్మేనబువ్వత్ పట్ల అల్లాహ్ తాలాకు ఉన్నచో ఇది చాలా దౌర్జన్యం, దుర్మార్గమనబడును. " అహ్మదియేతరులు చిత్ర విచిత్రమైన దరుచారాలను పాటిస్తుంటారు. " బగ్దాది నమాజ్, మాకూస్ నమాజ్ వంటివి కనుగొనబడ్డాయి. పవిత్ర ఖుర్ఆన్‌లో గాని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయంలో గాని ఇలాంటి వాటికి ఎక్కడైనా ఏ చిన్నపాటి సంకేతములైనా కనిపిస్తున్నాయా?. అదే విధముగా యా షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలాని షైఅన్ లిల్లాహ్ అని పలకవచ్చుననే అనుమతి పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడైనా కనిపిస్తుందా?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని గారు లేనేలేరు. అలాంటప్పుడు మరి మీకు ఈ విధానమును ఎవరు నేర్పించారు. " మరల ఇట్లు తెల్పిరి: " ధర్మాశాస్త్రమును అవలంభించడం, ఆచరించడమంటే ఇదేనా? సిగ్గుపడాలి. " మరల వారిట్లు తెల్పిరి: " ఇలాంటి విషయాలను విశ్వసిస్తూ, వాటిపై ఆచరిస్తూ ఉండే మీరు నేనే ఖాతమున్నబియ్యీన్ ముద్రను చెరిపివేశానని నాపై ఆరోపణలు చేయుటకు అర్హులేనా? ఒక్కసారి ఆలోచించండి. వాస్తవముతో కూడిన స్వచ్ఛమైన విషయమేమనగా, ఒకవేళ మీరు మీ మస్జిద్‌లలో దురాచారములకు తెర లేపకుండా కేవలం ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన ప్రవక్తృత్వమును విశ్వసించి, వారు (స) చూపిన విధానాలను,

నడవడికను ఆదర్శకముగా స్వీకరించినచో నేను రావలసిన అవసరం ఎందుకు వచ్చును." మరల ఇట్లనిరి: " మీ ఈ దురాచారములు, క్రొత్త క్రొత్త ప్రవక్త్రములే అల్లాహ్ తాలా పౌరుషంను రెచ్చగొట్టి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుప్పటిలో ఒక వ్యక్తి ని అవతరిపంజేసి, అసత్య ప్రవక్తృత్వపు విగ్రహాలను నాశనం చేయుటకు కారణమైనవి. కావున ఈ కార్యము కొరకే అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేసినాడు." మరల ఇలా తెల్పిరి. "మిద్దేలపై ఆసీనులైన వారికి సాష్టంగాములు చేయడం, వారి గృహాల చుట్టూ ప్రదక్షణలు చేయడం వంటివి సాధరణమైన, చిన్న చిన్న అంశాలు మాత్రమే."

మరల వారు తమ అవతరణ ఉద్దేశమును మరియు జమాఅత్ స్థాపన యొక్క ఆవశ్యకతను తెల్పుచూ, ఖత్మేనబువ్వత్ యొక్క వాస్తవికతను వివరించుచూ మరొక చోట ఇట్లనిరి.

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వంను మరియు వారి గౌరవమును పున:స్థాపింపజేయడం కొరకే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఏర్పాటు చేసెను. ఒకవ్యక్తి ఒకరిని ప్రేమించినప్పుడు, అతని ప్రేమికుడి విశిష్టతలు కొన్ని వేల మందిలో కనిపించినచో, అట్టి ప్రేమికుడికి ప్రత్యేకత ఏముండును?. ఒకవేళ మీరు, మీరు చేసిన వాగ్దానముల ప్రకారమే ఒకవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానించినచో, ప్రేమించినచో మరి కొన్ని వేల సమాధుల వద్దకు, దర్గాల వద్దకు ఆరాధనల నిమిత్తం ఎందుకు వెళ్ళుచున్నారు. " ఒకవైపు మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమిస్తున్నాము, వారి కోసం చనిపోతామని ప్రగల్బాలు పలుకుతుంటారు. మరోవైపు సమాధుల వద్దకు, దర్గాల వద్దకు కేవలం దుఆల కొరకు కాకుండా వాటిని ఆరాధించుటకు వెళ్ళుచున్నారు, పూజించుటకు వెళ్ళుచున్నారు, సజ్దాలు చేయుటకు వెళ్ళుచున్నారు. ఇది ఎంత వరకు సమంజసం అనబడుతుంది. " మదీనాకు వెళ్ళుతుంటారు, చాలా మంచి విషయమే." హజ్ మరియు ఉమ్రాల కోసం వెళ్ళుతుంటారు. దుఆల కోసం వెళ్ళుతుంటారు. ఇది మంచి అలవాటే. " కాని అజ్మీర్ షరీఫ్ మరియు ఇతర దర్గాల వద్దకు తలపై వస్త్రము లేకుండా, కాళ్లకు చెప్పులు లేకుండా వెళ్ళుచుంటారు. " వీటికి కూడ మక్కా, మదీనాలకు ఇచ్చిన ప్రాముఖ్యతను ఇస్తుంటారు. (ఇది సరికాదు) " పాక్ పతన్ కిటికి నుండి వెళ్లడం వలన మోక్షం లభిస్తుందని భావిస్తుంటారు." ఇలాంటి దురాచారములను కూడ వారు పాటిస్తున్నారు. అక్కడి మహాత్ముని దర్గా వద్ద ఉన్న కిటికి నుండి బయటకు వచ్చినచో మోక్షం లభిస్తుందని భ్రమపడుచున్నారు. " కొందరు జెండాలను నిలబెట్టుకుంటున్నారు. మరి కొందరు మరోక విధానమును అలవర్చుకుంటున్నారు. వారి ఉర్సులను, వారి గందము ఎక్కించు కార్యక్రమాలను చూసినచో వీరు ఎలాంటి మార్గమును ఎంచుకున్నారు దేవుడా? అని ఒక స్వచ్చమైన ముస్లిం హృదయం చలించిపోతుంది. ఒకవేళ అల్లాహ్ తాలాకు ఇస్లాం పట్ల పౌరుషం లేకున్నచో, ఇన్నద్దీనా ఇందల్లాహి ఇస్లాం (ఆలే ఇమ్రాన్: 20) దేవుని వాక్యము కానిచో, మరియు ఇన్నా నహ్‌ను నజ్జల్ నజ్జిక్‌రా వ ఇన్నా లహు లహాపిజూన్. (హజర్:10) అని వాగ్దానము చేయకున్నచో నేడు తప్పకుండా ఇస్లాం అంతరించి పోయేదనుటలో ఎలాంటి సంశయం ఉండేది కాదు. కాని అల్లాహ్ తాలాకు ఇస్లాం పట్ల పౌరుషం ఉన్నందు వలనే, అది ఉత్తేజం పొంది, అతని రక్షణ వాగ్దానపు అనుగ్రహం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రతిరూపంను అవతరింపజేయాలని, నేటి కాలంలో మరొకసారి వారి (స) ప్రవక్తృత్వమును నూతనముగా సజీవపర్చాలని కోరుకున్నది. అందుకే అతడు (అల్లాహ్ తాలా) ఈ జమాఅత్‌ను ఏర్పాటు చేసి నన్ను అవతారునిగా, మహ్దీగా పంపినాడు."

ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా తన ప్రియమిత్రుని ధర్మమును మరల దాని వాస్తవ రూపంలో స్థిరపర్చుటకు, వ్యాపింప జేయుటకు హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఎవరినైతే అల్లాహ్ తాలా పంపెనో అతనికి విజయము చేకూర్చెదనని వాగ్దానము చేసి పంపెను. అలాంటప్పుడు ఈ ప్రాపంచిక ప్రభుత్వాలు, వాటి హెచ్చరికలు, ఉలమాల దౌర్జన్యాలు, దూషణలు ఏ విధముగా అభివృద్ధి చెందకుండా, వ్యాపింపజేయకుండా అడ్డుకుంటాయి.

అహ్మదీయులమైన మనమే నేడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియమైన శిష్యుడి బోధనలకు అనుకూలముగా వారి లక్ష్య సాధనకు అనుకూలముగా నడుచుకుంటూ ప్రపంచములో గల 210 దేశాలలో ఖాతమున్నబియ్యీన్ జండాను ఎగరవేశాము.

అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఏ కారణం చేత ఏర్పాటు చేసినాడు? అనే విషయాన్ని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెల్పిరి:

"నేటి కాలంలో రెండు రకాల అన్యారాధనలు మనుగడలోకి వచ్చాయి. అవి ఇస్లాంను నాశనం చేయుటకు చివరి శక్తి వరకు ప్రయత్నించాయి. ఒకవేళ అల్లాహ్ తాలా అనుగ్రహము లేకున్నచో అల్లాహ్ తాలా యొక్క మహాత్ముని, ప్రియమిత్రుని ధర్మము కూడ నామరూపాలు లేకుండా అంతరించిపోయేది. కాని అతడు **ఇన్న నహ్‌ను నజ్జల్ నజ్జిక్‌ర వ ఇన్నా లహు లహాఫిజూన్.** (అల్ హజర్: 10) అని వాగ్దానము చేసినందున, అతని ధర్మములో దొంగలు పడ్డప్పుడు వారిని శిక్షించి ధర్మమును కాపాడాలని ఆ రక్షణ వాగ్దానము ఆశించెను. " మరల ఇట్లనిరి. " కాపాలదారుని కర్తవ్యమేమనగా దొంగతనానికి వచ్చిన వారిని పట్టుకోవడం. ఇతర నేరాలు చేయువానిరి గూర్చి పసిగట్టి తగిన కార్యచరణను రూపొందించుకోవడం. అందుకే నేటి కాలంలో ఉపద్రవం హద్దులు దాటుచున్నందున , మరియు శత్రువులందరు అన్ని రకాల ఆయుధాలతో ఇస్లాం యొక్క కోటపైకి దాడి చేయుటకు సిద్దముగా ఉన్నందునా అందుకే అల్లాహ్ తాలా ప్రవక్తృత్వ మార్గమును మరల ప్రారంభించాలని కోరుకొనెను. చాలా కాలం నుండే ఇస్లాంకు వ్యతిరేకముగా ఈ ఉధ్యమాలు ప్రారంభమైనాయి. కాని నేడు అవి బాహ్యముగా ప్రపంచము ముందుకు వచ్చాయి. ఏ విధముగానైతే ముందుగా ఇంద్రియము ఉంటుందో ఆ తరువాత కొంత కాలానికి ఒక పాపరూపములో బయటపడుతుందో అదే విధముగా ఇస్లాం వ్యతిరేకుల విషపూరిత చర్యలు పాప వలే బయటికి వచ్చాయి. ప్రస్తుతం యవ్వనంలోకి అడుగిడి పూర్తి శక్తి సామార్థ్యముతో ఉద్రేకపడుతుంది. " నేడు మనము ఈ దృశ్యాలనే చూస్తున్నాము. ప్రపంచములోని అన్ని చోట్ల ప్రాపంచిక శక్తులన్ని ఇస్లాంకు వ్యతిరేకముగా గళం మెత్తుచున్నాయి. వారి లక్ష్యం కేవలం భూభాగపు ఆధిపత్యంను సాధించడం. రాజకీయ అధికారంను చేపట్టడం. కాని వారు ఇస్లాంనకు తలవంపులు అంటగట్టి ఆయా శక్తులను సాధించుకోవాలని చూస్తున్నారు. ఇస్లాం దేశాలలో ఉన్నటువంటి సంపదను దోచుకోవడం కోసం కూడ ఆధ్యాత్మిక రూపంలో, ప్రాపంచిక రూపంలో అన్ని విధాలుగా దోచుకొనుటకు నేడు ఇస్లాంను మరియు ముసల్మానులను పావులుగా వాడుకుంటున్నారు. వారు (అ) తెల్పినట్లుగా నేడు ఈ వ్యతిరేకత తీవ్రమైపోవుచున్నది. మరల వారిట్లు తెల్పిరి: " అందుకే ఆ

శక్తులను నాశనం చేయుటకు అల్లాహ్ తాలా ఆకాశం నుండి ఒక ఆయుధంను దింపడం జరిగింది. అంతేగాకా అంతర్గతముగా, బాహ్యముగా ఏర్పాటు చేయబడిన అనిశ్చితిని దూరం చేయుటకు, వారి పన్నాగాలను తిప్పికొట్టుటకు, అల్లాహ్ తాలా యొక్క ఏకేశ్వరత్వమును, ఉగ్రరూపంలో స్థిరపర్చడం కోసం అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఏర్పాటు చేశాడు." అంతర్గముగా చూసినచో ముసల్మానులు సమాధులను పూజించి అన్యారాధనకు తెర లేపారు. బాహ్యముగా చూసినచో అల్లాహ్ తాలను స్వీకరించకుండా వ్యతిరేకిస్తూ అన్యారాధకులలో చేరిపోతున్నారు. అన్యారాధన అధికమవుతూనే ఉంది. ప్రాపంచిక అన్యారాధనలో అధికముగా మగ్గుచున్నారు. అందుకే అన్ని రకాల అన్యారాధనలను దూరం చేయుటకు అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను స్థాపించాడని వారు (అ) తెల్పినారు. మరల వారిట్లు తెల్పిరి: " ఈ పరంపర అల్లాహ్ తాలా నుండి వచ్చినది. నేను వాగ్దానముతో, ముందు చూపుతో మీకు తెల్పునదేమనగా, దీనిని అల్లాహ్ తాలాయే స్వయముగా తన హస్తముల ద్వారా ఏర్పాటు చేసినాడు. అదే విధముగా అతడు చేసిన వాగ్దానాల ప్రకారం ఈ జమాఅత్‌కు అంతర్గతముగా, బాహ్యముగా సహాయ సహకారములు అందిస్తూ తన వాగ్దానాలను సత్యం చేసి చూపినాడు. "

(మల్పూజాత్ సంపుటి 3, పుట 90-93)

అల్లాహ్ తాలా నుండి అవతరించువారు రెండు రకాలుగా ఉంటారు. వారిలో ఒకరు ధర్మ శాస్త్రమును తీసుకవచ్చువారు, మరొకరు ఆ ధర్మ శాస్త్రమును కొనసాగించువారను విషయమును తెలియజేస్తూ వారిట్లు తెల్పిరి:

" అల్లాహ్ తాలా వైపు నుండి అవరించువారు రెండు వర్గాలుగా ఉందురు. ఒక వర్గం వారు ధర్మశాస్త్రమును తీసుకవచ్చెదరు. ఏ విధముగానైతే హజ్రత్ మూసా అలైహిస్సలాం ధర్మశాస్త్రమును తీసుకరాగా, తరువాత కాలంలో దానిని మరల ఆచరింపజేయుటకు హజ్రత్ ఈసా అలైహిస్సలాము రావడం జరిగింది. అదే విధముగా నేడు కూడ మనకు ఉన్నటువంటి విశ్వాసమేమనగా, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ధర్మశాస్త్రమును తీసుకొని వచ్చిరి. వారు (స) ప్రవక్తృత్వమునకు ముద్రలాంటివారు. అందుకోసమే కాలపు తన సామర్థ్యముల రీత్య, విశిష్టతల రీత్య ఖత్మేనబువ్వత్ చేసింది. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మనకంటూ మరొక ధర్మశాస్త్రము రాదు. కాని ఏ విధముగానైతే మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మూసా ప్రవక్తతో పోలియుండిరో, అదే విధముగా వారి (హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం) పరంపర చివరిలో ఒక అంతిమ ఖలీఫా అనగా మసీహ్ మౌవూద్ మసీహ్ నాసిర్ వలే తప్పకుండా అవతరించవలసి ఉన్నది. అందుకే నేను ఆ అంతిమ ఖలీఫాను, మసీహ్ మౌవూద్‌ను. ఏ విధముగానైతే మసీహ్ నాసిర్ ధర్మశాస్త్రమును తీసుకరాకుండా కేవలం మూసా అలైహిస్సలాం తీసుకవచ్చిన ధర్మశాస్త్రాన్ని మాత్రవే ఆచరింపజేయుటకు అవతరించారో అదే విధముగా నేను కూడ ఎలాంటి నూతన ధర్మశాస్త్రమును తీసుకరాకుండా అవతరించాను. అంతేగాకుండా పవిత్ర ఖుర్‌ఆన్ తరువాత మరొక నూతన గ్రంథము అవతరిస్తుందన్నచో మా హృదయాలు ఏ మాత్రం అంగీకరించవు. ఎందుకనగా ఆ గ్రంథము సంపూర్ణమైన గ్రంథము. మరియు గ్రంథములన్నింటికి తలమానికం. ఈ విధానం ప్రకారమే అల్లాహ్ తాలా నన్ను ముహమ్మదియ్య ధర్మశాస్త్రమును మరల కొనసాగింపజేయుటకు ఈ శతాబ్దంలో ఖలీఫాల తలమానికంగా అవతరింపజేసెను. అల్లాహ్ తాలా వైపు నుండి నాపై అవతరించు సువార్తవాణులు కూడ, ఎల్లప్పుడు వాటిని కొన్ని లక్షల మంది ప్రజల వరకు చేరవేయుటకు వెనువెంటనే ప్రచురిస్తుంటాను. అవి వృధా చేయబడవు. వాటిని గూర్చి ఎన్నడు నిర్లక్ష్యం చూపడం జరుగదు. వాటిని జాగ్రతగా భద్రపర్చడం జరుగుతుంది.

(మల్పూజాత్ సంపుటి 2, పుట 272, ఎడిషన్ 1985)

నేను పొందినదంతయు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహ ప్రతిఫలమే అని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి.

"నేను ప్రమాణపూర్తిగా తెల్పునదేమనగా!, నా హృదయంలో గల వాస్తవమైన స్వచ్ఛమైన ఉత్సాహ్ మేమిటనగా, నా ప్రయత్నాలన్ని, నా హద్దులన్ని, నా విశిష్టతలన్ని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకే అనుసంధానం చేయాలని ఉన్నది. అల్లాహ్ తాలా ఏకేశ్వరత్వం మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవమును మరల ప్రపంచములో స్థిరపర్చుటలోనే నాకు సంతృప్తి గలదు. ఇదియే నా అవతరణ ముఖ్యోద్దేశం. అంతేగాకా అల్లాహ్ తాలా నన్ను మెచ్చుకుంటూ నా గురించి పలికిన పలుకులు, ప్రోత్సాహ పలుకులు కూడ వాస్తవానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకే చెందుతాయి. "

అనగా వారి (స) కే చెందును. వారు ప్రసాదించిన భిక్షయే ఇదంతయు. వారి అనుగ్రహము వలనే. మరల వారిట్లు తెల్పిరి: " ఎందుకనగా నేను వారి సేవకుడిని, మరియు వారి ప్రవక్తృత్వ దివ్వె నుండి కాంతిని పొందాలనుకునే వాడిని. నాకంటూ స్వతంత్రముగా ఏమి లేదు. అందుకోసమే నేను ఈ విధమైన ఒక పటిష్టమైన అభిమతమును కల్గి ఉన్నాను. ఒకవేళ ఏ వ్యక్తి అయినా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత నేను స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ప్రవక్తనని ప్రకటించుకున్నచో, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వం నుండి ఎలాంటి అనుగ్రహము లేకుండానే అవతరించబడ్డానని, అల్లాహ్ తాలాతో అనుబంధమును కల్గి ఉన్నానని ప్రకటించుకున్నచో అతడు నిషిద్ధపరుడని, హతమార్చబడుటకు అర్హుడగును. ఎందుకనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండా ఎవరు కూడ దైవం నుండి ప్రవక్తృత్వ ద్వారం గుండా ప్రవేశించలేరని అల్లాహ్ తాలా ఏనాడో ఒక చట్టాన్ని రూపొందించినాడు. " (మల్పూజాత్ సంపుటి 3, పుట 267, ఎడిషన్ 1985) అల్లాహ్ తాలా వరకు చేరుకోవడం కోసం, అల్లాహ్ తాలాను కలుసుకోవడం కోసం కేవలం ఒకే ఒక మార్గం కలదు. ఆ మార్గం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యక్తిత్వం.

కావున ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా అని స్వీకరించడం, పవిత్ర ఖుర్‌ఆన్ దైవ గ్రంథాలన్నింటికి తలమానికమని అంగీకరించడం మన విశ్వాసంలోని ఒక భాగం. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎలాంటి నూతన ధర్మశాస్త్రమును తీసుకరాలేదు. ఇకపై కూడ ఎలాంటి నూతన ధర్మశాస్త్రము రాదు కూడ. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉన్నతమైన స్థాయి, స్థోమత ఆశించునదేమనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం వలన, వారి శిష్యరికంలో వచ్చినందున వచ్చిన మసీహ్ మౌవూద్‌ను అల్లాహ్ తాలా ప్రవక్తృత్వ బిరుదుతో సత్కరించాలి. ఒక ధర్మశాస్త్ర గ్రంథ ప్రవక్తను అనుసరించినందుకు, మరియు వారి శిష్యరికంలో వచ్చినందుకు

ప్రవక్తృత్వ గౌరవమును కల్పించు స్థాయి ఒక్క ముహమ్మద్ ప్రవక్తకు తప్ప మరే ప్రవక్తకు లేదు. ఇదే మా విశ్వాసం. అందుకే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అని, పవిత్ర ఖుర్ఆన్ ఖాతముల్ కుతబ్ అని, హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యులని, వారే మసీహ్ మౌవూద్ అని మరియు ఖాతముల్ ఖుల్ఫా అని, వీరి అవతరణ గూర్చియే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు సందేశమును ఇచ్చిరని, వారికి తమ సలాములు కూడ తెల్పుమని ఉపదేశించినట్లు మా విశ్వాసం. (అల్ ముఅజిముల్ అవ్సత్ సంపుటి 3, పుట 383-384 హదీస్ 4898)

ఇంతకన్న ఎక్కువ స్థాయిని ఏ అహ్మదీయుడైనా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు కల్పించినచో వారు ముస్లింలు అనబడరు. నేను ముందుగానే ఈ విషయమును తెల్పినాను. మనము కత్మేనబువ్వత్‌ను విశ్వసించడం లేదని, హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చివరి ప్రవక్తగా విశ్వసించడం లేదని ఇతర ముస్లింలు, ప్రభుత్వాలు మనపై ఎన్ని రకాల ఫత్వాలుజారి చేసినను, ఈ విషయమును తీసుకొని అహ్మదీయులను ఇబ్బందులకు గురి చేసినను, మనలను హతమార్చుమని ఇతర ముస్లింలను రెచ్చగొట్టినను ఇన్షా అల్లాహ్ మన విశ్వాసాన్ని అల్లాహ్ తాలా ఎన్నడు తలక్రిందులు కానివ్వడు. ఎందుకనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆశించినదానిని మనము ఆచరించి చూపాము. ఈ మసీహ్ మౌవూద్ ద్వారానే మనము అల్లాహ్‌ను మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఏ విధముగా ప్రేమించాలి, అభిమానించాలి అనే విషయాన్ని నేర్చుకున్నాము. అలాంటి వారి జమాఅత్‌లో చేరినందుకే ఇతర ముస్లింలు మనలను కాఫిర్‌లు అని అంటారు. ఇస్లాం పరిది నుండి బయటకు వెలివేస్తున్నారు.

నేడు అహ్మదియ వ్యతిరేకుల ఈ విధానల వలన, శత్రువుల శత్రుత్వం వలన ప్రతి ఒక్కరికి గతంలో కన్న ఎక్కువ బాధ్యతలు గలవు. అల్లాహ్ తలా యొక్క సామీప్యం లభించునంతగా వారు తమ విశ్వాసంలో, ఆచరణలో మార్పులు చేసుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా, ఆకాశ చక్రవర్తితో మన అనుబంధము పటిష్టముగా ఉన్నచో ఈ భూమండల వ్యతిరేకతలు మనలను ఏమి చేయలేవు. (కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి19, పుట 15) కావున మనము ఆకాశ చక్రవర్తితో అనుబంధమును ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించవలెను. నిశ్చయముగా ఒకరోజు తప్పక వచ్చును. ఆ రోజు ఈ వ్యతిరేకతలన్ని గాలిలో కలసిపోవును. వ్యతిరేకులు వారి ముఖంపై వారే పడిపోవుదురు. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలన్ని పూర్తి చేయబడును. కాని అందుకోసం మనలో ఒక పవిత్రమైన మార్పును కల్పించుకోవడం చాల తప్పనిసరి అని నేను ముందగానే తెలిపాను.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All
Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన విశ్వాస మరియు ఆచరణాత్మక ప్రామాణిక స్థాయిలను ఏ స్థాయిలో చూడదలుచుకున్నారో తెల్పుచూ ఒకచోట వారు ఇట్లనిరి:

"ఓ నా మిత్రలారా!, నా బైఅత్ పరంపరలో చేరినవారలారా!. అల్లాహ్ తాలా సంతృప్తి చెందు విధముగా ఆచరించు భాగ్యము మీకు, నాకు అనుగ్రహించు గాకా! ఈ రోజు మీరు కొద్ది సంఖ్యలోనే ఉన్నారు, మరియు మీరు చులుకనగా చూడబడుచున్నారు. ఇది ఒక పరీక్షా సమయం. గత దైవ సాంప్రదాయమునకు అనుగుణముగానే నేడు కూడ మీరు తడబడాలని అన్ని రకాలుగా ప్రయత్నించ బడుదురు. అన్ని విధాలుగా బాధింప బడుదురు. రకరకాలుగా దూషించబడుదురు. తమ నోటి ద్వారాగాని లేదా చేతుల ద్వారా గాని మీకు బాధకు కల్గించువారందరు ఇస్లాంకు సేవ చేయుచున్నామనే భ్రమలో ఉందురు. మరికొన్ని సమస్యలు కూడ ఆకాశం నుండి ఎదురవ్వును. అందుకే శ్రద్ధగా వినుము. మీరు విజయము పొందుటకు, ఆధిపత్యం సాధించుటకు కేవలం నిరాధరమైన వాదోపవాదాలపై ఆధారపడకుము. హేళనకు ప్రతిరూపముగా హేళన చేయకుము. దూషణలకు ప్రతిరూపముగా దూషించకుము. ఎందుకనగా ఒకవేళ మీరు ఈ మార్గంను ఎంచుకున్నచో మీ హృదయాలు కఠినమైపోవును. ఫలితముగా మీలో కేవలం మాటలు తప్ప ఆచరణ ఉండదు, అల్లాహ్ తాలా ఈ విధానమును అయిష్టపడును, చీదరించుకొనును. అందుకే మీరు తమపై రెండు శాపములను దించుకొనువారు కాకుము. ఒకటి మానవుని శాపము. రెండవది దేవుని శాపము."

మరల వారిట్లు తెల్పిరి: "నిశ్చయముగా గుర్తుంచుకొనుము. మానవుని శాపముతో దేవుని శాపము కలియనిచో అది ఏమి చేయలేదు. ఒకవేళ అల్లాహ్ తాలా మనలను నాశనం చేయకూడదని భావించుకున్నచో మనలను ఎవరు కూడ నాశనం చేయలేరు. కాని

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

ఒకవేళ అతడే మన శత్రువైనచో మనలను కాపాడువారు ఎవరు ఉండరు. మనము ఏ విధముగా అల్లాహ్ తాలాను సంతృప్తి పర్చగలము? మనము ఏ విధముగా అతనితో కలసి ఉండగలమని ఆలోచించినచో అందుకు అతడు దైవభీతి ద్వారనే అని పదే పదే సమాధానం ఇచ్చెను." కావున దైవభీతిని ఏర్పర్చుకోవడం అందులో అభివృద్ధి చెందడం తప్పనిసరి. దైవభీతి అనగా అన్ని సత్కార్యములను మనము గతం కన్న ఎక్కువగా ఆచరించి చూపడమే.

మరల వారిట్లనిరి: "కావున ఓ నా ప్రియమైన సోదరులారా!, నిష్టాపరులుగా మారుటకు ప్రయత్నించుము. ఆచరణ లేనిచో సర్వం వృధాయే. స్వచ్ఛత లేకుండా ఏ పని ఆమోదయోగ్యం కాదు. కావున నిష్టాపరత అనగా అన్ని రకాల చెడులనుండి తమను తాము రక్షించుకొనుచు అల్లాహ్‌తాలా వైపు అడుగులు వేయుము. అతి సూక్ష్మ ఆదేశాలను కూడ దృష్టి యందుంచుకొనుము. అన్నిటికన్న ముందు మీరు మీ హృదయాలలో వినయంను, స్వచ్ఛతను, శుభ్రతను ఏర్పర్చుకొనుము. మీరు నిజముగా మనస్ఫూర్తిగా మృదుస్వభావం, సున్నితత్వంను, సాధారణత్వంను ఏర్పర్చుకొనుము. అన్ని రకాల మంచి చెడులకు విత్తనం ముందు హృదయంలోనే విత్తబడును. ఒకవేళ నీ హృదయం చెడు నుండి దూరమున్నచో నీ నోటి వాక్కులు కూడ చెడు పదాల నుండి దూరముండును. అదే విధముగా నీ కన్నులు మరియు ఇతర అవయవాలు కూడ. అన్ని రకాల కాంతులు లేదా అంధాకారములు ముందుగా హృదయంలోనే జనిస్తాయి. ఆ తరువాతయే నెమ్మది నెమ్మదిగా శరీరమంత వ్యాపిస్తుంది. " మరల వారిట్లు తెల్పిరి." పాన్ తినేవారు తమలపాకును ఎలా తట్టి చూసుకుంటారో, ఏ విధముగానైతే పనికి రాని భాగంను కత్తిరించి బయటకు విసిరి వేయునో అదే విధముగా మీ హృదయాలను వాటిలో దాగి ఉన్న ఆలోచనలను, అలవాట్లను, ఉద్రేకములను, ఊహాగానాలను ఎల్లప్పుడు తట్టి చూసుకొనుము. ఏ ఆలోచనలను, ఏ అలవాట్లను, ఏ ఉద్రేకములను నష్టము కల్గించునవిగా భావించుదువో వాటిని వెంటనే దూరం చేసుకొనుము. అలాకానిచో అవి నీ హృదయాన్నంతటిని మలినం చేయును. ఫలితముగా నీవు కూడ బయటికి విసిరివేయ బడవచ్చును." మరల వారిట్లు తెల్పిరి: "ఆ తరువాత నీవు ప్రయత్నములను ముమ్మరం చేయుము, ఆపై మీ హృదయాలలో మంచి ఆలోచనలు, సదుద్దేశములు, శ్రేష్టభావాలను మీ అవయవాల ద్వారా మీ శరీరమంతా వ్యాప్తి చెందుటకు, పరిపూర్ణత గావించబడుటకు అల్లాహ్ తాలాతో శక్తియుక్తులను యాచించుము. " అనగా ఆచరణాత్మకముగా కూడ వాటిని చూపాలి. " ఫలితముగా నీ సత్కార్యములు కూడ పరిపూర్ణ స్థాయికి చేరుకొనును. ఎందుకనగా నీ హృదములో కల్గిన ఆలోచనను నీవు హృదయములోనే ఉంచినచో అది నీకు ఎలాంటి స్థాయికి చేర్చదు. దేవుని వైభవాన్ని నీవు నీ హృదయములో నిలుపుకొనుము. అతని ఉద్రేకమును నీ కన్నుల ముందు ఊహించుకొనుము. పవిత్ర ఖుర్ఆన్‌లో 500ల వరకు ఆదేశములు గలవని గుర్తుంచుకొనుము. అతడు నీ ప్రతి అవయవమునకు, ప్రతి శక్తికి, అన్ని సందర్భాలలో, అన్ని పరిస్థితులలో, అన్ని రకాల వయస్సు దశలలో, అన్ని అవగాహన స్థాయిలలో, అన్ని రకాల స్వభావికములలో, నీ అన్ని రకాల వ్యవహారములలో, వ్యక్తి గతముగా, సాముహికముగా ఒక తేజస్సుతో అతడు విందు నివ్వడం జరిగింది. " కావున వివేకమునకు అనుగుణముగా, స్వాభావికమునకు అనుగుణముగా, అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకున్న వారు అందుకు అనుగుణముగా, వ్యక్తి గతముగా, సాముహికముగా ఒక విందును అల్లాహ్ తాలా ఏర్పాటు చేసినాడు. ఈ విషయాన్ని ప్రతి అహ్మదీయుడు అర్థం చేసుకోవాలి. అందుకోసం ఎక్కడైతే జ్ఞానమును పొందెదరో, ఎక్కడైతే విశ్వాసమును పొందేదరో అక్కడ ఆచరణాత్మక ఉదాహరణను కూడ నెలకొల్పవలెను. మరల వారిట్లు తెల్పిరి: "కావున మీరు ఆ విందును కృతజ్ఞతతో స్వీకరించుము. మీకు సిద్ధం చేయబడిన భోజనమును పూర్తిగా ఆరగించుము. అన్నింటి నుండి లాభం పొందుము. ఈ ఆదేశాలన్నింటిలో ఏ ఒక్క ఆదేశము పట్ల ఏ వ్యక్తి అయినా నిర్లక్ష్యం వహించినచో తీర్పుదినమున అతడు తప్పకుండా ప్రశ్నించబడునని నేను మీకు నిజమును తెల్పుచున్నాను. ఒకవేళ మోక్షంను ఆశించుచున్నచో ధార్మిక విధానమును స్వీకరించుము. వినమ్రతతో పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాల గుచ్ఛను మీ మెడలపై వేసుకొనుము. దుష్టుడు నాశనమొందును. దుర్మార్గుడు నరకంలో పడవేయబడును. దీనత్వంతో మెడను వంచువాడు రక్షించబడును. ప్రాపంచిక భోగభాగ్యాల నిబంధనలతో అల్లాహ్‌ను ఆరాధించకుము. " ప్రాపంచిక భోగభాగ్యాలను పొందాలనే ఆకాంక్షతో వాటిని ప్రసాదించుమని నిబంధనలు విధిస్తూ ప్రార్థనలు చేయకూడదు. ఒకవేళ నీవు ప్రాపంచిక ఆలోచనలతో ప్రార్థనలు చేసినచో ఏమి జరుగునో తెల్పుచూ మరల వారిట్లు తెల్పిరి: "అలాంటి ఆలోచనలు ఉన్నచో అవి మిమ్ములను గుంతలలో పడవేయును. నీవు అతనిని ఎందుకు ఆరాధించవలెననగా, నీ సృష్టికర్తను ఆరాదించే హక్కు నీపై గలదు. అతనిని ఆరాధించడమే నీ జీవిత లక్ష్యం కావలెను. నీవు ఆచరించు సత్కార్యములు కేవలం నీ స్వచ్ఛమైన అభిమానుడిని, నీ స్వచ్ఛమైన ఉపకారుడిని సంతృప్తి పరుచుటకై ఉండవలెను. ఎందుకనగా ఇంతకన్న తక్కువ ఆలోచనలు ఉన్నచో అతడు దారితప్పును. " (ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 546-548)

అల్లాహ్ తాలా మనందరిని ఈ ఆదేశాలన్నింటిపై ఆచరించు శక్తినిచ్చుగాకా!, ప్రతి రోజు మనము వేయు అడుగు సత్కార్యములలో ముందుకు వేయు అడుగు కావలెను. పాకిస్తాన్ అహ్మదీయులు కూడ ప్రత్యేకించి దుఆల వైపు శ్రద్ధ చూపవలెను. దుఆల వైపు, తమ స్థితులవైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుకొని అధికముగా అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహములను పొందువారము కావలెను. అన్ని ప్రాంతాల కన్న ఎక్కువగా పాకిస్తాన్‌లోనే అహ్మదీయులపై ఎక్కువ కఠినత్వమును చూపించడం జరుగుతుంది. వారి కోసం ప్రతి రోజు ఒక క్రొత్త చట్టంను తీసుకరావడం జరుగుతుంది. అల్లాహ్ అహ్మదీయులందరిని తన రక్షణలో క్షేమముగా ఉంచుకొను గాకా!. శత్రువుల అన్ని రకాల పన్నాగాలను వారిపైకే త్రిప్పి కొట్టును గాకా!.

జల్సా తరువాత జల్సాలో పాల్గొన్న అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా సురక్షితముగా వారి వారి స్వగ్రామాలకు చేర్చుగాకా!. జల్సా శుభములను శాశ్వతముగా జీవిత భాగములుగా చేయునుగాకా!.

ఇప్పుడు మనం దుఆలు చేయుదుము. దుఆల కన్న ముందు జల్సాలో పాల్గొన్నవారి సంఖ్యను మీకు తెల్పుచున్నాను. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన జల్సా సాలాన ఖాదియాన్‌లో 44 దేశాల ప్రతినిధులు ప్రాతినిథ్యం వహించగా 20,048 మంది అహ్మదీయులు జల్సాలో పాల్గొన్నారు. గత సంవత్సరము కన్న సుమారు 6వేల మంది అధికముగా పాల్గొన్నారు. ఇక్కడ కూడ 5వేల 3 వందల అహ్మదీయులు పాల్గొన్నారు. అల్లాహ్ తాలా పాల్గొన్న వారందరిని తన రక్షణలో ఉంచుకొనుగాకా!. ఇప్పుడు దుఆ చేయండి.........

## *హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్సలాం జీవిత చరిత్ర.*

## *(అల్లాహ్ వైపు ఆహ్వానుతిని వెలుగులో)*

**ఉపన్యాసకులు:** గౌ॥ మౌలానా ఇనాం ఘోరి గారు, నాజిర్ ఆలా, సదర్ అంజుమన్ అహ్మదియ్యా ఖాదియాన్.

يٰٓاَيُّهَا النَّبِيُّ اِنَّآ اَرْسَلْنٰكَ شَاهِدًا
وَّمُبَشِّرًا وَّنَذِيْرًا ۞ وَّدَاعِيًا اِلَى اللّٰهِ
بِاِذْنِهٖ وَسِرَاجًا مُّنِيْرًا ۞

అనువాదం: ఓ ప్రవక్త! నిశ్చయముగా మేము నిన్ను సాక్షిగా శుభవార్తనిచ్చు వానిగా, హెచ్చరించు వానిగా పంపినాము. మరియు ఆయన అనుమతితో అల్లాహ్‌వైపునకు పిలుచువానిగా, ప్రకాశవంతమైన జ్యోతిగాను చేసి పంపినాము. (అల్ అహ్‌జాబ్: 46,47)

يٰٓاَيُّهَا الرَّسُوْلُ بَلِّغْ مَآ اُنْزِلَ
اِلَيْكَ مِنْ رَّبِّكَ ؕ وَاِنْ لَّمْ تَفْعَلْ فَمَا
بَلَّغْتَ رِسَالَتَهٗ ؕ وَاللّٰهُ يَعْصِمُكَ مِنَ
النَّاسِ ؕ اِنَّ اللّٰهَ لَا يَهْدِي الْقَوْمَ
الْكٰفِرِيْنَ ۞ (المائدہ:68)

అనువాదం: ఓ ప్రవక్తా! నీవు నీ ప్రభువ తరుపు నుండి నీపై అవతరించబడిన దానిని తెలియజేయుము. నీవిట్లు చేయనిచో ఆయన సందేశాన్ని పూర్తిగా చేరవేయని వాడవు అవుతావు. మానవుల అపవిత్ర దాడుల నుండి అల్లాహ్ నిన్ను కాపాడును. నిశ్చయముగా అల్లాహ్ సత్య తిరస్కరులైన ప్రజలకు మార్గదర్శకత్వం చేయదు.

(అల్ మాఇదహ్: 68)

నేటి నుండి 1400 సంవత్సరాల క్రితం ప్రపంచం నలువైపులా అంధాకారం, అజ్ఞానం వ్యాపించి ఉన్నాయి. ఈ విషయమునే పవిత్ర ఖుర్‌ఆన్ ఈ విధముగా తెలియజేసింది. " జహరల్ ఫసాదు ఫిల్ బర్రి వల్ బహ్రి " అనగా గ్రంథ ప్రజలు, గ్రంథరహిత ప్రజలు ఇరువురు చెడిపోయారు. ముఖ్యముగా అరబ్ ద్వీపము సామాజికముగా, వ్యక్తిగతముగా మరియు ఆధ్యాత్మికముగా, నైతికముగా గాఢాంధాకారంలో మునిగిపోయినది. వారిలో మంచి, చెడు, పాపం, పుణ్యాంల తేడా లేనేలేదు. అంతేగాదు మొదటి రోజు నుండి ఏకేశ్వరోపాసనకు పెట్టింది పేరైనా ఖానా కాబాలోను రోజుకొక విగ్రహాన్ని ఆరాధించుంటకై 360 విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. తగాదలు, యుద్ధాలు, హత్యలు, దౌర్జన్యాలు మరియు అశ్లీలత, దుష్కార్యాలు, వ్యభిచారం, మద్యపానం నిత్యకృత్యాలు. కొన్ని తెగల సమూహమైన అరబ్ జాతి ఏ ప్రభుత్వ ఆధీనంలోను, చట్టపరిదిలోను పరిగణించబడేది కాదు.

ఆ అంధాకార యుగంలో ఒక హృదయం తమ జాతి దుష్కార్యములను, మార్గ భ్రష్టతను చూసి కలత చెందినది. ఒక ఆత్మ ఆకాశ కాంతికై అల్లాడిపోయింది. ఈ ఆందోళనలోనే ప్రశాంతతను వెతుక్కుంటూ ఒక 25, 30 సంవత్సరాల యువకుడు మక్కా నుండి మూడు మైళ్ళ దూరాన ఉన్న హీరా పర్వత శ్రేణులలోని ఒక గుహను తన తన దైవారాధనకై ఎంచుకొని పదిహేను సంవత్సరాలు నిర్విరామంగా అనేక రోజులు ఒంటరిగా అక్కడ గడుపుతూ రాత్రింబవళ్ళు అక్కడ దుఆలు చేస్తుండేవారు. వీరే మన ప్రియతమ నాయకులు, అధికారులు, మరియు మానవ మహోపకారి, విశ్వాసుల దయామయుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు.

అల్లాహ్ తఆలా తుదకు వారి (స) దుఆలను స్వీకరించి దైవదూత హజ్రత్ జిబ్రాయీల్‌కు తన దైవజ్ఞాన పవిత్ర సందేశాన్నిచ్చి వారి వద్దకు పంపినాడు. అల్లాహ్ పట్ల వారి (స)కి గల సత్యమైన ప్రేమను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒకచోట ఇలా వర్ణించారు.

వారు (స) ఆకాశం నుండి కాంతిని తెచ్చారు. వారు స్వయముగానే ఒక కాంతి. అనాగరికా జాతిలో జన్మించినా పేదవారు.

అంధాకారంలో మగ్గుచున్న ప్రజలను ఆకాశ కాంతిలో ప్రకాశింపజేయుటకు, వక్రగతిలో పడిఉన్న మానవజాతిని వెలుగులు జిమ్మే గోపురం ఎక్కించుటకై " బల్లిఘ్ మా ఉన్‌జిలా ఇలైక" అని ఆజ్ఞాపించబడింది. అనగా! ఓ ముహమ్మద్! సల్లల్లాహు అలైహి వసల్లం ఇకపై అవతరించే పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని ప్రజలకు వినిపించుము. వ్రాయించుము. మరియు కంఠస్తము చేయిస్తూ పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ప్రతి ఆదేశమును ఆచరించి చూపుము. " వ ఇన్‌ల్లమ్ తఫ్ అలూ వమా బల్లఘ్‌త రిసాలతహు" అనగా నీవట్లు చేయకపోయినచో ఆయన సందేశమును పూర్తిగా చేరవేయని వాడవు అవుతావు. ఇది సాధారణ భారం కాదు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక చోట ఇట్లు తెల్పుచున్నాడు. ఈ సంపూర్ణ ధర్మ శాసన భారాన్ని ఎత్తుకొమ్మని మేము ఆకాశాలను, భూమిని మరియు పర్వతాలను అడిగినాము. " ఫ అబైనా అయ్యాహ్ మిల్‌నహా వ అష్‌ఫఖ్నా మిన్‌హు ". కాని విచారము!. అవన్నియు తిరస్కరించాయి. కాని ఒక పరిపూర్ణ మానవుడు " వ హమలహల్ ఇన్‌సాన్ " ఈ న్యాస భారాన్ని ఎత్తుకున్నాడు. ఎందుకంటే వారు " ఝులూమన్" మరియు "ఝహూర " లక్షణాలను కల్గి ఉన్నారు. వారు అన్నింటికి వీడుకోలు పల్కి ఈ మార్గంలో ఎదురయ్యే అన్ని రకాల కష్టనష్టాలను ఎదుర్కొనుటకు సిద్ధమయ్యారు. మరియు ఈ కష్టాన్ని, ఆపదలను, అల్లాహ్ ప్రీతి కొరకు మర్చిపోయే గుణంను కల్గి ఉన్నారు.

కావున హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ వైపు ఆహ్వానించు ఈ కఠిన ప్రయాణాన్ని సఫా పర్వతంపై ఖురైష్ తెగలకు దైవ సందేశాన్ని చేరవేయటంతో ప్రారంభించి, అరఫాత్ మైదానంలో హజ్జతుల్ విదా చివరి ప్రసంగం చేయువరకు కొనసాగించిరి. మక్కాలో 13 సంవత్సరాలు, మదీనాలో 10 సంవత్సరాలు మొత్తం 23 సంవత్సారాల కాలం ఈ ప్రయాణాన్నే కొనసాగించిరి. ఓ అల్లాహ్ ప్రియుడా!, అల్లాహ్ వైపు ఆహ్వానించు కార్యాన్ని ఎంతో చక్కగా నిర్వహించారని ప్రతి దినము సాక్ష్యముగా నిలుచును.

ఇందుకు సంబంధించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర జీవితంలోని కొన్ని సంఘటనలను మీ

ముందు ప్రస్తావించెదను. వారి ప్రచారం అనగా అల్లాహ్ వైపు ఆహ్వానించు విధానం పవిత్ర ఖుర్ఆన్ ఆదేశం " ఉద్‌హు ఇలా సబీలి రబ్బిక బిల్ హిక్మతి వల్ మౌఇజతిల్ హసనతి "కి పూర్తి అనుకూలముగా, ఆచరణాత్మకముగా ఉండేది.

హజ్రత్ ఉమర్ బిన్ అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి: రసూలుల్లాహ్ (స) అవతరణ ప్రారంభ కాలంలో నేను మక్కా నగరంనకు వచ్చాను. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకా పూర్తి స్థాయిలో దైవదౌత్య ప్రకటన చేయలేదు. కాని నేను వారి (స) ను మీరు ఎవరు? అని అడిగాను. అందుకు వారు (స) నేను ప్రవక్తనని సమాధానం ఇచ్చారు. మరల నేను ప్రవక్త అనగా ఏమిటని ప్రశ్నించాను. అందుకు వారు (స) అల్లాహ్ పంపిన అవతారపురుషుడని సమాదానం ఇచ్చారు. మరల నేను మిమ్ము అల్లాహ్ తాలాయే పంపినాడా? అని ప్రశ్నించగా అవునని సమాధానం ఇచ్చిరి. మరల నేను మిమ్ము ఏ బోధనలతో పంపినాడని అడిగాను. అందుకు వారు (స) అల్లాహ్‌ను ఆరాధించాలి, విగ్రహాలను విడనాడాలి, సమీప బంధువు మిత్రుల హక్కులను చెల్లించాలి అని సమాధానం ఇచ్చారు. మరల నేను ఇది చాలా మంచి బోధన. మరి ఎంతమంది ఈ బోధనలను స్వీకరించారని అడిగాను. అందుకు హుజూర్ (స) ఒక స్వతంత్రుడు, ఒక బానిస (అనగా హజ్రత్ అబూబకర్ (రజి) మరియు హజ్రత్ జైద్ (రజి) ) స్వీకరించారని తెల్పినారు. మరల నేను ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను ఇక్కడే ఉండి మిమ్ములను అనుసరించినచో అని అడిగాను. అందుకు హుజూర్ (స) ఇలా సెలవిచ్చారు. నీవు నీ జాతి ప్రజల వద్దకు వెళ్ళి ఈ బోధనలపై నడుచుకో, నా వలన వార్త నీకు అందినప్పుడు వచ్చి నన్ను అనుసరించుము. " (బేహఖీ: సంపుటి 2, పుట 39)

ఇక్కడ తెల్పవలసిన విషయమేమనగా, ప్రారంభదశలో ప్రచారంలో క్రమ పద్ధతి కన్పిస్తుంది. ప్రాథమికముగా దైవ ఏకత్వం, ప్రవక్తృత్వంను మాత్రమునే అంగీకరింపజేశారు. మానవ సమాజపు హక్కులతో పాటు, బంధువు మిత్రువులతో దయతో వ్యవహరించాలని తెలుపడం జరిగింది. ఇలా దైవాజ్ఞలను క్రమ క్రమముగా అవతరిస్తుంటే వాటిని ఆచరించమని తెలుపడం జరిగింది.

ప్రవక్తృత్వ ప్రకటణ చేసిన మూడు సంవత్సరాల పిదప హుజూర్ (స)కు అల్లాహ్ తాలా " ఫసదా బిమా తుమరూ వ ఆరిజ్ అనిల్ ముష్రికీన్ " (హిజర్ : 95) అనగా నీకు ఆదేశించబడిన దానిని బహిరంగముగా ప్రకటించుము. మరియు అల్లాహ్‌కు భాగాస్వాములను చేయువారి నుండి విముఖుడవగుము. అని ఆజ్ఞాపించడం జరిగింది. అంతేగాకా ఈ బహిరంగ ప్రచారాన్ని ముందుగా తమ బంధువుల నుండే ప్రారంభించమని కూడ తెలుపడమైనది. " వ అన్‌జిర్ అషీరతకల్ అక్రబీన్" (షోఅర: 215) అనగా నీ సమీప బంధువులను హెచ్చరించుము.

ఇందుకై హుజూర్ (స) ఒక ఆలోచనను అనుచరిస్తూ ఉదయానే సఫా పర్వతం పైకి ఎక్కి పేరు పేరున ఖురైష్ తెగలను ఓ అబ్దుల్ ముతల్లిబ్ వారాసులారా! ఓ అబ్దుల్ మునాఫ్ వారసులారా!, ఓ ఖసీ వారసులారా! అని మొదలగు వారిని పిలువడమైనది. (ఏదైన ఆపదలో చిక్కుకున్నప్పుడు ప్రజల సహాయం కొరకు ఇలా ఏదేనా ఎత్తైన ప్రదేశంలో నిలబడి పిలువడం అరబ్ సాంప్రదాయముగా ఉండేది. ) ఇలా వారి (స) పిలుపులు విన్నా పలు తెగల వారు సఫా పర్వతం వద్ద ఏకమైనారు. అప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఉద్దేశించి ఇలా అన్నారు. "నేను ఒక హెచ్చరించువాడను. నేను మీరు ఉన్న స్థితి ఎలా ఉన్నదనగా, దాడి చేయుటకు సిద్దముగా ఉన్న ఒక శత్రువును చూసిన ఒక వ్యక్తి తన వంశస్థులను కాపాడుకోవాలనుకున్నాడు, కాని వాని మాట ఆలకించెదరో లేదో అనే అనుమానంను కల్గి ఉన్నాడు. ఇందుకై అతడు బిగ్గరగా అరుస్తూ సహాయానికై అందరిని పిలుస్తున్నాడు." అనంతరం మరల ఇలా అన్నారు.

"ఈ పర్వతం వెనుక ఒక సైన్యం మీపై దాడి చేయుటకు సిద్దముగా ఉన్నదని నేను మీతో తెల్పినచో మీరందరు నా మాటను నమ్ముదురా?. అక్కడ ఏకమైన వారందరు ముక్త కంఠంతో నమ్ముతామని సమాధాన మిచ్చిరి. ఎందుకనగా మేము నిన్ను ఏనాడు అబద్ధం పలుకడంను చూడలేదు. మేము నిన్ను ఎల్లప్పుడు సత్యమూర్తిగానే చూసినామని తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం " నేను మిమ్ములను అల్లాహ్ వైపు ఆహ్వానిస్తున్నాను మరియు అతని శిక్ష నుండి హెచ్చరిస్తున్నాను" అని తెల్పినారు.

ఈ సందేశమును వినగానే అబూలహబ్ " తబ్బన్‌లక ఆ లిహాజ జమఅత్‌నా" ఓ ముహమ్మద్! నీవు నాశనం అవుదువు గాకా! ( అల్లాహ్ క్షమించుగాకా) ఇందుకేనా నీవు మమ్ములను ఇక్కడ ఏకముచేసినావు." అని వెళ్లిపోయిరి. అలా అందరు వెళ్లిపోయారు.

(బుఖారి కితాబుల్ తఫ్సీర్ సూరహ్ షోఅర బాబ్-258)

తాను ఎంచుకున్న మొదటి విధానం సఫలీకృతం కాకపోవడం వలన మరల హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమీప బంధువులకు ప్రచారం చేయడం కోసం ఒక విందును ఏర్పాటు చేసి, బంధువులందరికి ఆ సందర్భములో సందేశాన్ని అందించాలని భావించారు. అందుకై ప్రవక్త (స) ఆదేశాను సారం హజ్రత్ అలి (ర) మేక మాంసంను మరియు రొట్టేలను సిద్దం చేయించి అబ్దుల్ ముతల్లిబ్ వంశమునకు చెందిన 40 మందిని విందుకు ఆహ్వానించినారు. వీరిలో ప్రవక్త (స) పిన తండ్రులు అబూతాలిబ్, హంజా, అబ్బాస్ మరియు అబూలహబ్ మొదలగు వారున్నారు. వారందరు భోజనం ముగించిన తరువాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సందేశాన్ని అందించాలని చూశారు. కాని అబూలహబ్ నీకెవరో మంత్రాలు చేసినారని గోడవ చేయడం ప్రారంభించాడు. ఇలా అందరు వెళ్లిపోయారు. ఈ అవకాశం కూడ వృధా కావడంతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీని మరొక విందు ఏర్పాటు చేయమని ఆదేశించిరి. ఇలా మరొక విందును ఏర్పాటు చేసి తమ సమీప బంధువులందరిని ఆహ్వానించి, హుజూర్ (స) వారినుద్దేశించి ఇలా ఉపదేశించిరి: ఓ అబ్దుల్ ముతల్లిబ్ వారసులారా! అల్లాహ్‌పై ప్రమాణం చేసి తెల్పునదేమనగా, తమ జాతి కొరకు ఏ అరబ్ యువకుడు తీసుకొని రాని ఒక గొప్పదైన, మహాద్భుతమైన సందేశమును మీ వద్దకు తీసుకవచ్చాను. ఇహపరలోకాల మేలును నేను మీ వద్దకు తీసుకవచ్చాను. మిమ్ము అల్లాహ్ వైపు ఆహ్వానించమని నన్ను నా ప్రభువు ఆజ్ఞాపించినాడు. ఈ విషయంలో మీలో ఎవరు నాకు సహాయంగా నిలుచెదరు? అని ప్రశ్నించగా అందరు నిశ్శబ్దముగా ఉండిపోయారు. కాని ఒక నవయువకుడుగా ఉన్నా హజ్రత్ అలి (రజి) ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను మీకు సహాయకునిగా ఉంటానని " సమాధానం ఇచ్చాడు. అక్కడున్న వారంత నవ్వుకొని వెళ్లిపోయారు.

(తఫ్సీర్ తిబ్రీ, సూరహ్ షోఅర సూక్తి వ అన్‌జిర్ అషీరతికల్

అఖ్రబీన్ సంపుటి 9, పుట 481, ముద్రణ బేహ్రూత్)

ఇప్పటి వరకు కేవలం వ్యక్తిగతంగా మరియు సమీప బంధువుల వరకే సత్యసందేశాన్ని అందించే ప్రయత్నం జరుగుచున్నది. కాని ఏదైనా ఒక స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నచో నూతన ముస్లింలు సమావేశమయ్యే అవకాశం కనిపిస్తున్నది. తద్వారా ఒకరి పరిస్థితులు మరొకరు తెలుసుకునే అవకాశం లభిస్తుంది. కావున 11వ వ్యక్తిగా ఇస్లాంను స్వీకరించిన అర్కమ్ బిన్ అర్కమ్ గారు సఫా పర్వత శ్రేణిలో గల తన ఇంటికి ఇందుకై అప్పగించిరి. ఈ గృహమే ముసల్మానుల మొదటి ప్రచార కేంద్రముగా నిలిచింది. హజ్రత్ ఉమర్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ గృహము నందే హతమార్చాలనే ఉద్దేశముతో తన ఇంటి నుండి బయలుదేరగా, మార్గ మధ్యలో తన చెల్లెలు మరియు బావ ఇద్దరు ఇస్లాం స్వీకరించిన విషయంను తెలుసుకోని వారి వద్దకు వెళ్ళగాఅక్కడ తహా అధ్యాయపు కొన్ని సూక్తులను ఆలకించగానే వారి హృదయం కరిగిపోయి అక్కడి నుండి బయలుదేరి అర్కమ్ బిన్ అర్కమ్ ఇంటికి చేరుకొని ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన హస్తముపై ఇస్లాంను స్వీకరించినారు. హజ్రత్ ఉమర్ (రజి) వంటి ధైర్యశాలి, ప్రభావవంతుడు ఇస్లాంను స్వీకరించిన ఆనందములో ముసల్మానలందరు ఏకేశ్వరోపాసన సూక్తులను పఠించారు. ఆ తరువాత బహిరంగ ప్రచార కార్యక్రమానికి తెర లేపారు.

(సీరతున్నబువ్వత్, ఇబ్నే హష్షామ్, సంపుటి 1, పుట 343)

ఇలా బహిరంగ ప్రచారం చేయడం వలన ఒక్కొక్కరుగా స్వతంత్రులు, బానిసలు ఇస్లాంను స్వీకరిస్తూ ఒక సంఘముగా ఏర్పడుచుండగా, మక్కాలో గల ఖురైష్‌లకు తమ నాయకత్వం ప్రమాదంలో పడిందని తలపించింది. అందుకే ఒకరోజు అబూజహల్ ఖురైష్ నాయకుల సమావేశంలో ముహమ్మద్ (స) హద్దులు మీరుతున్నారని ఆందోళన చెందాడు. ఇలా వారందరు ముహమ్మద్ (స)ను మరియు వారి అనుచరులందరిని వ్యతిరేకించసాగారు. ఆ వ్యతిరేకత కేవలం మాటలతోనే గాకుండా దౌర్జన్యంతో, హింసతో ప్రారంభించారు. బానిసలను వారి యజమానులను అత్యంత దారుణంగా హింసించినచో స్వతంత్రులు మరియు జాతిలో గౌరవనీయులు కూడ హింసకు భయభ్రాంతు లగుదురని భావించిరి. ముహమ్మద్ ప్రవక్త '(స) గతం నుండే వారి వ్యతిరేకతలను ఎదుర్కోనుచుండిరి. ఒకసారి హుజూర్ (స) కాబా గృహములో నమాజ్ సల్పుచు, సిజ్దాలో ఉండగా ఒంటే అశుద్ధ ప్రేగులను వారి వీపుపై పెట్టి నవ్వుకోసాగిరి. మరోసారి నమాజ్‌లో ఉండగానే దుప్పటితో వారి (స) గొంతు నులిమి హత్య చేయుటకు ప్రయత్నించిరి. మరోసారి భోజనంలో విషం పెట్టి వారి (స) ను హతమార్చుటకు ప్రయత్నించిరి. వారు (స) వీధులలో నడుస్తుండగా చెత్తా, చెదారం వేసి దూషించసాగిరి. మనస్సుకు బాధకల్గించు చర్యలు నిత్యకృత్యాలు. ఇలా ప్రవక్త (స) పదమూడు సంవత్సరాల మక్కా జీవితంలో మక్కా అవిశ్వాసుల వ్యతిరేకతలు, దౌర్జన్యాలు మరియు దారుణాలు, హింసల గాథలు చాలానే అనుభవించారు. వాటినన్నింటిని వినిపించుటకు ఇక్కడ సమయం లేదు.

కాని ఈ మక్కా జీవితంలో వారి (స) పిన తండ్రి అబూతాలిబ్ హుజూర్ (స) సందేశమును స్వీకరించకున్నను తన సోదరుని కుమారుడైనందున మరియు వారిలో గల మంచితనం, పవిత్రత మరియు అల్లాహ్ వైపు ఆహ్వానించు విషయంలో దృఢ సంకల్పం ఉన్నందున అందుకు ప్రభావితులై వారికి వెన్నుదన్నుగా ఉండేవారని తెల్పుట తప్పనిసరి యగును. ఫలితముగా మక్కాలో ఉన్న ఖురైషీలు ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ఏవైనా కఠినచర్యలు తీసుకోవాలనుకున్నా భయపడేవారు. అందుకే ఒకసారి ఖురైషీ నాయక బృందం ముహమ్మద్ (స) కు ఆశ్రయం కల్పించవద్దని అబూతాలిబ్‌ను కఠినముగా హెచ్చరించుటకు వారి వద్దకు వచ్చి “ ముహమ్మద్ (స) మమ్ములను అపరిశుభ్రులని, అపవిత్రులమని, దుష్కార్యములు చేయువారని, దుర్మార్గులని షైతాన్ సంతానమని దూషిస్తున్నాడు. అంతేగాకా మా దేవతలను నరకపు ఇంధనములుగా, మా పెద్దలను తెలివి లేని వారని ప్రచారం చేస్తున్నాడు. అందుకే మేము ఓపిక పట్టలేకపోవుచున్నాము. కావున నీవు వారి పక్షాన నిలబడకుము, విషయము హద్దులు మీరుతున్నందున మేము ఇక భరించలేమని తెల్పిరి.

అప్పుడు అబూతాలిబ్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పిలిపించి ఇలా అన్నారు. క్షనా సోదరుడి కుమారా! నీ దుర్భాషలతో ఇప్పుడు జాతివారు ఆగ్రహంతో నిన్ను, నన్ను అంతం చేయవచ్చును. నీవున వారి వివేకులను తెలివి తక్కువవారిగా, వారి పెద్దలను దుష్కార్యములు చేయువారిగా, వారి దేవతలను నరకపు ఇంధనము మరియు నరకమే వాటి శాశ్వత నివాసం అని ప్రచారం చేస్తున్నావు. వారందరిని అపవిత్రులని, షైతాన్ వారసులని మరియు అపరిశుద్ధులని పేర్కొనుచున్నావు. నేను నీ శ్రేయస్సు కోరి చెబుతున్నాను. నీ నోటిని అదుపులో పెట్టుకొనుము. దుర్భాషలాడుటను వీడుము. లేదంటే నాకు జాతిని ఎదుర్కొనే శక్తి లేదని సలహానిచ్చెను. అందుకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానం ఇచ్చిరి. ఓ పినతండ్రి! ఇవి దుర్భాషణలు కావు. ఇవి సత్యాలు. వాస్తవ విషయాలు. ఈ పని కొరకే నేను పంపడబడ్డాను. ఈ కార్యము కొరకు ప్రాణం త్యాగం చేయవలసి వచ్చినను ఆ మరణాన్ని సంతోషముగా స్వీకరించెదను. నా జీవితాన్ని దీనికే అంకితము చేస్తాను. నేను మృత్యుభయంతో సత్యను ప్రచారం చేయకుండా ఉండలేను. ఓ పినతండ్రి! ఒకవేళ నీవు బలహీనుడవని, ఇబ్బందులు పడలేవని భావించినచో నీవు నాకు అభయమును ఇవ్వకుము. అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను. నాకు నీ అవసరం లేదు. దైవాదేశములే నాకు నా ప్రాణం కన్న ప్రియమైనవి. నేను దైవాదేశములను అందించకుండా ఉండలేను. అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను. ఒకవేళ నేను ఈ మార్గములో మరణిస్తే మళ్ళీ బ్రతికి ఈ మార్గములోనే మరణించాలని కోరుకుంటాను. ఇది భయపడవలసిన విషయం కాదు. ఈ మార్గంలో ఎదురయ్యే ఆపదలను ఎదుర్కొనుటలోనే నాకు సంతృప్తి గలదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రసంగం చేయుచుండగా వారి ముఖంపై సత్యపు వెలుగులు కనిపించసాగాయి. వారు (స) తమ ప్రసంగాన్ని ముగించగానే అబూతాలిబ్ కళ్ళు చెమ్మగిల్లి ఇలా అన్నాడు. నీ ఈ ఉన్నత స్థాయిని నేను గుర్తించలేకపోయాను. నీవు చాలా ప్రత్యేకత గలవాడవు, విశిష్టతలు గలవాడవు. వెళ్ళు నీ పనిలోనే నిమగ్నమవ్వు, నేను బ్రతికి ఉన్నంత వరకు మరియు నాలో శక్తి ఉన్నంత వరకు నీకు సహకరిస్తాను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం “ ఇజాలే అవ్‌హామ్ పుస్తకము మొదటి భాగంలో పుట 10,11లలో” ఈ సంభాషణలను ఈ విధముగా పొందుపర్చిరి. పాద పీఠికలో ఇలా పేర్కొన్నారు. “అబూతాలిబ్ యొక్క ఈ గాథ పూర్వ గ్రంథాలలో పేర్కొనబడినప్పటికి,

అల్లాహ్ తాలా ఆ గాదను తన దివ్యవాణి ద్వారా నాకు తెల్పినాడు. నేను సంపూర్ణ అర్థాన్ని ఇచ్చుటకే కొన్ని పదాలను మాత్రమే చేర్చాను. "సుబ్‌హానల్లాహి వబిహందిహీ సుబ్‌హానల్లాహిల్ అజీమ్ అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలే ముహమ్మదిన్."

ఖురైష్ నాయకుల ఈ ప్రయత్నం విఫలం కావడంతో ప్రవక్త (స) మరియు వారి అనుచరులను మక్కా అవిశ్వాసులు హింసించడం చూసి కొందరు నిస్సహాయ సహబాలు (అనుచరులు) ఎబిసినియాకు వలస వెళ్ళాలని ప్రవక్త (స) సూచించిరి. స్వయముగా వారు (స) ఆయా హింసలను భరించినారు. మక్కా అవిశ్వాసులు హజ్రత్ హంజా మరియు హజ్రత్ ఉమర్ వంటి గొప్ప గొప్ప వ్యక్తులు ఇస్లాంను స్వీకరించడాన్ని గమనించి, ఇస్లాం ప్రగతి చెందుతూనే ఉన్నదని భావించి ఖురైష్ నాయకులు ఏకాభిప్రాయంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మరియు బనూ హాషిమ్ మరియు బనూ ముతల్లిబ్ సభ్యులందరితో అన్ని రకాల సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ విధముగా సంపూర్ణ సమాజిక బహిష్కరణకు పూనికొని ఒక ఒప్పంద పత్రం వ్రాయించిసమస్త నాయకుల సంతకాలతో కాబా గోడకు అంటించారు. ఫలితముగా ఖురైష్‌ల రెండు ప్రఖ్యాత తెగలు బనూ హాషిమ్ మరియు బనూ ముతల్లిబ్‌లు షోఅబ్ అబూతాలిబ్ అనే ఒక పర్వత లోయలో జీవనం కొనసాగించసాగిరి. అలా మూడు సంవత్సరాలు సామాజిక బహిష్కరణకు గురిఅయ్యి అనేక కష్టాలను భరించారు. తుదకు 10 నబ్వీలో ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక స్వప్నము ద్వారా ఆ ఒప్పంద పత్రంలో కేవలం దైవం పేరు తప్ప మిగితా అంశాలన్ని ంటిని చెదలు నాశానం చేసిందని తెలిపినారు. ఇది చూసి కొందరు ఉత్తముల సూచనలతో ఈ సామాజిక బహిష్కరణను ముగించినారు.

(సీరతున్నబువ్వత్ ఇబ్నే హష్షామ్ సంపుటి 1, పుట 350)

మూడు సంవత్సరాల బహిష్కరణను, ఇబ్బందులను ఎదుర్కొన్న తరువాత నబ్వీ 11 సంవత్సరములో ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన తండ్రి అబూతాలిబ్ మరియు ప్రవక్త (స) గారి శ్రీమతి హజ్రత్ ఖదీజా (రజి) ఒకరి తరువాత మరొకరు పరలోకమునకు చేరుకున్నారు. అబూతాలిబ్ మరణం తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇబ్బందులు అధికమయ్యాయి. కాని వారు ఈ కష్టాలను, ఇబ్బందులను పట్టించుకోలేదు. కేవలం అల్లాహ్ వైపు ఆహ్వానించు కార్యమును గురించే ఆలోచించేవారు. వారి సందేశమును వినుటకు ఎవరు ముందుకు రావడం లేకుండెను. అందుకని ప్రవక్త (స) ఒక విధానంను ఎంచుకొనిరి. మక్కా పరిసర ప్రాంతాలలోని అకాజ్, జుల్‌మిజాజ్ మరియు ముజన్నహ్ ప్రాంతాలలో జాతరలు జరుగేవి. కావున వారు ఆయా జాతర్లకు వెళ్లి అల్లాహ్ సందేశాన్ని అందించేవారు.

రబీఅ బిన్ ఇబాద్ ఇట్లు తెల్పిరి: నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను జుల్ మిజాజ్ జాతరలో చూశాను. వారు (స) ప్రజలను అల్లాహ్ వైపు ఆహ్వానించుచుండిరి. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదని అంగీకరించినచో మోక్షాన్ని పొందుతారని తెల్పుచుండిరి. అంతేగాకుండా అల్లాహ్‌నే ఆరాధించాలని, ఆయనకు మరెవరిని కూడ భాగస్వాములను చేయకూడదని, నేను మీవైపు అల్లాహ్ ప్రవక్తనని అల్లాహ్ అజ్ఞాపిస్తున్నాడని ప్రచారం చేయుచుండిరి. ఒకవైపు ప్రవక్త (స) ప్రజలకు దైవ సందేశమును అందిస్తుండగా మరోవైపు అబూజహల్ , అబూలహబ్‌లు హుజూర్ (స) ను దూషిస్తూ, నిందిస్తూ, ప్రజలను త్రప్పుద్రోవ పట్టిస్తూ, ఇదంత అబద్ధమని, మీరు ఇతని మాటలు నమ్మకూడదని, ఇతడు మిమ్ములను మీ ధర్మం నుండి దూరం చేస్తాడని తప్పుడు ప్రచారం చేయసాగిరి.

ప్రియమైన పాఠకులారా! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌వైపు ఆహ్వానించు ప్రస్థానంలో తాయిఫ్ ప్రయాణ ఘటనను విస్మరించలేము. మక్కా నుండి 40 మైళ్ళ దూరానగల తాయిఫ్ నగరానికి తమ స్వాతంత్ర బానిసను వెంటబెట్టుకొని దైవ సందేశమును అందించుటకు వెళ్ళినారు. అక్కడ ఇతర నాయకులే గాకానఖీఫ్ తెగకు చెందిన ముగ్గురు నాయకులు కూడ ఉన్నారు. వారితో ప్రవక్త (స) గారికి దగ్గరి బంధుత్వం కూడ ఉంది. ప్రవక్త (స) వారిని ఇస్లాంలోకి ఆహ్వానించిరి. మక్కాలోని ఖురైష్‌ల వ్యతిరేకతను తెల్పి వారిని సహాయము కోరిరి. ఈ సందేశమును విన్న తరువాత ఆ ముగ్గురు నాయకులలో ఒకడు "ఒకవేళ అల్లాహ్ నిన్ను సందేశహరునిగా చేసి పంపినచో అతడు కాబా ముసుగును తొలిగిస్తున్నట్లే" అని పలుకగా, రెండవ వాడు "అల్లాహ్ తన సందేశహరుని పంపుటకు నీవు తప్ప మరొకరు దొరకలేదా?" అని హేళనచేయగా, మూడవవాడు "దైవప్రమాణంగా తెల్పుచున్నాను. నేను నీతో మాట్లాడుటకు కూడ ఇష్టపడుటలేదు" అని తిరస్కరించిరి.

(ఇబ్నే హష్షామ్: సంపుటి 1, పుట 419)

అంతటితో ఆగకుండా ఆ ముగ్గురు నాయకులు ప్రవక్త గారితో నీవు వెంటనే ఈ నగరంను విడిచి వెళ్లిపోమ్ము అని హెచ్చరిస్తూ, కొంతమంది బానిసల్ని మరియు పోకిరి యువకుల్ని తమరి (స) వెంట పంపినారు. వారు దుర్భాషలాడుతూ, నిందిస్తూ ఒక పెద్ద జన సమూహాన్నిఏకం చేసి వారు (స) దారికి ఇరువైపుల నిలబడి వారు (స) పై రాళ్ళ వర్షం కురిపించినారు. రసూలుల్లాహ్ (స) ను రాళ్ళ దాడితో రక్షించుటకు హజ్రత్ జైద్ వారి (స) ముందు రక్షణ కవచంగా నిలబడ్డారు. కాని వారొక్కరే ఎలా కాపాడగలరు?. రసూలుల్లాహ్ (స) మడమలు రక్తసిక్తమై బూట్లు కూడా రక్తంతో నిండిపోయాయి. మరియు హజ్రత్ జైద్ (రజి) కూడా తీవ్రంగా గాయపడ్డారు. వారు (స) మక్కా నాయకులు ఉత్‌బా, షోఅయిబాల ద్రాక్ష తోటలో ఆశ్రయం పొందే వరకు ఆ సమూహము వెనుదిరిగి వెళ్ళలేదు.

మన నాయకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై తాయిఫ్ రోజు చాలా కఠినమైన దినముగా గడిచెను. హజ్రత్ ఆయిషా (రజి) ఒకమారు ప్రవక్త (స) ను ఇలా ప్రశ్నించిరి. మీపై ఒహద్ దినము కన్న కఠినమైన దినము ఏదైనా ఉందా?. (ఒహద్ యుద్ధములో హుజూర్ (స) శుభప్రదమైన దంతములు విరిగిపోయాయి, ముఖానికి కూడ గాయాలైనవి) అందుకు హుజూర్ (స) ఇలా తెల్పిరి: "ఆయిషా! మీ జాతిలో నేను చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాను గాని తాయిఫ్ ప్రయాణంలో అన్నింటి కంటే తీవ్ర కష్టాన్ని ఎదుర్కొన్నాను. అప్పుడు నేను తీవ్ర దు:ఖముతో తల దించుకొని వెళ్ళుతుండే వాడిని, ఒక మేఘం నాకు నీడ నిస్తుండటాన్ని చూసినాను. అప్పుడు పర్వతాల దైవదూత నన్ను పిలిచి నాకు సలామ్ చేసి ఇలా వేడుకొనెను. నేను పర్వతాల దేవదూతను, మీ ప్రభువు నన్ను మీ ఆజ్ఞా శిరసా వహించమని మీ దగ్గరకు పంపినాడు. ఓ ముహమ్మద్! (స) మీకేం కావాలి. నేను ఈ రెండు పర్వతాలను వారిపై పడవేయనా?. దయామయ ప్రవక్త (స) ఇలా సమాధానం ఇచ్చిరి. వద్దు వద్దు అలా చేయకుము. అల్లాహ్ తాలా వీరిలో నుండే అల్లాహ్‌ను ఆరాధించువారిని మరియు అతనికి మరెవ్వరిని సాటి కల్పించని ప్రజలకు పుట్టించునని నేను ఆశిస్తున్నాను."

(బుఖారి షరీఫ్, బదుల్ ఖల్క్, బాబ్ -7)

గౌరవనీయులైనా పాఠకులారా! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌వైపు ఆహ్వానించు ఉత్సాహం, మక్కా అవిశ్వాసులు విశ్వసించడం లేదనే విచారం మరియు కలతల స్థితి రహస్యజ్ఞాని అయినా అల్లాహ్‌కు కాకుండా మరెవరికి తెలియును. అందుకే అల్లాహ్ తాలా వారి హృదయస్థితిని ఈ విధముగా తెల్పినాడు. ల అల్లక బాఖిఉన్నఫ్‌సక అల్లా యకూన్ ముమినీన్ (షోఅర :4) అనగా ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహివసల్లం) వారు విశ్వసించడం లేదనే బాధతో నీవు నీ ప్రాణమును నాశనం చేసుకుంటావా?.

ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌వైపు ఆహ్వానించుటకు తాయిఫ్ వెళ్లి వారు (స) అక్కడి దౌర్జన్యములను, బాధలను భరిస్తూ, వీరి వారసులైనా విశ్వసించెదరని ఆశించినట్లే దాని ఫలితాలు ఆ సంఘటన చోటు చేసుకున్న 12 సంవత్సరాలకు ఫలాలను అందించాయి. హిజ్రి9వ సంవత్సరములో తబూక్ యుద్ధం నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చాక తాయిఫ్ నాయకులలో ఒకరు తాయిఫ్‌కు ప్రతినిధ్యం వహిస్తూ ఇస్లాంను స్వీకరించినారు.

"ఫస్‌దఅ బిమా తుఅమర్ " అనే ఆదేశం అవతరించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా జీవితంలోని 10 సంవత్సరాలు ప్రతిరోజు అల్లాహ్‌వైపు ఆహ్వానించుటలోనే గడిపినారు. అయినా కూడ మక్కా పుణ్యభూమిలో కొందరు స్వతంత్రులు, మరికొందరు బానిసలు హుజూర్ (స) నకు అనుచరులుగా లభించిరి. ఖురైష్ నాయకులు ఈ దైవ సందేశమును తిరస్కరించుటయే గాకుండా ముహమ్మద్ ప్రవక్త (స) కొంది మంది అనుచరుల జీవనాన్ని దుర్భరం చేసినారు. అయినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌వైపు ఆహ్వానించు కార్యమును ఏ రూపంలోను విడిచి పెట్టలేదని గమనించి తెగలన్ని ఏకాభిప్రాయమును కల్గి ప్రతి తెగలో నుండి ఒక్కొక్కరు ఏకమై ప్రవక్త (స) ఇంటిని చుట్టుముట్టి వారు (స) బయటికి రాగానే చంపివేయాలని నిర్ణయించుకొనిరి. కాని మరోవైపు అల్లాహ్ తఅలా మదీనాగా ప్రఖ్యాతి గాంచిన యస్రబ్ లో కొందరు విశ్వనీయ ప్రియులను ఏర్పాటు చేసెను. వీరు మొదటి మరియు రెండవ ఉ ఖ్బాలలో బైఅత్ చేసి ఇస్లాంను స్వీకరించారు. శత్రువుల కుట్రలను తెలుసుకున్న అల్లాహ్ తాలా హుజూర్ (స) వెంటనే మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళాలని ఆజ్ఞాపించాడు. ఆ విధముగా అల్లాహ్ తాలా ప్రత్యేక రక్షణ మరియు అభయముతో వారు (స) మరియు తన సహచరుడు హజ్రత్ అబూబకర్‌తో చుట్టుముట్టిన శత్రువుల ముందు నుండే మక్కా నుండి బయలుదేరి సూర్ అనే ఒక గహలో మూడు రోజులు గడిపిన పిదప మదీనాకు వలస వెళ్లినారు. ఆ తరువాత మక్కా విశ్వసనీయ అనుచరులు కూడ మదీనా చేరుకున్నారు. అలా వలస వచ్చినవారిని ముహాజిర్‌లు (వలస వచ్చినవారు) అని, అక్కడి స్థానిక ముస్లింలను అన్సార్ (సహాయ మందించినవారని) అని నామకరణం చేయబడింది. ఈ విధముగా అక్కడ ఒక నూతన సంఘమేర్పడింది. ఫలితముగా అల్లాహ్ తాలా వైపు ఆహ్వానించు కార్యమునకు ఒక నూతన శకం ప్రారంభమైనది. అయా చుట్టు ప్రక్కల ఉన్న యూదులకు, క్రైస్తవులకు, ధనికులకు, పేదవారికి ప్రచారం చేసినారు. అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప గొప్ప రాజ్యాల చక్రవర్తులకు కూడ అల్లాహ్‌వైపు ఆహ్వానించుచూ ప్రచార ఉత్తరాలను వ్రాసి తమ విశిష్టదూతల ద్వారా వాటిని చేరవేయు ఏర్పాట్లు చేసినారు. ఇందులో భాగంగానే ఇరాన్ చక్రవర్తి కిస్రాకు, రోమ్ చక్రవర్తి ఖైసర్‌కు ఎబిసినియా చక్రవర్తి నజ్జాషీకి మరియు మిసర్ (ఈజిప్ట్), ఘిస్సాన్, యమామ, అమ్మాన్ బెహరీన్ రాజులకు, ప్రభువలకు కూడ ప్రచార ఉత్తరములను పంపినారు. కొందరు అదృష్టవంతులైన చక్రవర్తులు హుజూర్ (స) గారి లేఖలను కళ్ళకు అద్దుకొని గౌరవించినారు. అలాంటి వారిపై అల్లాహ్ తాలా కూడ తన దయను కురిపించాడు. మరికొందరు రాజులు ఆ లేఖలను అగౌరపరుస్తూ, పరిహసిస్తూఆ లేఖలను చింపివేయగా అల్లాహ్ కూడ వారి రాజ్యాలను నాశనం చేశాడు.

అల్లాహ్ ఆజ్ఞతో ఆత్మరక్షణకోసం ప్రారంభమైన బదర్ యుద్ధములోనూ అల్లాహ్‌వైపు ఆహ్వానించు కార్య ప్రాధాన్యతే మనకు కనిపిస్తుంది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ యుద్ధంలో ఇస్లాం పతాకాన్ని హజ్రత్ అలి (ర) కు ఇచ్చి నేరుగా వెళ్లి మైదానములో దిగుము. అన్నింటి కన్న ముందు వారిని ఇస్లాంవైపు ఆహ్వానించుము. వారిపై అల్లాహ్ తాలా హక్కులను తెలియజేయుమని బోధించినారు. మరల ఇలా తెల్పినారు. అల్లాహ్ సాక్షిగా తెల్పునదేమనగా, నీ ప్రచారంతో ఒక్క వ్యక్తి అయినా ఋజుమార్గం పొందినచో అది నీకు ఎర్రని ఒంటెకన్న చాలా మేలైనది.

గౌరవనీయ పాఠకులారా! జీవితాంతం అల్లాహ్‌వైపు ఆహ్వానించు విధిని నిర్వహించి హజ్జతుల్ విదాగా ప్రఖ్యాతి గాంచిన చివరి హజ్ సందర్భములో వేల ముసల్మానుల ముందు " అల్లాహుమ్మ హల్ బల్లఘ్‌త " నేను అల్లాహ్ సందేశమును చేరవేసినాని అల్లాహ్‌కై సాక్షమివ్వండి. అని సూచించినప్పుడు ముక్త కంఠముతో అందరు " అల్లాహుమ్మ నఅమ్" ఓ అల్లాహ్ ప్రవక్త మీరు మీ హక్కును నెరవేర్చినారని మేము సాక్ష్యమిస్తున్నాము అని సమాధానమిచ్చారు. అందుకు హుజూర్ (స) అల్లాహుమ్మ అష్‌హద్ " అనగా ఓ అల్లాహ్ నీవు సాక్షిగా ఉన్నావు. అని సాక్షమిచ్చిరి.

(బుఖారి కితాబుల్ హజ్ 131)

హజ్రత్ మసీహ్ మౌవూద్ మహ్దీ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి:

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్య ప్రకటణకు ఒక గొప్ప నిదర్శనం. ప్రపంచములో అంతరించిపోయినా సత్యాన్ని మరల వారే తీసుకవచ్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వంనకు నిదర్శనమేమనగా ప్రపంచం అత్యంత గాఢాంధకారములో కొట్టుమిట్టాడుచు ఒక గొప్ప సంస్కర్తను సహజముగా ఆశిస్తున్న కాలంలో వారు అవతరించారు. లక్షల మంది ప్రజలు బహుదైవారధనను, విగ్రహారాధనను విడిచిపెట్టి దైవ ఏకత్వంను మరియు ఋజుమార్గమును అవలంభించిన తరువాతయే వారు మరణించారు. ఈ సంపూర్ణ సంస్కరణ వాస్తవానికి కేవలం వారితోనే పూర్తి కావలసి ఉండెను. అనాగరిక, జంతుస్వభావం కల్గిన ఒక జాతికి వారు మానవ విలువలను నేర్పినారు. మానవులను విజ్ఞానవంతులుగా మార్చినారు, విజ్ఞానవంతులను దైవాంశ సంభోదితులుగా మార్చినారు. అంతేగాకా ఆధ్యాత్మిక స్ఫూర్తిని వారిలో నింపినారు. వారికి నిజమైన దైవంతో అనుబంధమును ఏర్పర్చగా వారు దైవ మార్గములో మేకల వలే వధించబడ్డారు. చీమల వలే కాళ్ళ క్రింద నలుపబడ్డారు అయినా కూడా వారు విశ్వాసాన్ని వదిలివేయకుండా అన్నిరకాల ఆపదలలో ముందడుగు వేశారు. అందుకే ఆధ్యాత్మికతను స్థాపించడంలో మా ప్రవక్తయే రెండవ ఆదమ్. వాస్తవానికి వీరే అసలైన ఆదమ్. వీరి ద్వారానే మానవ విశిష్టతలన్ని పరిపూర్ణమైనాయి. శక్తులన్ని తమ

పనులలో నిమగ్నమైనాయి. మానవ నైజంలోని ఏ భాగం కూడ అసంపూర్తిగా మిగలలేదు. వారిపై ప్రవక్తృత్వ కాలం ముగిసిపోవటమే గాకుండా ప్రవక్తృత్వపు సమస్త విశిష్టతలన్ని కూడ వారిపైనే ముగిసిపోయాయి.

(లెక్చర్ సియాల్ కోట్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 206-207)

గౌరవ పాఠకులారా!ముహమ్మద్ ప్రవక్త కేవలం అరబ్ దేశానికే ప్రవక్తగా పంపబడలేదు. సర్వమానవాళి కోసం అవతరించబడ్డారు. అందుకే పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా వారిని గుర్చి ఈ విధముగా ప్రకటించారు. " ఖుల్ యా అయ్యుహన్నాసు ఇన్నీ రసూలుల్లాహి ఇలైకుమ్ జమీఅన్" (ఆరాఫ్: 159) అనగా ఓ ముహమ్మద్ ! వారికి ఇలా తెలుపుము. ఓ మానవులారా! నిశ్చయముగా నేను మీ అందరివైపు పంపబడిన అల్లాహ్ సందేశహరుడను. నేను పఠించిన అహ్‌జాబ్ అధ్యాయపు సూక్తిలో వారి(స)ను " సిరాజే మునీర్" ప్రకాశవంతమైన జ్యోతి అనే బిరుదుతో సత్కరించబడ్డారు. ఇందులో సందేశమేమనగా ఆం హ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోనే ఇస్లాం సందేశము సమస్త మానవజాతికి చేరవేయుట అసాధ్యం, కాని ఈ ఆధ్యాత్మిక సూర్యుడు అస్తమించినా, వారి వెలుగు మాత్రం అంతరించిపోలేదు. ఎందుకనగా ఆ సూర్యుని కాంతితో చంద్రుడు వెలుగొంది ప్రపంచాన్ని ప్రకాశవంతం చేయాలి. బదరున్ మునీర్ ప్రకాశవంతమైన జ్యోతి ద్వారా వారి (స) విశిష్ట ఆధ్యాత్మిక పుత్రుడు మసీహ్ మౌవూద్ మమజ్ద మౌవూద్ ద్వారా ఇస్లాం విజయానికి ఆకాశ ప్రణాళికలు సిద్ధం చేయవలసి ఉన్నది. ఈ వాగ్దానాలు సూరహ్ జుమఅలో ఉన్న " వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్ హఖూ బిహిం " అనే సూక్తిలో గలదు.

కావున హ్రజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశాన్ని తమ పుస్తకాలలో స్పష్టముగా వివరించినారు. ఆం హ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి కాలంలో మార్గదర్శన పరిపూర్ణత కర్తవ్యము అత్యున్నత రీతిలో పూర్తి అయినది. ఇప్పుడు వారు (స) ద్వితీయ అవతరణ తమ ఆధ్యాత్మిక పుత్రుడు మసీహ్ మౌవూద్ , మహ్దీ మౌవూద్ రూపంలో జరగవలసి ఉన్నది. ఫలితముగా మార్గదర్శన ప్రచార పరిపూర్ణత కర్తవ్యము కూడ పూర్తి చేయవలసిన బాధ్యత గలదు. అందుకే అల్లాహ్ తాలా హ్రజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని (అ) ను ఆం హ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిపూర్ణ ఛాయరూపంలో మసీహ్ మరియు మహ్దీ స్థాయిలో భారతదేశంలో అవతరింపజేసినాడు. ఈనాడు అభివృద్ధి చెందిన, ప్రపంచములో ఉన్నటువంటి సమస్త ప్రచార మార్గాలను అన్నింటిని అందించినాడు.

కావున నేడు జమాఅత్ సభ్యులంత ఈ నూతన ప్రచార మార్గలను సరిగ్గా వినియోగించుకుంటూ అల్లాహ్ వైపు ఆహ్వాన ప్రథమ కర్తవ్యమును నెరవేర్చవలసిన అవసరం ఉన్నది.

మన ప్రియతమ నాయకుడు హ్రజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ హ్రజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యిదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ సెప్టెంబర్ 8, 2017నాటి జుమా ప్రసంగములో జమాఅత్ సభ్యులకు అల్లాహ్ వైపు ఆహ్వానించు కార్య ఆవశ్యకతను తెల్పుచూ ఇలా ప్రసంగించిరి.

" మనం మన ప్రచార కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించవలెను. అంతేగాని సంవత్సరములో కేవలం ఒకటి రెండురోజులు ప్రచార వారోత్సవాలను నిర్వహించి లేదా రహదారులపై నిలబడి లెటరేచర్‌ను పంచిపెట్టి మనం మన ప్రచార హక్కు నెరవేరిందని భావించకూడదు.

వివేకముతో, ఉత్తమ ఉపదేశములతో, గట్టి దృష్టాంతముతో ఉపదేశము ప్రకారం ప్రచారం చేయవలెనని అల్లాహ్ తాలా ఆదేశించినాడు. కనుక దీని ప్రకారం మనము నడుచుకోవాలి. మరియు ఈ పనిని శాశ్వత పద్ధతిలో చేయడం మనకర్తవ్యము. దీని ఫలితాలను నేనే అందిస్తానని అల్లాహ్ తాలా తెలిపినాడు. ఎవరు సన్మార్గమును అవలంబించెదరో ఏవరు మార్గభ్రష్టులౌతారో కేవలం అల్లాహ్‌కే తెలియును. ........ ఒకవేళ అల్లాహ్ తాలా మనలను ప్రశ్నించినచో కేవలం మీరు సందేశాన్ని అందించినారా? లేదా?, ఒకవేళ అందించనిచో ఎందుకు మీరు ప్రచార హక్కును అందించలేదు?. అల్లాహ్ తాలా సూచించిన విధముగా ఎందుకు నడుచుకోలేదు? అని మాత్రమే ప్రశ్నించును. ఎవరు ఋజుమార్గం పొందుతారో ఎవరు ఋజుమార్గం పొందరో కేవలం అల్లాహ్ తాలాకే తెలియును. ఒకవేళ మనం మన బాధ్యతను నెరవేర్చినచో మన మరణం తరువాత మాకు ఇస్లాం సందేశ మందించలేదని ప్రపంచీకులు మనపై సాకులు చెప్పలేరు. "

మరల హుజూర్ అన్వర్ గారు తమ జుమా ప్రసంగం చివరిలో మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశమును ప్రస్తావిస్తూ ఇలా తెల్పిరి: " ఇస్లాం రక్షణ, సత్యాన్ని బహిర్గత పర్చుటకు అన్నిటి కన్న ముందుగా మీరు స్వచ్ఛమైన ముసల్మానులుగా నడిచి చూపుము. రెండవది ఇస్లాం విశిష్టతలను, వైభవాన్ని ప్రపంచములో వ్యాపింపజేయుము" (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 323)

అనంతరం హుజూర్ అన్వర్ అయ్యిదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినారు: " ప్రచారం కొరకు కూడ తమ నడవడికలలో తప్పకుండా పవిత్ర పరివర్తనాలను తీసుకరావలెను. ఒక వ్యక్తి ఒక నిజమైన ముస్లింవలే మారినప్పుడు ప్రజలు తప్పకుండా ఆకర్షితులవుతారు. ఆ నడవడికను చూసే ప్రజల ఆలోచనలు మారుతాయి. ఈ విధముగా నిరంతర ప్రచారం కంటే ముందు ప్రచార మార్గలు తెరుచుకోవడం ప్రారంభమగును. అల్లాహ్ తాలా మనందరికి ఈ విధముగా నడుచుకునే సౌభాగ్యాన్ని కల్గించుగాకా! (ఆమీన్).

**దురూద్ షరీఫ్ పఠణము యొక్క ప్రయోజనము:**

"ఒక సారి దైవికముగా ఇట్లు జరిగెను. దురూద్ షరీఫ్ చదువుట అనగా ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుటలో ఒక కాలము వరకు నాకు చాలా ఆసక్తి యుండెను. ఎందుకనగా దైవ మార్గములు చాలా సూక్ష్మమైనవి. అవి నబీ కరీం సల్లం మాధ్యస్థము లేనిదే లభించవని నాకు నమ్మకముండెను. అల్లాహ్ కూడ ఇట్లు నుడివెను. "وَابْتَغُوْا اِلَیْہِ الْوَسِیْلَۃَ" అప్పుడొక సుదీర్ఘ కాలము తర్వాత నేను స్వప్నములో ఇట్లు చూచితిని. ఇద్దరు కుండలు మోయువారు అనగా ఒకడు లోపటి దారి నుండి మరొకడు బయటి దారి నుండి నా ఇంట్లో ప్రవేశించిరి. వారి భుజాలపై జ్యోతి కుండలున్నవి. వారిట్లను చుండిరి. "ھٰذَا بِمَا صَلَّیْتَ عَلٰی مُحَمَّدٍ"

**(హఖీఖతుల్ వహీ, హాషియా పుట 128, రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 131 హాషియా)**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్సలాం జీవిత చరిత్ర

## వైభవో పేతమైన మక్కా విజయపు కోణంలో

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) రచన " ప్రవక్తల నాయకుడు " నుండి విశ్వాసభరిత, ఆసక్తికర సంఘటణలు

ప్రస్థానమునకు 8వ సంవత్సరము రమజాన్ మాసం అనగా క్రి.శ 629 డిసంబర్‌లో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్‌లో ఇస్లాంను స్థిరపరచిన అంతిమ యుద్ధము కొరకు పయనమైరి. ఈ సంఘటన ఇట్లు సంభవించెను. హుదైబియా శాంతి ఒప్పందము సందర్భమున ఇట్లు తీర్మానించ బడియుండెను. ఇష్టమున్న వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పక్షమున చేరవచ్చును. ఒకరు మరొకరిపై దాడికి దిగి ఒప్పందమును భంగపరచితే తప్ప పది సంవత్సరాల వరకు ఇరువురికి పరస్పరం యుద్ధము చేయు అనుమతి లేదు. ఈ ఒప్పందాను సారము బనూబకర్ అను అరబ్ జాతి మక్కా వారి పక్షమున జతకట్టెను. ఖజాఅ జాతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసెను. అరబ్ అవిశ్వాసులు ఒప్పందమును తక్కువే పాటించేవారు. ప్రత్యేకముగా ముస్లిముల విషయంలో. బనూబకర్‌కు ఖజాఅ జాతితో ప్రాచీన విభేదము యుండెను. హుదైబియా శాంతి ఒప్పందమైన కొంత కాలము తరువాత వారు మక్కా వారిని ఇట్లు పురిగొల్పిరి. ఒప్పందము వలన ఖజాఅ వారు సంతృప్తిగా ఉన్నారు. కావున వారితో మనము ప్రతీకారము తీర్చుకొనుటకు ఇదే మంచి అవకాశము. కనుక మక్కా ఖురైష్, బనూబకర్ కలసి ఖజాఅ జాతిపై రాత్రికి రాత్రి గుప్త దాడి చేసి వారిలో చాలా మందిని హతమార్చిరి. ఖురైష్ బనూబకర్ వారితో కలసి ఈ దాడి చేశారని ఖజాఅకు తెలియగానే ఈ ఒప్పంద ఉల్లంఘున విషయమును తెలుపుటకు 40 మందిని వేగంగా పరుగెత్తే ఒంటెలతో మదీనా పంపిరి. పరస్పరం ఒప్పందము మెరకు ఇప్పుడు మా ప్రతికారము తీసుకొనుటకు మీరు మక్కాపై దాడి చేయగలరని రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లంను వారు కోరిరి. ఈ బృందం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగా వారిట్లు అనిరి. మీ దు:ఖము, మా దు:ఖము. నేను నా ఒప్పందము పై స్థిరముగా నున్నాను. ఈ కురుస్తున్నా మేఘాలలో (అప్పుడు వర్షం కురుస్తుంది) నుండి వర్షం పడచున్నట్లు అతి త్వరలోనే ముస్లిం సైన్యములు మీ సహాయము కొరకు చేరును. మక్కా వారికి ఈ బృందం గురించి తెలిసిప్పుడు వారు తీవ్ర ఆందోళనకు గురి అయ్యి ముస్లింలను దాడి నుండి విరమింపజేయుటకు అబూసుఫ్యాన్‌ను మదీనా పంపిరి. అబూసుఫ్యాన్ మదీనా చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఇట్లు ఒత్తిడి చేసెను. హుదైబియా శాంతి ఒప్పందము సమయములో నేను లేను . కావున నూతనంగా ఒప్పందము కుదుర్చుకొనెదము. కాని జవాబు చెప్పడంతో రహస్యము బహిర్గతమవుతుందని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని మాటకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అబూసుఫ్యాన్ నిరాశతో భయపడి మస్జిద్‌లో నిలబడి ఇట్లు ప్రకటించెను. ఓ ప్రజలారా! నేను మక్కా వారి తరుపున మీతో నూతన శాంతి ప్రకటన చేయుచున్నాను.

ఈ మాట విని ముస్లింలు అతని అవివేకముపై నవ్విరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. అబూసుఫ్యాన్ నీవు ఇది ఏకపక్షముగా ప్రకటించుచున్నావు. మేము నీతో ఎలాంటి ఒప్పందము కుదుర్చుకోలేదు.

ఇంతలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నలువైపులలో ముస్లిం జాతులన్నిటి వద్దకు దూతలను పంపిరి. ముస్లిం జాతులన్ని సిద్దమై ఉన్నట్లు, అవి మక్కా వైపు వెళ్ళుచుండగా మార్గమధ్యలో కలుస్తాయని వార్తలు అందిన తరువాత మదీనా ప్రజలు ఆయుధాలు ధరించవలెనని ఆజ్ఞాపించిరి. క్రీ.శ 630 జనవరి మొదటి తేదీన ఈ సైన్యము మదీనా నుండి బయలుదేరెను. మార్గమధ్యలో నలువైపుల నుండి ముస్లిం జాతులు వచ్చి చేరుచుండెను. కొన్ని మైళ్ళ దూరం ప్రయాణించిన తరువాత ఈ సైన్యము ఫారాన్ వనములో ప్రవేశించినప్పుడు దీని సంఖ్య సులెమాన్ సందేశహరుని భవిష్యవాణి ప్రకారము 10వేలకు చేరుకున్నది. ఈ సైన్యము ఇటు మక్కా వైపు వెళ్ళుచుండెను. అటు మక్కా వారు ప్రస్తుత పరిస్థితులపై ఉన్న ఈ స్తబ్దత వలన మరింత ఆందోళన చెందుచుండిరి. తుదకు వారు సలహా చేసుకొని ముస్లిం అసలు ఏమి చేయుచున్నారో తెలుసుకొనుటకు మరల అబూసుఫ్యాన్‌ను మక్కానుండి బయటికి పంపిరి. మక్కా నుండి ఒకమైలు దూరాన బయటికి రాగానే అరణ్యమంత అగ్నితో ప్రకాశించుచున్నట్లు అబూసుఫ్యాన్ చూసెను. అన్ని గుడారాల ముందు నిప్పు రాజేయాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞాపించిరి. అరణ్యములో 10వేల మంది కొరకు ఏర్పాటు చేసిన గుడారాల ముందు ప్రకాశించుచున్న ఈ అగ్ని ఎంతో భయంకర దృశ్యాన్ని సృష్టించెను. ఇది ఏమిటి? ఆకాశము నుండి ఏదైనా సైన్యము దిగినదా? అని అబుసుఫ్యాన్ తన అనుచరులను ప్రశ్నించెను. ఎందుకనగా అరబ్‌లోని ఏజాతి సైన్యం ఇంత పెద్దగా లేదు. అతని సహచరులు వివిధ జాతుల పేర్లు చెప్పిరి. కాని అరబ్‌లో ఎవరికి కూడ ఇంత పెద్ద సైన్యము లేదని అబూసుఫ్యాన్ సమాధాన మిచ్చెను. వీరు మాట్లాడుకుంటున్న మధ్యలోనే చీకటిలో అబూ హన్జల! (ఇది అబూ సుఫ్యాన్ మారు పేరు) అని ఎవరో పిలిచారు. అటువైపు తిరిగిచూసిన అబూసుఫ్యాన్ అబ్బాస్! నీవు ఇక్కడెక్కడా! అని ఆశ్చర్యముతో ప్రశ్నించెను. అందుకు అబ్బాస్ ఇట్లనిరి: ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యము ఇక్కడే ఉన్నది. మీరు ఏదైనా ఉపాయము ఆలోచించినచో పరాజయము, అవమానము మీ వాకిట్లో ఉన్నదని తెలిపిరి. వారు అబూసుఫ్యాన్‌కు ప్రాచీన మిత్రులు. ఈ సంభాషణల తరువాత తన వాహనముపై కూర్చొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ముందు హాజర్ కావలెనని వారు అబూసుఫ్యాన్‌ను బలవంతముచేసిరి. అతని హస్తము లాగి తన ఒంటేపై తన వెంట కూర్చోబెట్టుకొని, ఒంటెను పరుగెత్తించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పహారా ఇస్తున్నా హజ్రత్ ఉమర్ (రజి) అబూసుఫ్యాన్‌ను ఎక్కడ హతమార్చునో అని అబ్బాస్ భయపడుచుండిరి. కాని మీలో ఎవరికైనా అబూసుఫ్యాన్ కనిపించినచో అతనిని హతమార్చకూడదని అంతకు ముందే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించి ఉండిరి. వారు అబూసుఫ్యాన్‌ను రసూలుల్లాహ్

సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టినప్పుడు అతడు చూసిన ఈ దృశ్యమంతయు అబూసుఫ్యాన్ హృదయములో ఒక పెద్ద మార్పుకు నాంది పలుకెను. కొన్ని సంవత్సరాల క్రితమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తన ఒక మిత్రునితో కలసి మక్కా నుండి బయటకు వెళ్లిపోవునట్లు మేము బలవంతము చేసియుంటిమి. కాని 7 సంవత్సరాలు పూర్తి కాగానే వారు 10వేల మంది పవిత్రులతో కలసి మక్కాపై దౌర్జన్యము, హింసతో గాకుండా సమంజసమైన పద్ధతిలో దాడి చేయుటకు వచ్చిరని వారిని ఎదుర్కొను శక్తి మక్కా వారికి లేదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశమునకు చేరుకునే లోపు ఇటువంటి ఆలోచనలతో భయము, భీతి వలన అబూసుఫ్యాన్ నోట మాట రాని పరిస్థితి ఏర్పడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పరిస్థితిని చూసి ఇట్లనిరి. అబ్బాస్! అబూసుఫ్యాన్‌ను నీ వెంట తీసుకవెళ్లి, నీ వద్ద రాత్రి ఉంచుకొని ఉదయం నా ముందు ప్రవేశపెట్టుము.

ఆదేశానుసారం అబూసుఫ్యాన్ రాత్రియంతయు అబ్బాస్ (రజి) వద్ద యుండిరి. ఉదయం ఫజర్ నమాజ్ సమయమున అతన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టబడెను. ఉదయం లేచి నమాజ్ చేయు విషయం మక్కా వారికి తెలియదు. నీళ్ళతో నిండిన చెంబులను తీసుకొని అటు ఇటు తిరుగుచున్న ముస్లిములను అతడు చూసెను. ఒకరు వజూ చేసుకుటున్నట్లు, మరొకరు వరసలో నిలబడుచున్నట్లు అతనికి కనిపించెను. బహుశా ఏదో విచిత్రమైన శిక్ష నా కొరకు నిర్ణయించారని అబూసుఫ్యాన్ భయపడెను. అతడు భయపడి వీరు ఇంత పొద్దున ఏమి చేయుచున్నారని హజ్రత్ అబ్బాస్(రజి)ను అడిగెను. నీవు భయపడాల్సిందేమి లేదు. వీరు నమాజ్‌కు సిద్ధమవుచున్నారని హజ్రత్ అబ్బాస్ (రజి) అనిరి. వేలాది ముస్లింలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంవెనుక నిలబడిరి, వారు రుకూలోకి వెళ్లినప్పుడు అందరు రుకూలోకి వెళ్ళుచుండిరి. వారు (స) సాష్టంగములు చేయుచున్నప్పుడు అందరు సాష్టంగాములు చేయుచుండిరి. ఈ దృశ్యమును అబూసుఫ్యాన్ చూసెను. హజ్రత్ అబ్బాస్ (రజి) కాపాల ఉన్నందున ఆ సమయంలో నమాజ్ చేయకుండిరి. అబూసుఫ్యాన్ వారితో వీరేమి చేయుచున్నారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయునదే వారు అనుసరించుచున్నారని ప్రశ్నించగా, అబ్బాస్ (రజి) ఇట్లనిరి. నీవు ఏ ఆలోచనలో ఉన్నావు?. ఇప్పుడు నమాజ్ చేయుచున్నారు. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని అన్నపానియాలు వదలమని ఆదేశించినచో వీరు అన్నపానియాలు వదలివేయుదురు. అబూ సుఫ్యాన్ ఇట్లనెను. నేను కిస్రా, ఖైసర్ వారి ఆస్థానములను కూడ చూసితిని. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రజలకు ఉన్న అభిమానాన్ని నేను ఏ ఇతర ప్రజలలో చూడలేదు.

తరువాత అతడు హజ్రత్ అబ్బాస్ (రజి)తో ఇట్లు వేడుకొనెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నేడు తమ జాతిని క్షమించమని మనవి చేయలేరా?. ప్రార్థన ముగిసిన తరువాత హజ్రత్ అబ్బాస్ (రజి) అబూసుఫ్యాన్‌ను తీసుకొని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చిరి. వారిట్లనిరి. అబూసుఫ్యాన్! అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవము లేదను విషయము నీకు ఇంకా అర్థం కాలేదా?. అబూసుఫ్యాన్ ఇట్లనెను. నా తల్లిదండ్రులు మీ కొరకు బలి అగుగాకా!. మీరు సహనశీలురు. మర్యాదస్తులు, బంధుత్వమును నిలబెట్టువారు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవమున్నచో మాకు కొంతైనా సహాయము చేసేదని నాకిప్పుడు అర్థమైనది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ఇట్లనిరి: అబూసుఫ్యాన్ ! నేను అల్లాహ్ ప్రవక్తనని నీవు తెలుసుకునే సమయం ఇంకనూ రాలేదా? నాతల్లిదండ్రులు మీకొరకు అంకితము గాను! ఈ విషయములో నా హృదయంలో ఇంకా కొన్ని సందేహాలు గలవని అబూసుఫ్యాన్ తెలిపెను. ముస్లింల సైన్యం గుర్చి వార్త తెలుసుకొనుటకు మక్కా నుండి అబూసుఫ్యాన్‌తో కలసి వచ్చిన మిగితా ఇద్దరు అబూసుఫ్యాన్ సందేహాలను లెక్కచేయకుండా ఇస్లాంను స్వీకరించిరి. వీరిలో ఒకరు హకీమ్ హిజామ్. వారి తరువాత అబూసుఫ్యాన్ కూడ ఇస్లాంను స్వీకరించెను. కాని మక్కా విజయము తరువాతయే అతను హృదయపూర్వకముగా మారిపోయెను. విశ్వసించిన తరువాత హకీమ్ బిన్ హిజామ్ ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! మీరు తమ జాతిని నాశనం చేయుటకు ఈ సైన్యముతో వచ్చితిరా?. రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం ఇట్లనిరి. వీరు హింసకు పాల్పడిరి. వీరు నేరములు చేసిరి. వీరు హుదైబియాలో కుదుర్చుకున్న ఒప్పందమును ఉల్లంఘించిరి. ఖజాఅకు విర్దుదముగా క్రూరమైన యుద్ధము చేసిరి. అల్లాహ్ శాంతి ప్రసాదించిన పవిత్ర ప్రాంతములో చేసిరి. హకీమ్ బిన్ హిజామ్ ఇట్లనెను. అవును . ఓ రసూలుల్లాహ్! మీ జాతి నిస్సందేహముగా అటులనే చేసెను. కాని మీరు మక్కాపై దాడి చేసే బదులు హవాజిన్ జాతిపై దాడి చేయవలెను కదా!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి: ఆ జాతి క్రూరమైనదే. కాని మక్కా విజయము, ఇస్లాం ఆధిక్యము, హవాజిన్ పరాజయములన్నింటిని నా ద్వారా పూర్తి చేయునని నేను అల్లాహ్‌తో ఆశిస్తున్నాను. ఆ తరువాత ఓ రసూలుల్లాహ్! మక్కా వారు ఖడ్గము పట్టుకుకొననిచో వారు సురక్షితముగా ఉండగలరా?. అని అబూసుఫ్యాన్ అడిగెను. వారిట్లనిరి? అవును. తమ ఇంటి ద్వారములు మూసుకున్న ప్రతి వ్యక్తికి రక్షణ లభించును. హజ్రత్ అబ్బాస్ ఇట్లనెను. ఓ రసూలుల్లాహ్! అబూసుఫ్యాన్ కాస్త గౌరవము గల వ్యక్తి అని గుర్తుచేయగా, వారు (స) ఇట్లనిరి: అతని గౌరవమును కూడ గుర్తించడం చాలా మంచిది. ఎవరైతే అబూసుఫ్యాన్ గృహములో ప్రవేశించెదరో వారికి కూడ రక్షణ లభించును.

ఎవరైతే కాబా మస్జిద్‌లో ప్రవేశించెదరో వారు కూడ రక్షణ పొందెదరు. తన ఆయుధములను పడవేసిన వారు రక్షణ పొందెదరు. తమ ద్వారములను మూసుకొని కూర్చున్న వారికి రక్షణ లభించును. హకీమ్ బిన్ హిజామ్ ఇంట్లో ప్రవేశించిన వారికి రక్షణ లభించును. ఆ తరువాత బిలాల్ హబ్షి (రజి)కి సోదరులైనా అబూరవీహ గురించి ఇట్లనిరి. మేము మా పతాకమును అబూరవీహకు ఇచ్చుచున్నాము. అబూరవీహ పతాకము క్రింద నిలచిన వ్యక్తులను కూడ మేము ఏమి చేయము. ఆపై ఎవరైతే అబూరవీహ పతాకము క్రిందికి చేరుదురో వారికి రక్షణ కల్పించబడునని ప్రకటించుమని బిలాల్(ర)కు తెలుపడం జరిగింది.

ఈ ఆదేశములో ఎంతో గొప్ప వివేకము గలదు. మక్కా వారు బిలాల్ (రజి) కాళ్ళనుతాళ్లతో కట్టి వారిని మక్కా వీధులలో ఈడ్చుకెళ్ళేవారు. మక్కా వీధులు, మక్కా మైదానము బిలాల్ కొరకు శాంతియుతంగా లేక శిక్ష, అవమానము, ఎగతాళి ప్రాంతములుగా గోచరించసాగెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు భావించిరి. బిలాల్ హృదయము నేడు ప్రతీకారము కొరకు

తహతహలాడు చుండును. ఈ విశ్వాసపాత్రుడైనా అనుచరుని ప్రతీకారము తీర్చుకొనుట కూడ ముఖ్యమే. కాని మా ప్రతీకారము ఇస్లాం బోధనలకు అనుకూలముగా ఉండడం కూడ అనివార్యము. అందుకే ఖడ్గముతో శత్రువుల తలలు నరకి బిలాల్ యొక్క ప్రతీకారము తీసుకోకుండా, బిలాల్ సోదరునికి ఒక పతాకమునిచ్చి, నేడు నా సోదరుని పతాకము క్రిందచేరిన వారికి ఎలాంటి ప్రాణహాని ఉండదని ప్రకటించి ప్రతీకారము తీర్చుకొమ్మని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్‌ను ఆదేశించిరి. ఇది ఎంతటి మధురమైన, అందమైన ప్రతీకారము. ఓ మక్కా ప్రజలారా! రమ్ము నా సోదరుని పతాకము క్రింద నిలబడుము! మీకు శాంతి ప్రసాదించబడునని బిలాల్ (రజి) పెద్ద ధ్వనితో ప్రకటించుచున్నప్పుడు అతని హృదయములో ప్రతీకార భావము తగ్గవచ్చును. అంతేగాకా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా కొరకు సూచించిన ప్రతీకారము కంటే గొప్ప, అందమైన ప్రతీకారము మరొకటి ఉండదని అతను అర్థము చేసుకొని ఉండవచ్చును.

సైన్యము మక్కా వైపు వెళ్ళుచున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాస్ (రజి) ను ఇట్లు ఆదేశించిరి. ముస్లింల సైన్యమును దాని త్యాగ స్ఫూర్తిని చూపించుటకు అబూసుఫ్యాన్‌ను అతని సహచరులను తీసుకొని రహదారి ప్రక్కన నిలబడుము. హజ్రత్ అబ్బాస్ (రజి) అటులనే చెసిరి. మక్కా వారు తమకు సహాయము లభించునని నమ్ముకున్న ఒక్కొక్క అరబ్ జాతి సైన్యం అబూసుఫ్యాన్ మరియు అతని సహచరుల ముందు నుండి వెళ్ళడం ప్రారంభించెను. నేడు వారు అవిశ్వాస పతాకము క్రింద కాకుండా ఇస్లాం పతాకమును ఎగరవేయుచుండిరి. వారి నోట శక్తి వంతుడైనఅల్లాహ్ ఏకత్వము ప్రతిధ్వనించుచుండెను. మాక్క వారు ఊహించినట్లు వీరు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణంను హరించుటకు గాకుండా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు తమ రక్తపు తుది బొట్టును కూడ ప్రవహింపజేచుటకు సిద్దమైరి. అల్లాహ్ ఏకత్వమును, దాని ప్రచారమును ప్రపంచములో స్థిరపర్చాలన్నదే వారి బలమైన తుది కోరిక. ఒకసైన్యము తరువాత మరో సైన్యము మక్కా వైపు కదులుచుండెను. ఈ క్రమములోనే అశ్జ జాతి సైన్యము కూడ ముందుకు వెళ్ళుచుండెను. వారి ముఖములో, వారి నినాదాలలో ఇస్లాంపై మమకారం, దానికై ప్రాణాలర్పించుటకు తగిన ఉద్రేకము కనిపించుచుండెను. అబ్బాస్ వీరెజాతి వారని అబూసుఫ్యాన్ అడుగగా, వీరు అశ్జ జాతికి చెందినవారని అబ్బాస్ (రజి) సమాధానం ఇచ్చెను. అందుకు అబూసుఫ్యాన్ అబ్బాస్ (రజి) వైపు చూస్తు అరబ్ మొత్తంలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వీరే అతి పెద్ద శత్రువులుగా భావించబడేవారని తీవ్రమైన ఆశ్చర్యమును వ్యక్తపర్చసాగెను. అప్పుడు అబ్బాస్ (రజి) ఇట్లనెను. ఇది అల్లాహ్ అనుగ్రహము. అతడు కోరినప్పుడు వీరి హృదయాలలో ఇస్లాంకై ప్రేమను పుట్టించెను. అందరి తరువాత ముహాజిర్ల, అన్సార్‌ల సైన్యమును తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా వైపు వెళ్ళుచుండిరి. వీరి సంఖ్య రెండు వేలకుపైగా గలదు. వీరు తల నుండి పాదముల వరకు రక్షణ కవచమును ధరించి ఉండిరి. హజ్రత్ ఉమర్ (రజి) వీరి వరసలను చక్కదిద్దుచూ వరుసల మధ్య సమాన దూరము ఉండునట్లు జాగ్రతగా అడుగులు వేయమని సూచించుచుండిరి. ఈ ప్రారంభ ఇస్లాం ప్రేమికుల ఉత్సాహం, వారి దృఢ సంకల్పం, వారి ధైర్యం వారి ముఖముల నుండి ప్రత్యక్షమగుచుండెను. వారిని చూడగానే అబూసుఫ్యాన్ గుండె తరుక్కుపోయెను. దాంతో అబ్బాస్! వీరేవరని వారిని ప్రశ్నించెను. అన్సార్, ముహాజిర్ల సైన్యముతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళుచున్నారని సమాధానం ఇచ్చిరి. ఈ సైన్యమును ఎదుర్కొను శక్తి ప్రపంచములో ఎవరికి ఉన్నదని అబూసుఫ్యాన్ బదులిచ్చెను. మరల అతడు అబ్బాస్ (రజి) ఇలా సంబోధించెను. అబ్బాస్! మీ సోదరుని కుమారుడు నేడు ప్రపంచములో అందరికన్న గొప్ప రాజయ్యేను. ఇప్పటికి నీ హృదయము తెరుచుకోలేదా? ఇది రాజరికము కాదు, ప్రవక్తృత్వం అని అబ్బాస్ (రజి) సమాధానం ఇచ్చెను. అవును, అవును ప్రవక్తృత్వమే గావచ్చునని అబూసుఫ్యాన్ అనెను.

అబూసుఫ్యాన్ ముందు నుండి అన్సార్‌ల సైన్యం వెళుచుండగా అన్సార్ సేనాపతి సాద్ బిన్ ఉబాదాహ్ (రజి) అబూసుఫ్యాన్‌ను చూసి ఇట్లనిరి. నేడు మక్కాలో ఖడ్గ బలముతో ప్రవేశించుటకు అల్లాహ్ అనుమతించెను. నేడు ఖురైష్ జాతి అవమానపరచబడును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంఅబూసుఫ్యాన్ ముందు నుండి వెళ్ళుచుండగా ఓ రసూలుల్లాహ్! మీరు మీజాతిని హత్య చేయుటకు అనుమతించితిరా? అని గట్టిగా అడిగెను. అప్పుడే అన్సార్ నాయకుడు సాద్ (రజి) వారి సహచరులు " నేడు యుద్ధము జరుగును. నేడు యుద్ధము చేయుటకు మక్కా పవిత్రత మాకు అడ్డురాదు. ఖురైష్ వారిని మేము అవమానించి తీరెదము" అని గట్టిగా అనుచుండిరి. అప్పుడు అబూసుఫ్యాన్ ఓ రసూలుల్లాహ్! మీరు ప్రపంచములో అందరికన్న గొప్ప పుణ్యాలు. అందరికంటే పెద్ద దయామయులు. అందరిని మించి బంధుత్వమును రక్షించే మానవులు. నేడు మీ జాతి హింసలను మర్చిపోలేరా?. అని వేడుకొనగా, మక్కా వీధులలో దెబ్బలు తిన్న, గృహముల నుండి, ఆస్తుల నుండి బహిష్కరించబడిన ముహాజిర్ల హృదయాలలో కూడ మక్కా వారిపై దయ కలిగెను. మరల అబూసుఫ్యాన్ ఇట్లు వేడుకొనెను. ఓ రసూలుల్లాహ్! మక్కా వారి క్రూర ఘటనలు విన్న అన్సారులు నేడు మక్కా వారితో ఏ విధముగా ప్రవర్తించెదరో మాకు తెలియదని ఆవేదన చెందగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూసుఫ్యాన్ ! సాద్ వ్యాఖ్యలు తప్పు. నేడు కరుణించు దినము. అల్లాహ్ నేడు ఖురైష్, ఖానా కాబాకు గౌరవమును ప్రసాదించును. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరిని సాద్ వద్దకు పంపి, నీ పతాకము నీ కుమారుడు ఖైస్‌కు అప్పగించుమని, అన్సార్ సైన్యానికి నీ బదులు అతడు సేనాపతిగా వ్యవహరించునని సందేశమునిచ్చిరి.

ఈ విధముగా వారు మక్కా వారిని ఆనందపరచి, అన్సార్‌లకు కూడ బాధ కలుగకుండా చేసిరి. ఖైస్ మీద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు పూర్తి నమ్మకం ఉండెను. ఎందుకనగా ఖైస్ చాలా నిర్మల స్వభావం గల నవయువకుడు. ఎంతటి నిర్మలమనగా వారిని గూర్చి చరిత్రలో ఇలా వ్రాయబడెను. వీరికి మరణం సమీపించినప్పుడు కొందరు వీరిని పరామర్శించుటకు వచ్చిరి. మరి కొందరు పరామర్శించుటకు రాలేదు. అందుకు వీరు నాకు తెలసిన వారిలో కొందరు నన్ను పరామర్శించుటకు ఎందుకు రాలేదని తమ మిత్రులను అడిగిరి. అందుకు వారి మిత్రులు మీరు పెద్ద ధనికులు. ఆపదలో ఉన్న వారందరికి మీరు ఋణం ఇచ్చారు. నగరంలో చాలా మంది మీకు ఋణం తిరిగి చెల్లించవలసిన వారున్నారు. బహుశా మీకు

ధనము అవసరముండి మీరు ఋణము చెల్లించమని ఎక్కడ అంటారో అనే భయముతో వారు రాలేదని సమాధానం ఇచ్చిరి. అందుకు ఖైస్ అవునా! అలా అయినచో నేను నా మిత్రులకు అకారణంగా ఇబ్బందిని కల్గించాను. కావున మీరు ఖైస్ ద్వారా ఋణం పోందినవారందరి ఋణం మాఫీ చేయబడిందని నా తరుపున నగరమంతా చాటింపు చేయించగలరని వారు తెల్పిరి. అప్పుడు వారిని పరామర్శించుటకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చిరి. ఫలితముగా వారి గృహములోని మెట్లు విరిగిపోయెను.

సైన్యము వెళ్లిన తరువాత హజ్రత్ అబ్బాస్ (రజి) అబూసుఫ్యాన్‌తో " నీవు నీ ఒంటెను వేగంగా పరుగెత్తించి మక్కా చేరుకొని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చేరుకున్నారు. వారు (స) ఈ విధముగా మోక్షమును కల్పించినారని మక్కా వారికి తెలుపమని'' అనిరి. అందుకు అబూసుఫ్యాన్ నేను మక్కా వారికి మోక్షము కల్పించానని లోలోన ఆనంద పడసాగెను. కాని అతని భార్య హిందా ఇస్లాం ఆరంభకాలం నుండి ముస్లింల పట్ల ఈర్ష్య, ద్వేషములను ప్రదర్శిస్తుండెను. అవిశ్వాసి అయినను సాహసవంతురాలు. అబూసుఫ్యాన్ జరిగిన వృత్తాంతంను వినిపించగానే ఆమే ముందుకు వచ్చి తన భర్త గడ్డంను పట్టుకొని " ఈ తెలివి తక్కువ ముసలివాడిని హతమార్చుము. తమ ఆత్మ గౌరవమును, నగర ప్రతిష్టను కాపాడుట కొరకు యుద్ధము చేయుచూ తమ ప్రాణాలను కూడ త్యాగం చేయాలని ఉత్సాహం నింపే బదులు మీకు శాంతి చేకూర్చుటకు రాయబారంను మోసకవచ్చెను" కావున ఇతడిని హతమార్చుమని రెచ్చగెట్టెను. ఆమే స్పందనను చూసి అబూసుఫ్యాన్ " ఓ మూర్ఖపు మహిళ! ఇప్పుడు అంత సమయం మన వద్ద లేదు. వెళ్లి ముందు తమ తమ గృహాలలో దాచుకొమ్ము. నేను స్వయముగా వారి (స) సైన్యమును చూసి వచ్చాను. ఆ సైన్యమును ఎదురించు శక్తి అరబ్ మొత్తంలో ఏ జాతికి లేదు" అని నచ్చజెప్పెను. ఆ తరువాత అబూసుఫ్యాన్ శాంతి ప్రకటిత జాబితాలో ఉన్న ఆయా గృహాలను, ప్రాంతాలను, ప్రదేశాలను గూర్చి అందరికి వినబడునట్లు ప్రకటించెను. ప్రజలు ఆయా ప్రాంతాలవైపు, గృహాలవైపు వేగంగా పరుగెత్తిరి.

కేవలం 11 మంది పురుషులు, 4గురు స్త్రీలను గూర్చి మాత్రమే హత్యా నేరములు ఋజువయ్యేను. వారు యుద్ధ నేరస్తులుగా కూడ పరిగణించబడిరి. కావున వారినే హత్య చేయాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎందుకనగా వారు అవిశ్వాసము, జగడపు నేరస్తులే గాకా యుద్ధ నేరస్తులై ఉండిరి.

అంతేగాకా రసూలే కరీం సల్లల్లాము అలైహి వసల్లం ఈ సందర్భముగా మీతో ఎవరు యుద్ధమునకు దిగనిదే మీరు ఎవరితో యుద్ధము చేయరాదని ఖాలిద్ బిన్ వలీద్(రజి) ను గట్టిగా ఆదేశించిరి. కాని ఖాలిద్ (రజి) నగరములో ప్రవేశించిన వైపు శాంతి ప్రకటన అందలేదు. ఆ ప్రాంత సైన్యము ఖాలిద్(రజి)ను ఎదుర్కొనినందున 24 మంది హతమార్చబడిరి. ఖాలిద్ (రజి) చాలా ఉత్సాహ భరిత స్వభావము గల వ్యక్తి. కనుక ఒకరు పరుగెత్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు జరిగిన వృత్తాంతమును వార్తగా అందించి వెంటనే ఖాలిద్‌ను అడ్డుకోవాలని లేనిచో మక్కా వారందరిని ఖాలిద్ హతమార్చినను హతమార్చవచ్చునని విన్నవించుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం వెంటనే ఖాలిద్‌ను పిలిపించి నేను యుద్ధము చేయకూడదని చెప్పలేదా? అని ప్రశ్నించిరి. అందుకు ఖాలిద్ (రజి) " ఓ రసూలుల్లాహ్! మీరు వద్దని ఆజ్ఞాపించిరి, కాని ముందు వారు మాపై దాడి చేసిరి. బాణములు విసరడం మొదలు పెట్టిరి. నేను కొద్ది సమయం నిరీక్షించితిని. మీపై దాడి చేయు ఉద్దేశం మాకు లేదు. అలా చేయకూడదని కూడ చెప్పితిని. ఏ విధముగాను వారు మా మాట వినలేదు. అందుకే నేను వారితో యుద్ధం చేసితిని. ఫలితముగా అల్లాహ్ వారిని నలువైపులకు పారిపోవునట్లు చేసెను.

ఈ చిన్న సంఘటన తప్ప మరే ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండానే మక్కా నగరం ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లలాహు అలైహి వసల్లం ఆధిపత్యంలోకి వచ్చి చేరింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ప్రవేశించినప్పుడు ప్రజలు ఓ రసూలుల్లాహ్! మీరు మీ గృహములో బస చేయుదురా? అని హుజూర్ (స) అభిప్రాయమును తెలుసుకొనుటకు ప్రయత్నించసాగిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అఖీల్ ( వారి పనితండ్రి కుమారుడు) నా కొరకు ఏదైనా గృహమును విడిచిపెట్టినాడా? అనగా నా ప్రస్థానం తరువాత నా బంధువులు నా ఆస్తి మొత్తంను విక్రయించి ఆరగించిరి. ఇప్పుడు మక్కాలో నాకు ఎలాంటి నివాసము లేదు. కావున నేను ఖైఫ్ బనీ కనానా జాతిలో బస చేయుదునని సమాధానం ఇచ్చిరి. ఇది మక్కాలో ఒక మైదానము. ఖురైష్, కనాన జాతులు కలసి ఇక్కడ ఈ విధముగా ప్రమాణం చేసిరి. బనూ హాషిమ్, బాను అబ్దుల్ ముత్తలిబ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను బంధించి మా వద్దకు తీసుకవచ్చి హాజరుపర్చి, వారికి సహాయ నిరాకరణ చేయనంత వరకు మేము వారితో వివాహము చేసుకోము. వారితో క్రయ విక్రయాలు జరుపము. ఈ ప్రతిజ్ఞ తరువాతనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం , వారి చిన్నాన్న అబూతాలిబ్, వారి అనుచర గుణం వ్యక్తులందరు అబూతాలిబ్ లోయలో శరణము పొంది యుండిరి. మూడు సంవత్సరాల కఠిన బాధలు అనుభవించిన తరువాత వారికి అల్లాహ్ తాలా విముక్తి కల్పించెను. రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం ఈ ఎన్నిక ఎంతో మధురమైనది. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మాకు అప్పగించనంత వరకు మేము మీ జాతితో రాజీపడేది లేదని ఇదే ప్రాంతములో మక్కా వారు ప్రమాణములు చేసి యుండిరి. నేడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అదే మైదానములో బస చేసి మక్కావారికి సవాలు విసిరిరి. మీరు కోరుకున్న చోటుకు నేను వచ్చాను. నన్ను హింసించే శక్తి మీకు ఉన్నదా? నన్ను అవమానించి, భయకంపితున్ని చేయాలని మీరు భావించారు. నన్ను బంధించి మీకు అప్పగించాలని మీరు నా జాతిని ఆదేశించి ఉండిరి. అక్కడే నేను చేరుకున్నాను. నాతో నా జాతి మాత్రమే కాకుండా యావత్ అరబ్ ప్రజానికం కూడ ఉన్నది. నా జాతి నన్ను మీకు అప్పగించలేదు. నా జాతి మిమ్ములనే నా ఆధీనములోకి చేర్చెను. దైవికముగా ఆ రోజు సోమవారమై ఉండెను. సూర్ గుహ నుండి కేవలం అబూబకర్ (రజి) తో కలసి ప్రస్థానం చేసినది కూడ సోమవారమే. సూర్ పర్వతము నుండే ఆరోజు మక్కావైపు ఎంతో నిరాశతో చూస్తు "ఓ మక్కా ! నీవు నాకు ప్రపంచ నగరాలన్నింటిలో అన్నింటికన్న ప్రీతికరమైనదానివి. కాని నీ పౌరులు నన్ను ఇక్కడ ఉండనీయడం లేదు " అని సంబోధించిరి.

మక్కా లో ప్రవేశించునప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి) వారి (స) ఒంటె ముక్కుతాడు పపట్టుకొని వారితో మాట్లాడుచుండిరి. మక్కా విజయ వార్త తెలుపబడిన ఫతహ్ అధ్యాయమును కూడ పఠించుచుండిరి. వారు (స) నేరుగా ఖానా కాబా చేరుకొని ఒంటెపై

కూర్చొని7 పర్యాయములుఖానా కాబా ప్రదక్షణలు చేసిరి. అప్పుడు వారి (స) చేతిలో ఒక కర్ర ఉండెను. హజ్రత్ ఇబ్రాహీం (అ), హజ్రత్ ఇస్మాయిల్ (అ) ఏకదైవారాధన కొరకు ఖానా కాబా నిర్మించి యుండిరి. సన్మార్గము కోల్పోయిన వారి సంతానము దానిని విగ్రహాల ఖనిగా మార్చిరి. హుజూర్ (స) దాని చుట్టు తిరుగుచూ అక్కడ పెట్టబడిన 360 విగ్రహాలలో ఒక్కొక్కదానిని కర్రతో కొట్టుచూ " జా అల్ హఖ్ఖ్ వజహాఖల్ బాతిలు ఇన్నల్ బాతిల కాన జహూఖా " అని పఠించసాగిరి.


ఈ సూక్తి ప్రస్థానము కంటే ముందు బనీ ఇస్రాయిల్ అధ్యాయములో అవతరించి యుండెను. ఇందులో ప్రస్థానాము మరియు మక్కా విజయమును గూర్చి వార్తనివ్వబడినది. ఇది ప్రస్థానము కన్న ముందే అవతరించిన అధ్యాయమని ఐరోపా రచయితలు కూడ అంగీకరించిరి. ఈ అధ్యాయములో ఇట్లు తెలుపబడెను.


"వ ఖుల్ రబ్బి అద్ఖిల్ని ముద్ఖల సిద్ఖిన్ వఅఖ్రిజ్ని ముఖ్రజ సిద్ఖిన్ వజ్అల్లి మిల్ల దున్క సుల్తానన్ నసీర. వఖుల్ జా అల్ హఖ్ఖ్ వజహాఖల్ బాతిలు ఇన్నల్ బాతిల కాన జహూఖా." (బనీ ఇస్రాయిల్ : 81-82)

అనగా నీవిట్లనుము: ఓనా ప్రభువు! ఈ నగరము అనగా మక్కాలో సత్యవంతునిగా నన్ను ప్రవేశింపజేయుము. ఈ ప్రస్థానము తరువాత విజయము, ఆధికారము ప్రసాదించి ఈ నగరము నుండి నా బయలుదేరుటను సత్యముతో నుండునట్లు నన్ను వెడలనిమ్ము. తన సన్నిధి నుండి నాకు విజయము, సహాయము ప్రసాదించుము. ఇంకను ఇట్లనుము. సత్యము వచ్చెను, అసత్యము అనగా అన్యారాధన పరాజయముతో పలాయనమయ్యేను. అసత్యము నిశ్చయముగా పలాయనమే అగును. ఈ భవిష్యవాణి అక్షరాల పూర్తగుచున్న అబూబకర్ (రజి) దీనిని పఠించుచున్న సందర్భమున ముస్లిముల, అవిశ్వాసుల హృదయాలలో మెలకెత్తిన మనోభావాలను అక్షరాలలో వివరించుట అసంభవం. ఎట్టకేలకు ఇబ్రహీమ్ (అ) ప్రదేశమును మరల ఏక దైవారాధన కొరకు ఆ దినము ప్రత్యేకించబడెను. విగ్రహాలు శాశ్వతముగా విరగగొట్టబడెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహివసల్లం హుబుల్ నామము గల విగ్రహంపై కర్రతో కొట్టగా అది క్రింద పడి విరిగిపోయెను. అప్పుడు హజ్రత్ జుబైర్ (రజి) అబూసుఫ్యాన్ వైపు హాస్యముతో చూచి ఇట్లనెను. అబూసుఫ్యాన్ నీకు గుర్తుందా! ఒహద్ రోజు ముస్లిములు తీవ్రముగా గాయపడి ఒకచోట నిలిచి ఉన్నప్పుడు నీవు గర్వముతో " అ అలు హుబుల్, అ అలు హుబుల్ " అని నినాదించితివి. అనగా హుబుల్ స్థానము గొప్పది, హుబుల్ స్థానము గొప్పది. మీరు ఆరోజున హుబుల్‌యే విజయమును ప్రసాదించి యుండెను. నేడు చూచుచున్నావా! అదిగో హుబుల్ ముక్కలు ముక్కలై పడి యున్నది. అబూసుఫ్యాన్ ఇట్లనెను. జుబైర్ (రజి) ఇకపై ఆ మాటలను వదిలివేయుము. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆరాధ్యుడు కాకుండా మరొక ఆరాధ్యుడు ఉన్నచో నేడు మనము చూస్తున్నది ఎన్నటికి జరగకపోవును.

ఖానా కాబాలోపలి భాగములో చిత్రించబడిన హజ్రత్ ఇబ్రాహీం (అ) చిత్రాలను తుడిచి వేయాలని హుజూర్ (స) ఆజ్ఞాపించిరి. అల్లాహ్ వాగ్దానములు నెరవేరినందున కృతజ్ఞతగా కాబా గృహములో రెండు రకాతుల నమాజ్ సల్పిరి. ఆ తరువత బయటకు వచ్చి కూడ రెండు రకాతుల నమాజ్‌లు సల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా లోపలి చిత్రాలను తుడిచి వేయు బాధ్యతను హజ్రత్ ఉమర్ (రజి) కు అప్పగించిరి. హజ్రత్ ఇబ్రహీం (అ)ను మేము కూడ సందేశహరుడిగా విశ్వసించెదమని హజ్రత్ ఇబ్రహీం చిత్రమును తుడిచివేయలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ఆ చిత్రమును అలాగే ఉండుటను చూసి " ఓ ఉమర్! నువ్వు చేసిన ఈ పని ఏమిటి?. అల్లాహ్ తఆలా " మా కాన ఇబ్రాహీము యహూదియ్యన్ వలా నస్రానియ్యన్ వలాకిన్ కాన హనీఫన్ ముస్లిమ వమా కాన మినల్ ముష్రికీన్. " (ఆలే ఇమ్రాన్: 68) అని అదేశించలేదా? అని అడిగిరి. అనగా ఇబ్రాహీం యూదుడు కాదు, క్రైస్తవుడు కాదు. అతడు ఎల్లప్పుడు అల్లాహ్ యందు భక్తి నిలిపి విధేయుడిగా నుండెడి వాడు. అతడు ఇతరులను అల్లాహ్‌తో జత గూర్చి ఆరాధించేవాడు కాదు. కావున హుజూర్(స) ఆజ్ఞతో ఆ చిత్రమును కూడ తుడిసివేయబడెను. దైవ చిహ్నములను చూసి ముస్లిముల హృదయాలు విశ్వాసముతో పొంగిపొర్లాడుతుండెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవము పట్ల వారికి గల నమ్మకము రెట్టింపు అగుచుండెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం జంజం చెలిమ నుండి త్రాగుటకు నీరు తెప్పించినప్పుడు దానిలో కొంత నీటిని త్రాగి మిగిలిన నీటితో ప్రక్షాళన చేసుకొనిరి. అప్పుడు వారి శరీరము నుండి ఒక్క బిందువు కూడ క్రిందపడలేకుండెను. ముస్లిములు వెంటనే ఆ నీటిని శుభముగా భావించితమ శరీరమునకు అద్దుకొనేవారు. తమ ప్రజలతో ఇంతటి గౌరవమును పొందిన రాజును మేము ఎన్నడు చూడలేదని అన్యారాధకులు వాఖ్యానించుచుండిరి.

తర్వాత మక్కా ప్రజలు వారి ముందు ప్రవేశ పెట్టబడిరి. వారిట్లనిరి. ఓ మక్కా ప్రజలారా! అల్లాహ్ సంకేతములు ఏ విధముగా అక్షరాల పూర్తి అయినవో చూచితిరిగదా!. ఏకదైవారాధన చేయుచున్న నిరుపేదలను మీరు హింసించి, దౌర్జన్యమునకు పాల్పడినందుకు మీతో ఎలా ప్రతీకారము తీసుకోవలెను?. అందుకు మక్కా ప్రజలు యూసుఫ్ అలైహిస్సలాం తన సోదరులతో వ్యవహరించినట్లే మీరు కూడ మాతో వ్యవహరించాలని మేము ఆశిస్తున్నామని సమాధాన మిచ్చిరి. అల్లాహ్ మహాత్యముతో పవిత్ర ఖుర్ఆన్‌లోని యూసుఫ్ అధ్యాయంలో ముందే భవిష్యవాణి చేయబడిన అక్షరములే వారి నోటి నుండి వెలువడినవి. "యూసుఫ్ (అ) తన సోదరులతో వ్యవహరించినట్లే నీవు మక్కా



వారితో వ్యవహరించెదవని" అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు మక్కా విజయానికి 10 సంవత్సరాల ముందే తెలిపెను. మక్కా ప్రజల నోట హుజూర్ (స) యూసుఫ్ (అ) ను పోలిన వారని స్పష్టమైనది, పైగా యూసుఫ్‌కు తన సోదరులపై విజయం లభించినట్లే మక్కా వారిపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లంనకు విజయం లభించినట్లు ఋజువైనది. అందుకే హుజూర్ (స) కూడ " తల్లాహి లా తస్రీబ అలైకుముల్ యౌమ్ " అనగా అల్లాహ్ ప్రమాణముగా నేడు మీకు ఎటువంటి శిక్ష, మందలింపు ఉండదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాబా సందర్శనకు చెందిన ఇతర ప్రార్థనలో నిమగ్నమై, తమ జాతిని కరుణిస్తూ, క్షమిస్తూ ఉండగా అన్సార్‌లు మాత్రం అంతర్గతముగా విచారపడుచుండెను. సైగలతో ఒకరినొకరు ఇట్లనుకొను చుండిరి. బహుశా నేడు మనము మరియు అల్లాహ్ ప్రవక్త విడిపోవుచున్నాము. ఎందుకనగా వారి నగరమును అల్లాహ్ వారి చేత జయింప జేశాడు. వారి జాతి వారిని విశ్వసించినది. అన్సార్‌ల సందేశాలను వెంటనే అల్లాహ్ తాలా సువార్త వాణి ద్వారా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపినాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తలను పైకెత్తి అన్సార్‌ల వైపు చూస్తు ఇట్లు ప్రవచించిరి. ఓ అన్సార్‌లారా! ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తన నగర ప్రేమ బాధించునని, తన జాతి వారి అనురాగం గుర్తుకువచ్చునని మీరు ఆలోచించుచున్నారా?. అని ప్రశ్నించగా, అందుకు అన్సార్‌లు ఓ రసూలుల్లాహ్! మీరు తెల్పునది నిజమే. మా హృదయాలలో అట్టి ఆలోచనలు తట్టినాయని సమాధాన మిచ్చిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఇలా ప్రశ్నించిరి. నా పేరు ఏమిటో మీకు తెలుసునా?. అనగా నేను అల్లాహ్ దాసుడను, అతని ప్రవక్తను. ఇస్లాం ధర్మము బలహీనముగా ఉన్న కాలములో మీరు మీ ప్రాణాలు త్యాగము చేసినారు. అలాంటి మిమ్ములను విడిచి నేను ఎక్కడికి వెళ్ళగలను. మరల ఇట్లనిరి. అలా ఎన్నడు జరుగదు. నేను అల్లాహ్ దాసుడను. అతని ప్రవక్తను. నేను అల్లాహ్ కొరకే నా స్వస్థలమును వీడితిని. ఆ తరువాత నేనెప్పుడు నా స్వస్థలమునకు తిరిగి రాలేదు. నా జీవితము మీతోనే మమేకమై ఉన్నది. నా మరణము మీ మరణముతోనే ముడిపడి యున్నది. అన్సార్‌లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రసంగమును విన్న తరువాత రోదిస్తూ ముందుకు వచ్చి " ఓ రసూలుల్లాహ్! అల్లాహ్ ప్రమాణము! మేము అల్లాహ్‌పై, అతని ప్రవక్తపై అపోహపడితిమి. వాస్తవమేమనగా అల్లాహ్ ప్రవక్త మమ్ములను గాని మా నగరమును గాని వదిలివేసి మరోచోట స్థిరపడిపోవును అనే ఆలోచననే మేము తట్టుకోలేక పోవుచుంటిమి" అని వివరణ ఇచ్చుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " అల్లాహ్, అతని ప్రవక్త మీరు నిర్దోషులని భావించి, మీ విశ్వసనీయతను బలపర్చిరి" అని సాక్ష్యమిచ్చెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అన్సార్‌ల మధ్య జరుగుచున్న ఈ ప్రేమానురాగల సంభాషణలను వినుచున్న మక్కా ప్రజలు తమ కంట నీరు కార్చకుండా హృదయముతోనే నిశ్చయముగా రోదించసాగిరి. ప్రపంచములో అత్యంత విలువైన వజ్రమును అల్లాహ్ మక్కా వారికి ప్రసాదించెను. కాని వారు దానిని తమ గృహముల నుండి తీసిపారవేసిరి. ఇప్పుడది అల్లాహ్ కృప, సహాయముతో మరల మక్కాకు వచ్చియుండెను. తన వాగ్దానము వలన, తన ఇష్టముతో, తన సంతోషముతో మరల మక్కాను వీడి మదీనాకు తిరిగి వెళ్ళిపోవుచున్నాడు.

క్రూరముగా హత్యలు చేసినందున, హింసలు పెట్టినందున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొందరిని హత్య చేయవలెనని తీర్మానించిరి. వారిలో చాలా మందిని పలువురు ముస్లిముల మధ్యవర్తిత్వముతో వారు క్షమించిరి. అటువంటి వారిలోనే అబుజహ్‌ల్ కుమారుడు అక్రమ కూడ ఉండెను. అక్రమ భార్య హృదయపూర్వకముగా ఇస్లాం స్వీకరించి ఉండెను ఓ రసూలుల్లాహ్! అక్రమను కూడ క్షమించుమని ఆమె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వేడుకొనెను. అవును! మేము అతన్ని క్షమించితిమని వారు (స) తెలిపిరి. అక్రమ ఎబిసినియాకు పారిపోవుచుండెను. భార్య తన భర్త ప్రేమలో అతన్ని వెతుకుచు వెంటాడెను. వారు యన్బూ ఓడ రేవు వద్ద ఒక పడవలో కూర్చొని అరబ్‌ను శాశ్వతంగా వీడుటకు సిద్దముగా నుండిరి. ఇంతలోనే చెరిగిపోయినా తల వెంట్రుకలతో, బాధాతప్త భార్య భయపడుచు సముద్ర తీరమునకు చేరుకొని ఇట్లనెను. ఓ నా చిన్నాన కుమారుడా! ( అరబ్ స్త్రీలు తమ భర్తలను చిన్నాన కుమారుడా అని పిలుచుకునేవారు) ఇంతటి నిర్మల హృదయుడైనా, ఇంతటి దయాసాగరున్ని వదిలి నీవెక్కడికి వెళ్ళుచున్నావు. అక్రమ ఆశ్చర్యముతో తన భార్యను ఇట్లడిగెను. ఇన్ని శత్రుత్వములకు పాల్పడిన నన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను క్షమించుదురా?. అక్రమ భార్య ఇట్లనెను. అవును. అవును నేను వారితో వాగ్దానము తీసుకొంటిని. వారునిన్ను క్షమించిరి. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు ఓ రసూలుల్లాహ్! మీరు నాలాంటి వాడిని కూడ క్షమించినారని నా భార్య నాకు తెల్పింది. అందుకు వారు(స) ఇట్లనిరి. అవును నీ భార్య చెబుతున్నది నిజమే. మేము నిన్ను క్షమించితిమి. అక్రమ ఇట్లనెను. ఇంతటి కఠిన శత్రువులను క్షమించువారు అసత్యులు కాలేరు. అల్లాహ్ ఒక్కడే, అతనికి సమానులు ఎవరు లేరని నేను సాక్షమిచ్చుచున్నాను. ఓ ముహమ్మద్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు అతని దాసులు. అతని ప్రవక్త అని నేను సాక్షమిచ్చుచున్నాను. తర్వాత పశ్చాత్తాపముతో తల దించుకొనెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని

## ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَا اِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. (అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఈ పశ్చాత్తాపమును చూసి, అతని సంతృప్తి కొరకు ఇట్లనిరి. అక్రమ మేము నిన్ను క్షమించడమే గాకుండా నీవు కోరుకున్నదానిని నాకు సాధ్యమైనచో నీకు నేను బహుకరించెదనని తెలుపెను. అందుకు అక్రమ ఓ రసూలుల్లాహ్! నేను మీ పట్ల చూపిన శత్రుత్వమును అల్లాహ్ తాలా క్షమించవలెనని మీరు ప్రార్థన చేసినచో ఇంతకంటే ఎక్కువ నేనేమి కోరెదను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌ను సంబోధించుచు ఇట్లనిరి. ఓనా అల్లాహ్! అక్రమ నాతో చేసిన శత్రుత్వములన్నింటిని క్షమించుము. అతని నోట వెలువడిన దూషణములన్నింటిని క్షమించుము. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి తన దుప్పటి తీసి అతనికి కప్పి ఇట్లనిరి. ఎవరైన అల్లాహ్‌ను విశ్వసించి మా వద్దకు వచ్చినచో మా గృహము అతని గృహము, మా ప్రాంతము అతని ప్రాంతమగును.

చాలా సంవత్సరాల క్రితం ముమమ్మద్ రసలూఉల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల ముందు ప్రస్తావించిన భవిష్యవాణి అక్రమ విశ్వాసమును ప్రకటించటముతో పూర్తి అయినది. వారిట్లు తెల్పియుండిరి. నేను స్వర్గములో ఉన్నట్లు స్వప్నమును చూసితిని. అక్కడ నేను ద్రాక్ష గుచ్ఛములను చూసి ఇది ఎవరి కొరకని అక్కడి వారిని ప్రశ్నించితిని. సమాధానం ఇచ్చువారు ఇది అబుజహల్ కొరకని సమాధానం ఇచ్చిరి. ఈ విషయము నాకు విచిత్రముగా అనిపించి ఇట్లనుకొంటిని. స్వర్గములో విశ్వాసులు తప్ప మరెవరు ప్రవేశించరు. మరి అబుజహల్ కొరకు ద్రాక్ష ఎట్లు అందించబడును. అక్రమ విశ్వసించినప్పుడు వారిట్లనిరి. ఆ గుచ్ఛము అక్రమ కొరకు యుండెను. అల్లాహ్ తనయుని బదులు తండ్రి పేరును చూపించెను. స్వప్నములో తరుచుగా ఇటులనే జరుగును.

హత్యాదేశము ఇవ్వబడిన వారిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూతురు హజ్రత్ జైనబ్ (రజి) మృతికి కారకుడైనా హబ్బార్ కూడ ఉండెను. హజ్రత్ జైనబ్ ఒంటే త్రాడును అతడు కత్తిరించినందున హజ్రత్ జైనబ్ క్రింద పడి పోయిరి. అందువలన వారికి గర్భస్రావం జరిగెను. కొద్ది కాలము తరువాత ఆమే మృతి చెందిరి. ఇతర నేరములతో పాటు ఈ నేరము వలన కూడ అతడు మరణశిక్షకు అర్హుడయ్యేను. ఈ వ్యక్తి కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లనెను. ఓ దైవ సందేశహరుడా! నేను మీతో పారిపోయి ఈరాన్ వెళ్లియుంటిని. అప్పుడు నేను ఇలా ఆలోచించితిని, అల్లాహ్ తన సందేశహరుని ద్వారా మా అన్యారాధ భావాలను దూరము చేసెను. మమ్ములను ఆధ్యాత్మిక వినాశనము నుండి రక్షించెను. ఇతరుల వద్దకు పోయే బదులు వారి వద్దకు వెళ్లి నా నేరములను ఒప్పుకొని క్షమాపణలు కోరవలెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ హబ్బార్ ! నీ హృదయంలో అల్లాహ్ ఇస్లాం ప్రేమను పుట్టించినప్పుడు నేను నీ నేరములను ఎందుకు క్షమించను. బాధపడకు బాధపడకుము . నేను నిన్ను క్షమించితిని. నీ గత నేరములను ఇస్లాం అంతమొదించెను.

ఈ ఆధ్యాయమును పొడిగించుటకు ఇక్కడ అవకాశం లేదు. ప్రమాదకర నేరస్తులను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొద్ది సాధారణ సాకులతో క్షమించిరి. అధికుల సంఘటనలు బాధకరమైనను రసూలుల్లాహ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణించిన తీరును ప్రస్తావించినచో కఠిన మనస్సు గల మానవడు కూడ ప్రభావితము కాక మానదు.

✡✡✡

## سرے دارم فدائے خاکِ احمدؐ
## دلم ہر وقت قربانِ محمدؐ ﷺ

### کلام سیّدنا حضرت مسیح موعود علیہ السلام

| | |
|---|---|
| عجب نوریست در جانِ محمدؐ | عجب لعلیست در کانِ محمدؐ |
| ز ظلمتہا دلے آنگہ شود صاف | کہ گردد از محبّانِ محمدؐ |
| عجب دارم دل آں ناکساں را | کہ رُو تابند از خوانِ محمدؐ |
| ندانم ہیچ نفسے در دو عالم | کہ دارد شوکت و شانِ محمدؐ |
| خدا زاں سینہ بیزار ست صد بار | کہ ہست از کینہ دارانِ محمدؐ |
| خُدا خود سوزد آں کِرمِ دنی را | کہ باشد از عدوانِ محمدؐ |
| اگر خواہی نجات از مستیٔ نفس | بیا در ذیلِ مستانِ محمدؐ |
| اگر خواہی کہ حق گوید ثنایت | بشو از دل ثنا خوانِ محمدؐ |
| اگر خواہی دلیلے عاشقش باش | محمدؐ ہست برہانِ محمدؐ |
| سرے دارم فدائے خاکِ احمدؐ | دلم ہر وقت قربانِ محمدؐ |
| بگیسوئے رسول اللہ کہ ہستم | نثارِ روئے تابانِ محمدؐ |
| دریں رہ گر کشندم ور بسوزند | نتابم رُو زِ ایوان محمدؐ |
| بکارِ دیں نترسم از جہانے | کہ دارم رنگ ایمان محمدؐ |
| بسے سہلست از دُنیا بریدن | بیادِ حُسن و احسانِ محمدؐ |
| فدا شد در رہش ہر ذرّۂ من | کہ دیدم حُسنِ پنہانِ محمدؐ |
| دگر اُستاد را نامے ندانم | کہ خواندم در دبستانِ محمدؐ |
| بدیگر دلبرے کارے ندارم | کہ ہستم کشتۂ آنِ محمدؐ |
| مرا آں گوشہ چشمے بباید | نخواہم جُز گلستانِ محمدؐ |
| من آں خوش مرغ از مرغانِ قدسم | کہ دارد جا بہ بستانِ محمدؐ |
| تو جانِ ما منوّر کر دی از عشق | فدایت جانم اے جانِ محمدؐ |
| دریغا گر دہم صد جاں دریں راہ | نباشد نیز شایانِ محمدؐ |
| چہ ہیبت ہا بدادند ایں جواں راہ | کہ ناید کس بہ میدانِ محمدؐ |
| اَلا اے دشمنِ نادان و بے راہ | بترس از تیغ بُرّانِ محمدؐ |
| رہِ مولیٰ کہ گم کردند مردم | بجو در آل و اَعوانِ محمدؐ |
| اَلا اے منکر از شانِ محمدؐ | ہم از نورِ نمایانِ محمدؐ |
| کرامت گرچہ بے نام ونشاں است | بیا بنگر زِ غلمانِ محمدؐ |

❀❀❀

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్సలాం ఆతిథ్య కోణంలో

(అహదీస్‌లను ఆధారం చేసుకొని కూర్పు చేయడమైనది)

ముహ్మమద్ సల్లల్లాహు అలైహివసల్లం అసాధారణ విశిష్టతలు హజ్రత్ ఖదీజా రజియల్లాహు తఆలా అన్‌హాకు కనిపించిన వాటిలో ఒక దానినిట్లు ప్రస్తావించిరి. మీలో ఆతిథ్య విలువలు ఉన్నత స్థాయికి చేరినందున అల్లాహ్ తఆలా తమరినెట్లు వృధా చేయును.

(సహీబుఖారీ కితాబ్ బదాఉల్ వహీ బాబ్ కైఫకాన బదాఉల్ వహీ ఇలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహిస్సలాం హదీస్ నెం 3)

సల్లల్లాహు అలైహిస్సలాం తమ జీవితములో 1, 2, 5, 10, 100 కాదు అంతకంటే ఎక్కువ ఉదా॥లలో ఆతిథ్య సంఘటనలు గలవు. వారివి గొప్ప. గొప్ప ఆతిథ్యఉదాహరణలు గలవు. అనంతరం వారి అనుచరులకు, సమాజమునకు పద్ధతులునేర్పిరి. అంతేగాక ఆశ్చర్యమును కలిగించు విధముగా అసాధారణ త్యాగములు చేసిన వారి అనుచరుల ఘట్టములు కూడ అనేకంగా గలవు. అల్లాహ్ తఆలా కూడ వారి ఆతిథ్యములో ఎలాంటి శుభములను కలిగించేనో, ఏ విధముగా మెచ్చుకునేనోఆ ఘట్టముల ద్వార మనకు తెలియును. వచ్చిన అతిథులను అనుచరులందరికి పంచి, తాము కూడ కొందరిని ఇంటి తీసుకెళ్ళి వారికి మర్యాదలు చేసేవారు.

ఒక సందర్భమున ముహమ్మద్ సల్లల్లాహు అలైహిస్సలాం భాగములో వచ్చిన అతిథులలో నేను కూడ ఉంటిని, వారు మమ్ములను తమ వెంట ఇంటికి తీసుకెళ్ళిరి. భుజించడానికి ఇంట్లో ఏమైనా ఉన్నదా అని హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హాను అడిగిరి. నేను మీ కొరకు కొంత ఆహారమును మాత్రమే దాచిపెట్టితిని అనిరి. వాస్తవానికి ఆ రోజు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఉపవాసముండిరి. ఉపవాసము విడుచుటకు కొంత ఆహారముండెను. హజ్రత్ ముహమ్మద్ సల్లలాహు అలైహివసల్లం ఆదేశముతో హజ్రత్ ఆయిషా రజయల్లాహు దానిని ఒక పాత్రలో వేసి తీసుకొచ్చిరి. దానిలో నుండి కొంత వారు తీసుకొనిరి. అనగా రుచి చూచిరి లేదా ఒక్క ముద్ద తీసుకొనిరి. అనంతరం బిస్మిల్లాహ్ చదివి భుజించండని అతిథులతో అనిరి. మేమందరము దానిని చూడకుండా పుష్టిగా భుజించితిమి. మేమందరము పుష్టిగా త్రాగితిమి. అని ఒక అనుచరుడు అబ్దుల్లాహ్ బిన్ తుహ్‌ప అనిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ అహబల్ -సం-7,పుట-794-795)

ఇవి వారి అతిథి మర్యాదలు. వారు సల్లలాహు అలైహి వసల్లం ముందుగా ఎందుకు భుజించిరనగా భుజించిరనలేము, రుచి చూచిరనగా వారి దుఆ వలన అందులో వృద్ధి కలిగి అందరికి సరిపోవలెనని అలా చేసిరి. అలా అందరికి సరిపోయినది కూడ. ఇదే విధముగా వారి దుఆల వల్ల భోజనములో శుభము కలిగి అధికమైన సంఘటనలు డజన్ల కొద్ది గలవు. కొద్ది ఆహారముతోనే అందరు ఏ విధముగా పుష్టిగా భుజించిరో తెలియును.

కొన్ని సార్లు కొందరు అతిథులు ఇబ్బందికర స్థితిని కలిగింతురు. ఆతిథ్యమిచ్చువారు. సహనము కోల్పోవుదురు. కాని ఇటువంటి స్థితిలో కూడ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివస్సలాం ఎంత గొప్ప, విచిత్రమైన నమూనను నెలకొల్పిరి. వారి వద్దకు ఒక అతిథివచ్చి రాత్రి బసచేసి, ఆరోగ్యము పాడైనందు వల్లనో ,లేదా శత్రుత్వము వల్లనో ఆ వ్యక్తి పడకను పాడు చెసివెళ్ళి పోయినాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఏమి అనకుండా, ఎలాంటి విమర్శచేయకుండా ఆ పడకను శుభ్రము చేయసాగినారు. అనగా! అతిథికి ఎంతగా సేవ చేయగలమో అంతా చేసేవారు. ఈ ఆదర్శములే వారి జీవితములో కనిపిచును. వారు చూపిన ఆదర్శము వల్లనే వారి అనుచరుల జీవితములలో కూడ అతిథుల కొరకు త్యాగములిచ్చే నిదర్శనాలు కనపడును.

ఒక సంఘటన సాటిలేనిది. దానిని ఎప్పుడు చదివినా ఒక నూతన ఉత్సాహము కలుగును. ఒక అనుచరుడు, ఆం హజ్రత్ (స.అ.స) గారి అతిథి కొరకు తన పిల్లలను మభ్యపెట్టి, బుజ్జగించి పడుకోబెట్టెను. స్వయముగా ఆకలితో ఉండిరి. కాని అతిథికి తెలియకుండా జాగ్రత్త పడిరి. ఆ అన్సారీ ఇలా తెలిపినారు: ఆం హజ్రత్ (స.అ.స) గారు ఒక అతిథిని అప్పగించినారు. నేను ఇంటికి వెళ్ళి భోజనానికి ఎదైన ఉందా అని భార్యను అడుగగా, కేవలం పిల్లలకు సరిపోవు ఆహారమే కలదనెను. ఇరువురు చర్చించుకొని పిల్లలను నిద్రపుచ్చారు. అతిథి ముందు ఆహారాన్ని ఉంచి, దీపము ఆర్పిము అని సలహా ఇవ్వగా,ఆమే అలాగే చేసినారు. మరియు వారిద్దరు కూడ భోజనం చేస్తున్నట్లు శబ్ధం చేయసాగిరి. ఈవిధంగా ఆ అతిథికి ఆహారం తినిపించగా. అలా ఆ అతిథి తృప్తిగా భోజనం చేసిరి. మరుసటి రోజు ఆ అన్సారి ముహమ్మద్ సల్లలాహు అలైహివసల్లం సన్నిదికి హాజరైనప్పుడు, ప్రవక్త గారు చిరునవ్వు చిందించి ఇట్లనిరి. మీరు ఉపాయముతో అతిథికి భోజనము తినిపించిన విధానమును చూసి అల్లాహ్ తఆలా కూడ హాస్యించెను.

(సహీ బుఖారీ కితాబుల్ మనాకిబ్ బాబ్ ఖౌలుల్లాహ్ వయుఉస్సరూన అలాఅన్ పుసహుమ్ వలౌ కానబిహిమ్ ఖసాసత హదీస్-3798)

అల్లాహ్ తఆలాకు ఈ ఆతిథ్యము ఎంత నచ్చెననగా దీనిని గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కూడ తెలిపెను. ఈ అనుచరులు తమపైనే కాకా తమ పిల్లలపై కూడ అతిథులకు ప్రాధాన్యత నిచ్చేవారు. నిశ్చయముగా

ఇటువంటి వ్యక్తులు అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొంది ఇరు లోకాల వరములకు వారసులగుదురు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును చూచి, వారి బోధన వలన అనుచరులలో ఈ స్ఫూర్తి కలిగినది.

ఒక ఉల్లేఖనములో హజ్రత్ ముహమ్మద్ సల్లలాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు: అల్లాహ్ తఆలాను, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి, మంచి మాటలు చెప్పాలి, లేదా మౌనంగా ఉండాలి.. అల్లాహ్ తఆలాను, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి తమ పొరుగువారిని గౌరవించవలెను. అల్లాహ్ తఆలాను, ప్రళయ దినమును విశ్వసించు వ్యక్తి తమ అతిథిని గౌరవించవలెను.

(అల్ ముఅజ్జముల్ కబీర్ అల్ తిబ్రానీ-సంపుటి 5, పుట-233, బాబ్ జాయి అబ్దుర్రహ్మాన్ బిన్ అబీ ఉమర్‌హు అన్ జైద్ బిన్ ఖాలిద్, హదీసు- 5187, దార్ అహ్యాఅ అల్ తిరాస్ అల్ అరబీ- క్రీ॥శ॥ 2002)

విశ్వాసిగా మారుటకు ఈస్థాయే కావాలి. విశ్వాస పరిపూర్ణతకై ముందుకు సాగానిచో అల్లాహ్ తాఅలా సహకారము లభిస్తుంది. అల్లాహ్ తాఅలా సహాయం లభించినప్పుడే, మానవుడు ఇరులోకాల వరములను పొందుతాడు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతిథులను (అనుచరులకు) అప్పగించి, ఆథిధ్యం ఎలా జరిగిందని అడిగి తెలుసుకునేవారు. ఒక ఉల్లేఖనంలో ఇట్లు కలదు: ఒక సారి అబ్దుల్ ఖైస్ తెగ అతిథుల బృంధం రాగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరి ఆతిధ్యాన్ని అన్సార్‌లకు అప్పగించిరి. అన్సార్‌లు వారిని తమ వెంట తీసుకువెళ్లారు. మర్నాడు ఉదయం వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాగా, ఆతిధ్యం ఏలా జరిగినదని అడిగి తెలుసుకొనగా, ‘ఓ అల్లాహ్ ప్రవక్తా! వారు మాకొరకు మెత్తని పడకను ఏర్పరచి, మాకు సు:ఖాన్ని అందిచారు. మంచి భోజనాన్ని ఎర్పాటు చేసినారు. మరియు గ్రంధాన్ని, సాంప్రధాయాన్ని బోధించారు. వారు చాలా ఉత్తములు.

(ముస్నద్ బిన్ బల్-సంపుటి 6, పుట-118-119, హదీసు నెం॥ 17985,ఆలిముల్ కుతుబ్ బేరూత్-1999)

(ప్రవక్త స.అ.స అనుచరులు) తమ సమావేశలలోను అల్లాహ్‌తాఅలా మరియు ప్రవక్త (స.అ.స) మాటలనే మాట్లాడుకునేవారు. అతిథులు ఎవరి గృహములలోనైతే బసచేస్తున్నారో వారు రాత్రుల్లో వ్యర్థమాటల్లో తమ సమయాన్ని వృధా చేయకుండా ఈ రోజులలో అల్లాహ్, ప్రవక్త ఉపదేశాల స్మరణలో గడపండి. ఇందులో పిల్లలు, యువకులు కూడా ఉంటారు. కావున మంచి మాటలు మాట్లాడండి, మంచినే బోధిచాలి.

అల్లాహ్ తాలా మనందరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన విధముగా ఆతిథ్య మర్యాధలు చేయు భాగ్యమును కల్గించు గాకా! (ఆమీన్).

## سلام بحضور سید الانام صلی اللہ علیہ وسلم

از حضرت ڈاکٹر میر محمد اسماعیل صاحب رضی اللہ عنہ

بدر گاہِ ذی شان خیر الانام　　شفیع الوریٰ مرجع خاص و عام
بصد عجز و منّت بصد احترام　　یہ کرتا ہے عرض آپؐ کا اِک غلام
کہ اے شاہِ کونین عالی مقام
علیك الصلوٰة علیك السلام

حسینانِ عالم ہوئے شرمگیں　　جو دیکھا وہ حسن اور وہ نورِ جبیں
پھر اس پر وہ اخلاق اکمل تریں　　کہ دشمن بھی کہنے لگے آفریں
زہے خُلق کامل زہے حُسن تام
علیك الصلوٰة علیك السلام

خلائق کے دِل تھے یقیں سے تہی　　بُتوں نے تھی حق کی جگہ گھیر لی
ضلالت تھی دُنیا پہ وہ چھا رہی　　کہ توحید ڈھونڈے سے ملتی نہ تھی
ہوا آپؐ کے دم سے اس کا قیام
علیك الصلوٰة علیك السلام

محبت سے گھائل کیا آپؐ نے　　دلائل سے قائل کیا آپؐ نے
جہالت کو زائل کیا آپؐ نے　　شریعت کو کامل کیا آپؐ نے
بیاں کر دیئے سب حلال و حرام
علیك الصلوٰة علیك السلام

نبوت کے تھے جس قدر بھی کمال　　وہ سب آپؐ میں جمع ہیں لامحال
صفاتِ جمال اور صفاتِ جلال　　ہر اک رنگ ہے بس عدیم المثال
لیا ظُلم کا عفو سے انتقام
علیك الصلوٰة علیك السلام

مقدس حیات اور مُطہر مذاق　　اطاعت میں یکتا عبادت میں طاق
سوارِ جہاں گیر یکراں براق　　کہ بگذشت از قصر نیلی رواق
محمدؐ ہی نام اور محمدؐ ہی کام
علیك الصلوٰة علیك السلام

علمدارِ عُشاقِ ذاتِ یگاں　　سپہدارِ افواجِ قدوسیاں
معارف کا اِک قُلزمِ بیکراں　　افاضات میں زندہ جاوداں
پلا ساقیا آبِ کوثر کا جام
علیك الصلوٰة علیك السلام

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ **124 వ జల్సా సాలాన** ఖాదియాన్ కొరకు **28, 29, 30 డిసెంబర్ 2017** (శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమయిన సమావేశములో పాల్గొనుటకు ప్రయత్నించవలెను, మనందరికి అల్లాహ్ ఈ ధర్మ సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించుగాక ! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు కూడ ప్రార్ధనలు చేయుము, జజాకుముల్లాహ్ తాలా వ అహ్‌సనల్ జజా.

(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ , ఖాదియాన్)

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ఉద్దేశము

======== ========

అల్లాహ్ తాలా అతని దూతలు దైవప్రవక్తను దీవిస్తున్నారు. (కావున) ఓ విశ్వాసులారా! మీరు కూడ అతను శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలి అని (దైవాన్ని) ప్రార్థించండి. (అల్ అహ్జాబ్: 57)

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్.

అల్లాహ్ తాలా మార్గదర్శనమే లేకపోతే ఈ ప్రపంచములో మానవ జీవనము సన్మార్గములో సవ్యంగా సాగడం సాధ్యపడేది కాదు. మానవునికి సన్మార్గం చూపడం కోసం అల్లాహ్ తాలా తన గ్రంథమును అవతరింపజేసినప్పటికి ఆ గ్రంథములోని ఆదేశాలను నిర్దేశాలను విపులీకరించి వాటికనుగుణంగా తమ వ్యక్తిగత జీవితమును గడిపి, దైవానుగ్రహముతో తాము స్థాపించినటువంటి సమాజాన్ని సవ్యంగా నడిపించడం కోసం, ప్రవక్తలను, సందేశహరులను, మహాపురుషులను, యుగ పురుషులను అవతరింప జేయడం జరిగినది.

దైవాదేశములను క్రియారూపకంలో ఆచరించి చూపే శక్తి సామర్థ్యములు ఈ సృష్టిలో కేవలం మానవునికి మాత్రమే ఉన్నాయి. అందుచేతనే అల్లాహ్ తాలా మానవ అవసరాలకు వారి స్వభావం, ప్రవృత్తి ఉద్రేకాలు, ఉద్వేగాలు, మొ॥లగు అంశాలకు అనుకూల గుణములున్న మానవునినే ఆది నుండి ప్రవక్తగా నియమించి వారిని ఆదర్శ ప్రియులుగా, ఆచరణయోగ్యులుగా పేర్కొనడం జరుగుచున్నది.

మానవ చరిత్ర ఎంత పురాతనమైనదో ప్రవక్తల ఉనికి కూడ అంతే ప్రాచీనమైనది. మానవుడు ఈ భూమండలంపై కాలు మోపినప్పటి నుండి ప్రవక్తల పరంపర కొనసాగుతూనే వున్నది. ప్రతి జాతి, ప్రతి కులం, ప్రతి దేశంలో ప్రవక్తలు అవతరించి వారి వారి భాషలలో వారి వారి జాతులకు, వారి వారి కులములకు దైవవాణి ఆధారముగా సంబోధించడం జరిగినది. అందులకు ఉదాహరణగా హజ్రత్ ఆదం అలైహిస్సలాం మొదలు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) వరకు కొనసాగిన పరంపరయే నిదర్శనం.

ఇందుమూలముగనే సృష్టికి తల మానికమైన మానవ జాతి నుండి ప్రవక్తల పరంపరను కొనసాగించిన విషయమును అల్లాహ్ తాలా ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా వివరించడం జరిగినది.

అల్లాహ్ తాలా యావత్ ప్రపంచము నుండి హజ్రత్ ఆదంను, నూహ్‌ను, ఇబ్రాహీమ్ కుటుంబమును, ఇమ్రాన్ కుటుంబమును (దైవ దౌత్యం కోసం) ప్రత్యేకముగా ఎన్నుకున్నాడు, వారిలో కొందరు కొందరి సంతానం. దేవుడు సమస్తం వినేవాడు, సర్వం ఎరిగినవాడు.

(ఆలె ఇమ్రాన్ : 33-34)

అట్టి వారిలో సర్వోన్నత, ప్రవక్తల నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రపంచ మానవులంత నాగరికత రీత్యా ఒకే సమాజముగా రూపొందుతున్న తరుణంలో అవతరించి ప్రపంచ నలుమూలలకు ఏకేశ్వరుని ఆరాధనతో పాటు ఇస్లాం యొక్క ఉత్తమమైన ఉన్నతమైన విద్యను వారి పరిశుద్ధమైన శక్తి సామర్థ్యములతో అతి తక్కువ కాలంలో వ్యాపింపజేసిన మహోన్నతుడు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా పదవిని మరియు బాధ్యతలను గూర్చి అల్లాహ్ తాలా ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా సూచించడం జరిగినది.

విశ్వాసులలోనే ఒకరికి సమున్నతస్థాయిని కల్పించి ప్రవక్తగా పంపి, అతనిచే సూక్తులను వారి కొరకు చదివించి, వారిని పవిత్రీకరించి వారికి పవిత్ర గ్రంథమును బోధించి, వారికి జ్ఞానమును అందించి అల్లాహ్ గొప్ప ఉపకారమునే చేసెను. ఇంతకు పూర్వము వారందరు నిశ్చముగా దిక్కుతోచని స్థితిలో నుండిరి. (ఆలె ఇమ్రాన్:165)

అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణను గూర్చిన ముఖ్యోద్దేశాలను ఖుర్ఆన్ మజీద్‌లో జుమా అధ్యాయముతో పాటు అనేక చోట్ల కూడ పేర్కొనడం జరిగినది. ఈ విధముగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను క్షుణ్ణముగా పరిశీలించినట్లయితే వారు కేవలం మనకు దైవవాణిని అందజేసే సందేశహరునిగానే కాక, దాని వ్యాఖ్యానకర్తగా, గురువుగా, బోధకుడిగా మరియు దైవాదేశములను ఆదేశించే అధికారిగా దైవ శాసనములకు అనుగుణముగా తీర్పు చెప్పే న్యాయాధిపతిగా, మానవ జీవితంలో మానసిక ఆధ్యాత్మిక పరంగా మంచి శిక్షణను ఇచ్చే పవిత్ర శిక్షకుడిగా దర్శనమిస్తూ వారి జీవితమునే మనకు "ఆదర్శప్రాయముగా" అందజేయడం జరిగినది.

ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా ఖుర్ఆన్ మజీద్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగినది.

అల్లాహ్‌తో, పరలోక దినముతో కలియు నమ్మకమున్న వారి కొరకు, అల్లాహ్‌ను చాలా స్తుతించు వారి కొరకు, అల్లాహ్ ప్రవక్త వద్ద ఒక ఉత్తమ నిదర్శనము గలదు. (వారు దానిని అనుసరించవలెను)

(అల్ అహ్జాబ్ : 22)

అల్లాహ్ తాలా తమ దైవదౌత్యం కొరకే ప్రవక్తలను సృజనాత్మకముగా తయారు చేయడం జరుగుతుంది. కావున వారికి అత్యంత పరిశుద్ధమైన స్వభావమును అనుగ్రహించడం జరుగుతుంది. వారు సాధారణ మానవుని వలె కన్పించినప్పటికి వారు పరిణతి చెందిన మహోన్నతులు, సత్యాసత్యములో విచక్షణ చేయగల ప్రకృతి సిద్ధమైన లక్షణంతో పాటు శారీరకముగా, మానసికముగా, ఆధ్యాత్మికముగా పరిపూర్ణులు, అందువలనే అల్లాహ్ తాలా వారి ఈ ప్రవృత్తిని వృద్ధి పరుస్తు జ్ఞాన, మార్గదర్శన, నిర్ణయ మొ॥ శక్తులను స్పష్టం చేసే కాంతిని విశేష గుణముగా ప్రసాదించడం జరుగుతుంది.

అందులకే వారు ఈ కాంతి ద్వారా యదార్థాన్ని వీక్షించి నిజాన్ని గ్రహించి, జీవనపు అవకతవకల గజిబిజిలో మానవులకు సన్మార్గం చూపుతు దైవదౌత్య కార్యభారాన్ని సవ్యంగా నిర్వహించగలుగుతు దైవ గ్రంథ ఉద్దేశాన్ని ప్రజలకు సక్రమముగా తెలియజేస్తూ దైవానుసారం జనుల స్వరూప స్వభావాల్ని చక్కదిద్దుతూ సత్యసమాజాన్ని నెలకొల్పుతు ఎన్నో మహత్తర కార్యాలను చేసి చూపుతారు.

ఈ భూమండలం పైన కొనసాగిన ప్రవక్తల పరంపరలో ఇప్పటి వరకు అత్యంత కాంతిని దైవం నుండి పొందిన ప్రవక్త కేవలం మహనీయుడైన ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. అందు చేతనే అల్లాహ్ తాలా ఖుర్ఆన్ మజీద్‌లో వీరిని గూర్చి "నూరున్ అలా నూర్" అనే బిరుదుతో స్మరించడం జరిగినది. అంతేకాకుండా ఈ కాంతితో అసంఖ్యాక కాంతిలీనే దివిటలను కూడ తయారు చేసే శక్తి సామర్థ్యములు మన ప్రవక్త గారికి ఉన్న విషయం. అందులకే వారి సమాజం నుండి ఎవరైన కూడ వారిని సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించినట్లయితే అందుకు ప్రతిఫలముగా ఆ దివ్యమైన కాంతి నుండి కొంత మేరకు ప్రసాదముగా లభించును కూడ. ఇట్టి ఘనత నేటి వరకు కేవలం ఇస్లాంను స్థాపించిన మహాఘనుడు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికే దక్కడం విశేషం.

ఇందుమూలముగా అల్లాహ్ తాలా దివ్యఖుర్ఆన్ గ్రంథములో ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెలియజేసెను.

అల్లాహ్‌కు, అతని ప్రవక్తకు ఎవరు విధేయులో వారు అల్లాహ్ అనుగ్రహమును పొందిన వారిలో ఒకరగుదురు. అట్టి అనుగ్రహమును పొందినవారు ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసికొన్నవారు, ధర్మమూర్తులు. వీరే పరమ స్నేహితులు. ఇది అల్లాహ్ అనుగ్రహము. అల్లాహ్ సర్వజ్ఞుడు. (అన్నిసా : 70,71)

ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞలను పాటించుచు ఇస్లాం శాంతి సందేశాన్ని ప్రపంచ నలు మూలలకు అందించే అనుగ్రహము అల్లాహ్ మనందరికి కలిగించుగాక! (ఆమీన్.)

✪✪✪

**(1 వ పేజి తరువాత చదువుము.)**

బయటకు వెళ్ళుచున్న సమయంలో వారందరు అరుపులు అరుస్తూ వారి (స) ను వెంబడించిరి. హుజూర్ (స) పై రాళ్ళు రువ్విరి. అందువలన హుజూర్ (స) శరీరమంతయు రక్తంతో నిండెను. మూడు మైళ్ళ దూరం వరకు ఆవార యువకులు హుజూర్ (స)ను దూషిస్తూ, రాళ్ళు రువ్వుచూ వెంబడించిరి.

తాయిఫ్ నుండి 3 మైళ్ళ దూరంలో మక్కా సంపన్నుడైన ఉత్బా బిన్ రబీయ తోట గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ తోటలోకి ప్రవేశించి ఆశ్రయం పొందిరి. ఆ దుర్మార్గులు అలసిపోయి వెనుదిరిగి పోయిరి. చివరికి వారు (స) ఒక నీడలో నిలబడి అల్లాహ్ తాలాతో ఇలా దుఆ చేసిరి:

"ఓ అల్లాహ్! నేను నా బలహీనశక్తి వలన, ప్రణాళిక విఫలం చెందడం వలన, ప్రజలను ఎదుర్కొనుటలో నా నిస్సహాయత వలన నేను నీ వద్దనే పిర్యాదు చేయుచున్నాను. ఓ నా దేవా! నీవే అందరికన్న ఎక్కువ దయచూపువాడవు. బలహీనుల మరియు నిస్సహాయుల రక్షకుడవు నీవే. నీవే ఆరాధ్యుడవు...... నేను నీ నుండి వెలువడు కాంతిలోనే ఆశ్రయంను వేడుకొనుకుచున్నాను. ఎందుకనగా అంధాకారములను తొలగించువాడవు నీవే. ఇహావరలోకాల అనుగ్రహాలకు నీవే మానవులను వారసులుగా నిలుపుదువు.

ఉత్బా బిన్ షోబా ఆ సమయంలో తన తోటలోనే ఉన్నాడు. అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ దీన స్థితిలో చూడగానే బహుశా దూరపు బంధుత్వం వలన లేదా తమ వంశస్థులని భావించినందున లేదా మరే విధముగానైన ప్రభావితం చెంది తన క్రైస్తవసేవకుడైన అద్దాస్‌తో ఒక ద్రాక్ష పండ్లుగల పళ్ళెమును పంపించెను. హుజూర్ (స) ఆ పళ్ళెమును తీసుకొనిన తరువాత నీవు ఎవరవరు? ఎక్కడ ఉంటావు? ఏ ధర్మమును పాటిస్తుంటావు? అని హుజూర్ (స) అద్దాస్‌ను ప్రశ్నించిరి. అందుకు అతడు నేను నైన్వాకు చెందినవాడిని, నేను క్రైస్తవ ధర్మమును పాటించెదను అని సమాధానం ఇచ్చెను. అందుకు హుజూర్ (స) దేవుని స్వచ్ఛమైన దాసుడు యూనుస్ బిన్ మత్తా అవతరించిన నైన్వా ప్రాంతమేనా? అని అడిగిరి. అందుకు అద్దాస్ అవును అని సమాధానం ఇచ్చెను. ఆపై కాని మీకు యూనుస్‌ను గూర్చిన విషయము ఎలా తెలుసునని ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) అతడు నా సోదరుడు. అతడు కూడ దేవుని ప్రవక్త, నేను కూడ దేవుని ప్రవక్తనే అని సమాధానం ఇచ్చి, అతనికి ఇస్లాంను గూర్చి ప్రచారం చేసిరి. ప్రచార ప్రభావం అతనిపై అమితముగా పడడంతో అతడు ముందుకు వచ్చి హుజూర్ (స) చేతిని ముద్దు పెట్టుకొనెను. ఆ దృశ్యమును దూరం నుండి ఉత్బా మరియు షైఅయిబా తిలకించిరి. అద్దాస్ వారి వద్దకు చేరుకోగానే వారు వెంటనే అద్దాస్ నీకు ఏమైంది? నీవు అతని చేతిని ఎందుకు ముద్దు పెట్టుకున్నావు? ఆ వ్యక్తి నిన్ను నీ ధర్మము నుండి వేరుచేయును, నిజానికి అతని ధర్మము కన్న నీ ధర్మమే ఉత్తమమైనదని బుజ్జగించసాగిరి.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్, రచయిత హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ ఎం.ఏ రజి గారు. పుట 182, ప్రచురణ 2004)**

అద్దాస్ విశ్వసించిన విశ్వాసభరిత విధానమును తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇలా తెల్పిరి: వారి పదాలలోనే ఈ అంశంను పఠించుము. వారిట్లు తెల్పిరి:

"అద్దీస్ నైన్వా ప్రాంతీయుడు, క్రైస్తవ ధార్మికుడు. అతడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు ద్రాక్ష పండ్లను తీసుకవచ్చినప్పుడు హుజూర్ (స) అపార దయామయుడు, పరమకారుణ్య మూర్తి అల్లాహ్ నామముతో (భుజిస్తున్నాను) అని వాటిని తీసుకొనిరి. ఆ పదాలు ఆలకించగానే అతని హృదయములో క్రైస్తవ ధర్మపు ఉత్సాహం మరల ఉప్పొంగెను. తన ముందు ఒక దేవుని అవతారుడు కూర్చొని ఉన్నాడు, ఇస్రాయీలీల భాషలో సంభాషిస్తున్నాడని అతడు గ్రహించెను. ఇంతలోనే నీవు ఏ ప్రాంతానికి చెందినవాడవు అని రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం అతనిని అడిగిరి. అతడు నైన్వా ప్రాంతవాసినని సమాధానం ఇవ్వగా, నైన్వా ప్రాంతానికి చెందిన ఒక సజ్జనుడు, నా వలే వారు కూడ ఒక దేవుని ప్రవక్త అయినా మత్తా కుమారుడైన యూనుస్ ప్రాంతవాసివా? అని అతడికి గుర్తుచేసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం సందేశమును వారికి అందించిరి. అద్దాస్ ఆశ్చర్యమంత కొంత సమయంలోనే విచిత్రములోకి, విచిత్రమంతయు విశ్వాసంలోకి కొన్ని క్షణాలలోనే మారిపోయింది. మరికొంత సమయంలోనే ఆ అపరిచిత సేవకుడు కన్నీరు నిండిన కళ్ళతోఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కౌగిలించుకొని వారి (స) చేతులను, కాళ్ళను ముద్దు పెట్టుకోనసాగెను. " **(నబీయోంక సర్దార్: 40)**

పాఠకులారా! శ్రద్ధగా ఆలోచించండి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శరీరమంతయు రక్తంతో నిండి యున్నది. చాలా బాధలో ఉన్నారు. గాయాలతో బాధపడుచూ, అలసిపోయి, సొమ్మసిలిల్లపడిన, బలహీనముగా ఉన్నా కూడ వారు (స) అవకాశంను జారవిడుచు కోకుండా అద్దాస్‌కు ప్రచారం చేసి ముసల్మానుడిగా మార్చిరి. మరియు నరకపు అగ్ని నుండి కాపాడిరి.

హజ్రత్ ఆయిషా (రజి) ఒకమారు ప్రవక్త (స) ను ఇలా ప్రశ్నించిరి. మీపై ఒహద్ దినము కన్న కఠినమైన దినము ఏదైనా ఉందా?. (ఒహద్ యుద్ధములో హుజూర్ (స) శుభప్రదమైన దంతములు విరిగిపోయాయి, ముఖానికి కూడ గాయాలైనవి) అందుకు హుజూర్ (స) ఇలా తెల్పిరి: " ఆయిషా! మీ జాతిలో నేను చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాను గాని తాయిఫ్ ప్రయాణంలో అన్నింటి కంటే తీవ్ర కష్టాన్ని ఎదుర్కొన్నాను. ఇస్లాం సందేశమును అందించుటకు నేను తాయిఫ్ నగరానికి వెళ్ళాను. (మక్కా వారి కఠిన వైఖరి నుండి విముక్తి కల్గించి ఇస్లాం సందేశంను ప్రచారం చేసుకొనుటకు తగిన సహకారం అందించమని కోరగా) వారు కూడ సహాయం అందించుటకు నిరాకరించిరి. ప్రజల కఠిన వైఖరికి బాధ పడుచూ అలసత్వం వలన ఎక్కడి వెళుచున్నానో తెలియని పరిస్థితులలో నేను తీవ్ర దు:ఖముతో తల దించుకొని కుర్నే సఅలిబ్ పర్వతముపు దరి చేరుటకు వెళ్ళు చుండగా ఒక మేఘం నాకు నీడ నిస్తుండటాన్ని చూసినాను. అప్పుడు పర్వతాల దైవదూత నన్ను పిలిచి నాకు సలామ్ చేసి ఇలా వేడుకొనెను. నేను పర్వతాల దేవదూతను, మీ ప్రభువు నన్ను మీ ఆజ్ఞా శిరసా వహించమని మీ దగ్గరకు పంపినాడు. ఓ ముహమ్మద్! (స) మీకేం కావాలి. నేను ఈ రెండు పర్వతాలను వారిపై పడవేయనా?. దయామయ ప్రవక్త (స) ఇలా సమాధానం ఇచ్చిరి. వద్దు వద్దు అలా చేయకుము. అల్లాహ్ తాలా వీరిలో నుండే అల్లాహ్‌ను ఆరాధించువారిని మరియు అతనికి మరెవ్వరిని సాటి కల్పించని ప్రజలకు పుట్టించునని నేను ఆశిస్తున్నాను."

పాఠకులారా! కొంచం ఆలోచించండి. పర్వతాల దేవదూతలు వచ్చి ఒకవేళ అనుమతించినచో తాయీఫ్‌కు ఇరువైపుల ఉన్న పర్వత శ్రేణులను వాటిపై పడవేసి వారిలో ఏ ఒక్కరు సజీవంగా ఉండకుండా శిక్షించెదనని విన్నవించగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమని సమాధానం ఇచ్చారో చూడండి. " వద్దు వద్దు అలా చేయకుము. అల్లాహ్ తాలా వీరిలో నుండే అల్లాహ్‌ను ఆరాధించువారిని మరియు అతనికి మరెవ్వరిని సాటి కల్పించని ప్రజలకు పుట్టించునని నేను ఆశిస్తున్నాను." మానవ జాతి తమ సృష్టికర్తను గుర్తించాలని, ప్రపంచం నుండి అన్యారాధన కనుమరుగు కావాలని ఎంతటి తపనో ఉన్నదో వారి (స) సమాధానంలోనే మనకు కనిపిస్తుంది.

అల్లాహ్ తాలా మనందరికి ప్రచారం చేయు భాగ్యమును కల్పించుగాకా! (ఆమీన్).